RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :294 గురువారం, ఫిబ్రవరి 19, 2026, పేజీలు -20 వెల :5/-

## క్యాతనపల్లిలో బీఆర్ఎస్ నేతలు కావాలనే గొడవ చేశారు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

మంత్రి వివేక్ మేం ఓటింగ్ కోసం వెళ్తే మాపై దాడులు చేశారు. బీఆర్ఎస్ నేతలు గుండాయిజం చేస్తున్నారు.. కాన్వాయ్ పై రాళ్లదాడి చేశారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారనడం సరికాదు. మేం ఎక్కడా ఎన్నికల ప్రక్రియను అడ్డుకోలేదు

- మంత్రి వివేక్ వెంకటస్వామి

# గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం

## నెట్ జీరో స్టేట్‌గా తెలంగాణ




తెలంగాణ పత్రిక ప్రతినిధి : గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ ఎనర్జీకి తాము ప్రోత్సాహిస్తున్నట్టు వెల్లడించారు. తెలంగాణ 30 లక్షలకు పైగా పంప్‌సెట్‌లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఈ శక్తిని బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిర శక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలు కొనసాగిస్తున్నామన్నారు.

- మిగతా2లో

# దేశ వ్యతిరేక శక్తులతో రాహుల్ మిలాఖత్

### తరచూ వారితో సమావేశం అవుతున్నారు
### విదేశీ పర్యటనల్లో ఇదే జరుగుతోంది
### కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత , లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ పై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర ఆరోపణలు చేశారు. రాహుల్‌గాంధీకి భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. విదేశీ పర్యటనల సమయంలో విపక్షనేత వేర్పాటువాదులు, మావోయిస్టులు, అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడిదారుడు జార్జిసోరస్ లాంటి వ్యక్తులతో సమావేశమవుతున్నారని అన్నారు. దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలిపే ఆయన జాతీయ భద్రతకు చాలా ప్రమాదక రమని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. అదేవిధంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి ప్రతిపక్షాలు సిద్ధమవడంపై కూడా రిజిజు మాట్లాడారు. ప్రతిపక్షాలపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ నేతలు, ముఖ్యంగా రాహుల్‌గాంధీ వారి వ్యాఖ్యలతో చర్చలకు అంతరాయం కలిగిస్తారని అన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడూ ఆయనలాంటి ప్రతిపక్ష నేతను చూడలేదని రిజిజు విమర్శించారు. పార్లమెంట్ సమావేశాలు జరగనీయ కూడదనే ఉద్దేశంతో కాగితాలు విసిరేయడం, నినాదాలు చేస్తూ వాకౌట్ చేయడం వంటి చిన్న పిల్లల చర్యలు చేస్తుంటారని అసహనం వ్యక్తంచేశారు.

- మిగతా2లో

## రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు

### అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు



2లో

## ఇబ్రహీంపట్నం చైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి:

ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్ అయ్యింది. మున్సిపల్ ఎన్నికపై గతంలో ఉన్న స్టేను తెలంగాణ హైకోర్టు ఎత్తివేసింది. ఈసీ, కలెక్టర్ తుది నిర్ణయం తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది.

- మిగతా2లో




## యాదగిరిగుట్టలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

### స్వస్తివాచనంతో ఉత్సవాలకు శ్రీకారం

తెలంగాణ పత్రిక ప్రతినిధి : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ మూలవర్యుల అనుమతితో నిజాభిషేకం,

- మిగతా2లో



## మక్తల్‌లో 20 నుంచి 24 వరకు సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

### తెలంగాణ రాష్ట్రం గర్వపడేలా కబడ్డీ పోటీలు నిర్వహణ


2లో

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

### బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి : హైదరాబాద్ జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలోని తన ఛాంబర్ నందు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్

- మిగతాం12లో



## ధరణి దోపిడి పై ఉక్కుపాదం


2లో

## రాష్ట్ర అభివృద్ధిలో రోడ్లు భవనాలు శాఖ కీలకం

### రీజినల్ రింగ్ రోడ్డు గేమ్ చేంజర్


2లో

## మేం మళ్లీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నేతలు వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి ఉంటుంది



తెలంగాణ పత్రిక ప్రతినిధి: బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను పోలీసులు అరెస్ట్ చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది పూర్తిగా అక్రమ అరెస్ట్ అని, కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న అధికార దుర్వినియోగానికి పరాకాష్ఠ అని

- మిగతా2లో



## ఎఐ సమ్మిట్ కోసం భారత్‌కు సుందర్ పిచాయ్

### ప్రధాని మోడీతో భేటీ అయినట్లు వెల్లడి

తెలంగాణ పత్రిక ప్రతినిధి: సాంకేతిక ప్రపంచంలో భారత్ తన ముద్ర వేస్తోంది. ఇందులో భాగంగా.. గూగుల్, ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ బుధవారం న్యూఢిల్లీలో భారత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ప్రధాని మోదీ-సుందర్ పిచాయ్ మధ్య జరిగిన ఈ

- మిగతా12లో

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటిన బీసీలు

### తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో 61 శాతానికి పైగా సీట్లు గెలుచుకున్న బీసీలు




తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలు (బీసీలు) అద్భుతమైన విజయాన్ని నమోదు చేశాయి. రాష్ట్రవ్యాప్తంగా 61 శాతానికి పైగా వార్డులు, డివిజన్లను బీసీ అభ్యర్థులు కైవసం

- మిగతా12లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా నిజన్



## దేశ వ్యతిరేక శక్తులతో రాహుల్ మిలాఖత్

-మొదటిపేజీ తరువాయి

రాహుల్ గాంధీ ఇలా సభకు అంతరాయం కలిగించడంవల్ల ప్రజల సమస్యల గురించి మాట్లాడాలనుకునే వారికి అవకాశం దక్కట్లేదని చెప్పారు. అమెరికా ప్రభుత్వానికి భారత్ తలొగ్గిందని,జాతీయ ప్రయోజనాలతో రాజీ పడుతోందని ఇటీవల లోక్‌సభలో రాహుల్ ఆరోపించారు. అయితే రాహుల్ తన వ్యాఖ్యలతో దేశాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని బీజేపీ పార్లమెంట్ సభ్యుడు నిషికాంత్ దూబే విమర్శించారు. ఫిబ్రవరి 12న లోక్‌సభలో రాహుల్‌కు వ్యతిరేకంగా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.రాహుల్ పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరారు. ఈ నేపథ్యంలో రాహుల్ పై కిరణ్ రిజిజు తాజా వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

## యాదగిరిగుట్టలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి

ఉదయం 10 గంటలకు స్వస్తివాచన ఘట్టాన్ని ప్రారంభించారు. సకల దేవకోటిని ఉత్సవాలకు విచ్చేసి సర్వలోకాలకు క్షేమాన్ని కలిగించమని వేడుకునే కార్యక్రమం పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం జరిపారు. తొలి పూజల్లో కలెక్టర్ హనుమంతరావు,ఆలయ ఆనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, ఈవో భవాని శంకర్, డీఈవో భాస్కర్ శర్మ, ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు. లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ఈ నెల 28 వ తేదీ వరకు జరుగనున్నాయి. 24న స్వామివారి ఎదుర్కోలు, 25న తిరుకల్యాణం, 28న అష్టోత్తర శతఘటాభిషేకం నిర్వహించి ఉత్సవాలకు ముగింపు పలుకనున్నారు. ఉత్సవాల సందర్భంగా నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హోమం, జోడు సేవలు, ఏకాదశి లక్ష పుష్పార్చనలను అధికారు రద్దు చేశారు. బ్రహ్మోత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం 18 న స్వస్తి వాచనం, విష్వక్సేన ఆరాధన, సాయంత్రం మత్స్యగ్రహణం, అంకురార్పణ ఉంటుంది. 19న ఉదయం 11 గంటలకు ధ్వజారోహణం, సాయంత్రం భేరి పూజచేపడతారు. ఫిబ్రవరి 20 న ఉదయం మత్సావతార అలంకారం, సాయంత్రం శేష వాహన సేవ వేదపారాయణములు. రాత్రి 7 గంటలకు శేష వాహన సేవ, 21 న ఉదయం వటపత్రశాయి అలంకార సేవ, రాత్రి హంసవాహన సేవ, 22న శ్రీ కృష్ణాలం కార సేవ, రాత్రి పొన్న వాహనసేవ చేపడతారు.23 న ఉదయం గోవర్ధన గిరి ధారి, సాయంత్రం సింహ వాహన సేవ ఉంటుంది. 24న జగన్మోహినీ అలంకార సేవ, అశ్వ వాహనం పై రాత్రి ఎదుర్కోలు వేడుక చేస్తారు. 25న రాత్రి స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం, 26న రాత్రి 8 గంటలకు దివ్యవిమాన రథోత్సవం, 27న స్వామి వారి చక్రతీర్థ స్నానం. ఫిబ్రవరి 28 న గర్భాలయంలోని మూలవరులకు నిర్వహించే సహస్ర ఘటాభిషేకంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి అవుతాయి.

## రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు.ఈ మేరకు సచివాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఐ.టి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ కమిషనర్ శశాంక, ఐటి శాఖ ప్రత్యేక కార్యదర్శి భవేష్ మిశ్రా ఇతర సీనియర్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ, రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ముందుకు వచ్చే సంస్థలకు పూర్తి స్థాయిలో తగు ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేసారు. ఇప్పటికే, రాష్ట్ర ముఖ్యమంత్రి గారు పలు మార్లు డేటా సెంటర్ల ఏర్పాటుపై సమీక్ష సమావేశాలను ఏర్పాటు చేశారని అన్నారు. డేటా కేంద్రాల ఏర్పాటుకు పొరుగు రాష్ట్రాలను మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్‌లతో పాటు ఉత్తరప్రదేశ్ లలో ఇస్తున్న రాయితీలపై చర్చించారు. డాటా సెంటర్ల ఏర్పాటుకు 100శాతం గ్రీన్ ఎనర్జీ సోర్స్ సౌకర్యం, కావాల్సిన విద్యుత్‌ను బహిరంగ సేకరణ ద్వారా పొందడం,డెడికేటెడ్ పవర్ సప్లై నెట్వర్క్ ఎస్.జి.ఎస్.టి రీ-ఇంబర్సుమెంట్ తదితర అభ్యర్థనలు డేటా సెంటర్ల ఇన్వెస్టర్లు కోరుతున్నందున, ఈ అంశాలపై అధ్యయనం చేయాలని సి.ఎస్ సూచించారు. ఈ డేటా సెంటర్ల ఏర్పాటుతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలతో పాటు అనుబంధ రంగాలు కూడా అభివృద్ధి చెందుతాయని అన్నారు.

## మేం మళ్లీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నేతలు వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి ఉంటుంది

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది పూర్తిగా అక్రమ అరెస్ట్ అని, కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న అధికార దుర్వినియోగానికి పరాకాష్ఠ అని ఆయన మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని అడ్డదారుల్లో కైవసం చేసుకోవాలన్న దుర్మార్గపు ఆలోచనతోనే కాంగ్రెస్ ఈ కుట్రకు తెరలేపిందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం ఇంతటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడటం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న ఈ దుర్మార్గాలన్నింటికీ వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి వస్తుందని కేటీఆర్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తుంచుకుంటే మంచిదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ... "క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ ఉంది. అయినా సరే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ కలిసి దౌర్జన్యంగా దాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారు. ఈ కుట్రలో భాగంగానే సుమన్‌పై అక్రమ కేసులు బనాయించి, ఇవాళ దుర్మార్గంగా అరెస్ట్ చేయించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలకు వ్యతిరేకంగా క్యాతన్‌పల్లి ప్రజలు సంపూర్ణ బంద్ పాటించి నిరసన తెలిపినా ఈ ప్రభుత్వానికి బుద్ధి రాలేదు" అని విమర్శించారు. కొందరు పోలీసు అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. వారు తమ వైఖరి మార్చుకోకపోతే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అక్రమ కేసులో అరెస్ట్ చేసిన బాల్క సుమన్‌ను ప్రభుత్వం తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆయన డిమాండ్ చేశారు.

# గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం నెట్ జీరో స్టేట్‌గా తెలంగాణ

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్ జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా తాము కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో దేశంలోని పట్టణాలు, నగరాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణ మైన విధానాలపై ముఖ్యమంత్రి తెలంగాణ దృక్పథాన్ని వివరించారు. దేశ పట్టణాభివృద్ధికి సంబంధించిన సదస్సులో మాట్లాడడం తనకు సంతోషంగా ఉందన్నారు. 2047 లక్ష్యాన్ని అర్థం చేసుకోవాలంటే 1947 నుంచి భారత అభివృద్ధి ప్రయాణాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వాతంత్యం అనంతరం తొలి నాలుగు దశాబ్దాల్లో దేశంలో ప్రధాన ప్రాధాన్యతలు విద్యా వ్యవస్థ, నీటిపారుదల రంగాలేనని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నుంచి ఐఐటీ,ఐఐఎం,ఐఐఎస్‌సి వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. విద్యుత్, సాగునీటికి భారీ ఆనకట్టలను నిర్మించి రైతుల పొలాలను నీటితో అనుసంధానించామని తెలిపారు. 1990 నాటికి భారత్ ఆహార కొరత నుంచి ఆహార భద్రత సాధించిందని చెప్పారు. దీంతో ప్రజల జీవిత కాలం పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోని ఇంజినీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమంగా గుర్తింపు పొందే విధంగా అభివృద్ధి సాధించిందని వివరించారు. 1991 నుంచి 2020 వరకు లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్ సంస్కరణలతో భారత్ సేవా రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదిగిందని సీఎం వివరించారు. టెలికాం , సాఫ్ట్ వేర్ విప్లవంతో పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణ సాధ్యమైందని అన్నారు. భారత నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రపంచ కేంద్రాల్లో విజయాలు సాధించారని తెలిపారు. 1991 తర్వాత గ్లోబల్ సాఫ్ట్ వేర్, టెక్ సంస్థలు తమ బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు భారత్‌ను ఎంచుకున్నాయని అన్నారు. అందుకే ప్రపంచంలో అత్యధిక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు మన దేశంలో ఉన్నాయన్నారు. అయితే, ఈ టెక్ పురోగతిలో తయారీ రంగం ఎక్కువగా అవకాశాలు కోల్పోయినట్లు అభిప్రాయపడ్డారు. కోవిడ్ అనంతరం ప్రభుత్వాల దృష్టికోణం మారిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం అభివృద్ధి వ్యూహంలో తయారీ రంగం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిరత్వం కీలకంగా మారాయని అన్నారు. ఏ ఆర్థిక వ్యవస్థకైనా విద్యుత్ ఉత్పాదక వనరులే అసలైన కరెన్సీ అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, వినియోగం అభివృద్ధికి కొలమానంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర జీడీపీని 200 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడం లక్ష్యమని తెలిపారు. భవిష్యత్ అభివృద్ధికి ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, వనరులు, ఉపాధి ప్రధాన స్తంభాలుగా నిలుస్తాయని అన్నారు. రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధికి తెలంగాణను క్యూర్,ప్యూర్, రేర్ జోన్‌లుగా విభజించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. హైదరాబాద్‌ను 160 కి.మీ. పొడవైన ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీగా ప్రకటించగా, 360 కి.మీ.ల రీజినల్ రింగ్ రోడ్ మధ్య ప్రాంతాన్ని ప్యూర్ జోన్‌గా రూపొందించి తయారీ రంగానికి నిర్దేశిరచినట్లు చెప్పారు. ఈ ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద తయారీ కేంద్రంగా అభివృద్ధి చేసి చైనా ప్లస్ 1 కు ప్రత్యామ్నాయంగా తెలంగాణను నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ తయారీ వృద్ధి గ్రీన్ ఎనర్జీ ఆధారంగా సాగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ విద్యుత్ వినియోగంపై ముఖ్యమంత్రి గణాంకాలను వెల్లడించారు. రాష్ట్రం రోజుకు సగటున 16,610 మెగావాట్ల విద్యుత్ వినియోగిస్తోందని తెలిపారు. గత ఏడాది గరిష్ట డిమాండ్ 17,162 మెగావాట్లు నమోదైందని, ఈ ఏడాది అది 19,000 మెగావాట్లను దాటుతుందని అంచనాలున్నాయని వివరించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంతో గరిష్ట డిమాండ్ 34,000 మెగావాట్లకు చేరుతుందని అంచనా వేశారు. రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తిలో సుమారు 24.8? లేదా దాదాపు 25? గ్రీన్ సోర్సుల నుంచే వస్తోందని తెలిపారు. దేవిధంగా, 360 కిలోమీటర్ల పొడవు గల రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం కొనసాగుతోందని, రీజినల్ రింగ్ రైల్వే ప్రణాళికలు అమలులో ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు.. ఓఆర్ఆర్, ట్రిప్ ఆర్ మధ్య ప్రాంతాన్ని ప్రధాన తయారీ జోన్‌గా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు, ముఖ్యంగా డేటా సెంటర్లు, పరిశ్రమలు గ్రీన్ ఎనర్జీని కోరుకుంటున్నాయని తెలిపారు. తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న క్రమంలో వనరుల పెరుగుదలలో ప్రధాన భాగం గ్రీన్‌గా ఉండాలని తన సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

# ఇబ్రహీంపట్నం చైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్

-మొదటిపేజీ తరువాయి

ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ ఎన్నికపై రెండు రోజుల క్రితమే హైకోర్టు స్టే విధించగా.. దాన్ని ఎత్తివేస్తూ న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది. మరోవైపు ఇబ్రహీంపట్నం 19వ వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరి మిస్సింగ్‌పై హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరుగగా.. యాదగిరిని కోర్టు ముందు హాజరుపర్చారు ఇబ్రహీపట్నం పోలీసులు. అతడి స్టేట్‌మెంట్‌ను న్యాయస్థానం రికార్డ్ చేసింది. బీఆర్ఎస్ నేతలు తనను బలవంతంగా చీరాలకు తీసుకెళ్లి రిసార్ట్‌లో బంధించారని, ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు దాదాపు 12 గంటల పాటు హైదరాబాద్ మొత్తం తిప్పి చీరాలకు తీసుకెళ్లారని యాదగిరి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నం పంచాయితీ తెలంగాణ హైకోర్టుకు చేరింది. కోర్టు ఆదేశాలతో ఇబ్రహీంపట్నం 19వ వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరిని హైకోర్టులో హాజరుపరిచారు పోలీసులు. ఆకుల యాదగిరి కనిపించడం లేదని కుటుంబసభ్యులు.. హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. యాదగిరిని హైకోర్టు ముందు హాజరుపరచాలని రెండు రోజులు క్రితం న్యాయస్థానం ఆదేశించింది. బుధవారం కౌన్సిలర్ యాదగిరిని కోర్టులో హాజరుపర్చారు పోలీసులు. దీంతో హైకోర్టు ముందు యాదగిరి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఫలితాలు వెల్లడైన తర్వాత 12 గంటలపాటు హైదరాబాద్‌లో తిప్పారని.. బలవంతంగా తనను చీరాల తీసుకెళ్లారని చెప్పారు యాదగిరి. రెండు రోజులపాటు చీరాలలోని రిసార్ట్‌లో ఉంచారని తెలిపారు. హైకోర్టు ఉత్తర్వులతో నిన్న కౌన్సిల్ మీటింగ్‌కు హాజరైనట్లు ఆకుల యాదగిరి.. కోర్టుకు తెలియజేశారు. అతని స్టేట్‌మెంట్ పూర్తి అయిన తర్వాత హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఇబ్రహీంపట్నం చైర్మన్ ఎన్నికపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. రోవైపు క్యాంపు పేరుతో తన భర్తను కిడ్నాప్ చేశారని ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఆకుల యాదగిరి భార్య వసంత ఫిర్యాదు చేశారు. దీంతో యాదగిరి మిస్సింగ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఐపీసీ 363 కింద కిడ్నాప్ కేసు నమోదు చేసిన పోలీసులు.. విచారణ చేపట్టారు. ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, అతని తనయుడు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డిపై ఆకుల యాదగిరి భార్య అనుమానాలు వ్యక్తం చేశారు. స్టే ఎత్తివేయడంతో ఇక ఎన్నికకు లైన్ క్లియర్ అయ్యింది.

# ధరణి దోపిడి పై ఉక్కుపాదం

-మొదటిపేజీ తరువాయి

తీగ లాగితే డొంక కదిలినట్లుగా ధరణి పోర్టల్ వ్యవహారం ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజల ఆస్తుల రక్షణకు నిర్మించవలసిన వ్యవస్థనే ఆనాటి ప్రభుత్వంలోని కొంతమంది ప్రముఖులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్నారని మండిపడ్డారు. ధరణి పోర్టల్‌లోని లొసుగులను ఆసరాగా చేసుకొని స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన సంఘటనపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించగా దిగ్భ్రాంతి కరమైన అనేక కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ఇది సాధారణ సాంకేతిక లోపం కాదని వ్యవస్థాగతంగా సృష్టించిన లోపాల ఫలితమని స్పష్టం చేశారు. సచివాలయంలోని తన కార్యాలయంలో ఉన్నతస్థాయి కమిటీతో బుధవారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆనాడు ధరణి పోర్టల్ సెక్యూరిటీ ఆడిట్ చేసిన సమయంలో గుర్తించిన లోపాలను సరిదిద్దకుండానే అంతా సవ్యంగానే ఉన్నట్లుగా నివేదిక ఇచ్చారని అలాగే మానవ ప్రమేయంతో తప్పులు చేసే విధంగా పోర్టల్‌ను రూపొందించారని, భూముల లావాదేవీలకు సంబంధించి అనుమానాస్పదంగా ఉన్న భూముల సమాచారం లభించకుండా లాగిన్‌లు డిలిట్ చేశారని, అత్యంత రహస్యంగా ఉండవలసిన లాగిన్ వివరాలు లేకుండా పోయాయని ఉన్నత స్థాయి కమిటీ విచారణలో ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన భూలావాదేవీల సమాచారం లభించకుండా చేశారని ,ఫోరెన్సిక్ ఆడిట్‌లో కోడ్ ఆడిట్ నిర్వహించలేదన్న విషయం బహిర్గతమైందని, ఈ నేపథ్యంలో తక్షణమే ధరణి పోర్టల్ పై కోడ్ ఆడిట్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ధరణి పోర్టల్ నిర్వహణా బాధ్యతను టెర్రాసిస్ అనే విదేశీ సంస్థకు అప్పగించడం వల్లే సమస్యలు ఎదురవుతున్నాయని గుర్తించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి సూచనల మేరకు ధరణి లోపాలను అడ్డుపెట్టుకొని ప్రభుత్వానికి రావలసిన స్టాంప్‌డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తా మని, తప్పుచేసినవారు ఎవరినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ప్రభుత్వానికి రావలసిన ప్రతిపైసాను వసూలు చేస్తామన్నారు. దీనిపై ఉన్నత స్థాయి కమిటీ ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తులో అలాంటి పొరపాట్లు జరగకుండా ఏ చిన్న లోపానికి తావులేకుండా అధికారుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా ప్రజలకు ఫ్రెండ్లీగా ఉండేలా భూభారతి పోర్టల్‌ను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజల భూముల విషయంలో ఎటువంటి రాజీ పడబోమని, ధరణి పేరుతో జరిగిన ప్రతి అక్రమాన్ని వెలికితీస్తామని, సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో నిర్వహించిన విధంగానే మిగిలిన జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# రాష్ట్ర అభివృద్ధిలో రోడ్లు భవనాలు శాఖ కీలకం

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర అభివృద్ధిలో రోడ్లు భవనాలు శాఖ ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నదని, స్పష్టమైన ప్రణాళికతో వార్షిక బ్జడెట్ ఎస్టిమేట్స్ ఉండాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఏడాది బడ్జెట్ పనుల పురోగతి విడుదలైన నిధులపై కూలంకషంగా మంత్రి చర్చించారు. రీజినల్ రింగ్ రోడ్డు లాంటి గేమ్ చేంజర్ ప్రాజెక్టులపై ప్రధాన దృష్టి సారించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 2047 రైసింగ్ తెలంగాణ నినాదంలో రాష్ట్ర రోడ్ నెట్వర్క్ అభివృద్ధి అత్యంత కీలకం కానుందన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర రోడ్ నెట్వర్క్ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారు.. హ్యామ్ రోడ్ల నిర్మాణంతో రాష్ట్ర వ్యాప్తంగా అద్దం లాంటి రోడ్లు నిర్మించబోతున్నాం. ఇప్పటికే ఉన్న బాలారిష్టాలు దాటేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేశాం..అధికారులు కూడా మనసుపెట్టి పనిచేయాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వాటాపై కన్ఫ్యూజన్ లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలి.. హైదరాబాద్-విజయవాడ (ఎన్హెచ్ 65) 8లేన్ విస్తరణ పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయి. పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని మరోసారి కోరతా తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన రోడ్డు...ఇది పూర్తయితే హైదరాబాద్ నుండి విజయవాడ రెండున్నర గంటల్లో చేరుకోవచ్చు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా కేంద్ర సహకారం అందించే ప్రాజెక్టుల్లో వేగం పెంచాలని కేంద్ర మంత్రులను కలుస్తానని కోమటిరెడ్డి తెలిపారు.

## కెసిఆర్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అశోక్ రెడ్డి

తెలంగాణ పత్రిక బోధన్ మండలం. ఫిబ్రవరి.18..

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని బోధన్ ప్రభుత్వ ఆసుపత్రిలో కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అశోక్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ అలాగే కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి గారి జన్మదిన సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బోధన్ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేయడం జరిగింది. మాజీ సీఎం కెసిఆర్ ప్రభుత్వం లోనే అభివృద్ధి పథకాలు సాధ్యం అని అన్నారు కౌన్సిలర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలోని అభివృద్ధి పథకాలు సాధ్యమ నీ అనంతరం బెంజరి గంగారం మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వం లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లిందని అని అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగుల రవి శంకర్ గౌడ్ శంకర్ గౌడ్




నరేష్ హరి శంకర్ బోదు శంకర్ శివ కన్ను గౌడ్ రవి సాయిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోధన్ పట్టణంలోని ఒకటో వార్డులో నీటి సరఫరా పైప్ లైన్లను వేస్తున్న మునిసిపల్ సిబ్బంది..

తెలంగాణ పత్రిక బోధన్ మండలం.. ఫిబ్రవరి 18..



బోధన్ పట్టణంలోని ఒకటో వార్డు అచన్పల్లిలో పాత నీటి సరఫరా పైపులైన్ల ను పక్కనపెట్టి నీటి సరఫరా కొత్త పైపులైన్లను వేస్తున్నట్టు బోధన్ మున్సిపల్ సిబ్బంది తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మీ రామ్మూర్తి కౌన్సిలర్ అభ్యర్థి వివరాలు అడిగి తెలుసుకున్నారు కొత్త నీటి సరఫరా పైపులు ఎటువంటి సమస్య రాకుండా చూడాలని కాంట్రాక్టర్ కు ఫోన్ చేసి చెప్పడం జరిగింది.

# గెలిపించిన ఓటర్లకు ఘన సత్కారం





– ఇస్నాపూర్‌లో కౌన్సిలర్ పాండు వినూత్న కార్యక్రమం

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 18 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ఎన్నికల ముందు ఓటర్లను ఆకర్షించేందుకు విందు భోజనాలు ఏర్పాటు చేయడం సాధారణంగా కనిపించే పరిణామం. అయితే ఎన్నికల అనంతరం గెలిపించిన ఓటర్లను గుర్తించి వారికి కృతజ్ఞతగా సత్కారం చేసి విందు భోజనం ఏర్పాటు చేయడం అరుదుగా కనిపించే విషయం. అలాంటి వినూత్న కార్యక్రమాన్ని 23వ వార్డు కౌన్సిలర్ పాండు నిర్వహించి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ 23వ వార్డులో భారాస పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన పాండు ఎన్నికల సమయంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలను కలుసుకుని తన ఎన్నికల హామీలను వివరించారు. వార్డు అభివృద్ధికి తాను కట్టుబడి పనిచేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఆయన వినయపూర్వక వైఖరి, అందుబాటులో ఉండే నాయకత్వం, స్థానిక సమస్యల పై అవగాహనతో ఓటర్ల విశ్వాసాన్ని సంపాదించుకున్నారు. ఫలితంగా ఆ వార్డు ప్రజలు 483 ఓట్ల భారీ మెజార్టీతో ఆయనను గెలిపించి తమ మద్దతును చాటిచెప్పారు. తన విజయంలో కీలక పాత్ర పోషించిన వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేయాలనే ఉద్దేశంతో పాండు ప్రత్యేకంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గెలిపించిన ప్రతి ఓటరిని వ్యక్తిగతంగా ఆహ్వానించి వారిని శాలువాలతో సత్కరించారు. అనంతరం ఘనంగా విందు భోజనం ఏర్పాటు చేసి అందరితో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ పాండు మాట్లాడుతూ, “నన్ను విశ్వసించి భారీ మెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్క ఓటరికి నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. వార్డు అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజలకు అవసరమైన సేవలు అందించడమే నా లక్ష్యం. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చేందుకు కృషి చేస్తాను. ప్రజలతో ఎల్లప్పుడూ అందుబాటు లో ఉంటాను” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, యువకులు, మహిళలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కౌన్సిలర్‌ను అభినందించారు.

## సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

– తీగలవేణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఫిబ్రవరి 18. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తీగలవేణి విద్యార్థులు. తేదీ17– 02– 2026 న మహబూబాబాద్ జిల్లాలోని ఎన్టీఆర్ స్టేడియం లో జరిగిన, జిల్లాస్థాయి సీఎం కప్ 2026 పోటీలలో, తీగలవేణి జిల్లా ఉన్నత పాఠశాల నుండి ఏడవ తరగతి చెందిన జాటోత్ సౌజన్య ఖో ఖో ఆటలో పాల్గొని ప్రతిభ కనబరచి, తేదీ 20–02–2026 నుండి 23–02–2026 వరకు నల్గొండ లో జరిగే రాష్ట్ర స్థాయి సీఎం కప్ ఖో ఖో పోటీలకు ఎంపికయ్యారు. అలాగే తొమ్మిదవ తరగతికి చెందిన, పూనెం శశి కుమార్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీ లలో పాల్గొని 20–02–2026 నుండి 23–02–2026 వరకు జే ఎన్ ఎస్. హన్మకొండ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు, అండర్ 16 విభాగంలో 80 మీటర్ల హాడిల్స్ లో ఎంపికైనాడు. ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు ఎస్. ఏ. ఫారూఖ్ , జి. రాణి పీడీ, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# గుమ్మడిదలలో అభివృద్ధిని పరుగులు పెట్టించండి

– నూతన మున్సిపల్ పాలకవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే జిఎంఆర్..

పటాన్చెరు నియోజకవర్గ ఫిబ్రవరి 18 తెలంగాణ పత్రిక

ప్రతిపక్షంలో ఉన్నప్పటికిని ప్రజలు ఎంతో నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారని.. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గుమ్మడిదల మున్సిపాలిటీని అభివృద్ధిలో పరుగులు పెట్టించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నూతన పాలకవర్గానికి సూచించారు. బుధవారం గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భం గా నూతన పాలకవర్గ సభ్యులకు శాలువాలు కప్పి అభినందించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో ప్రజా ప్రతినిధుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు.. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు సిఎస్ఆర్ నిధులు కేటాయించి అభివృద్ధిని పరుగులు పెట్టిద్దామని



కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. అతి త్వరలో గుమ్మడిదలలో పర్యటిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## చండూరు కేంద్రంలో జిల్లా విద్యాధికారి సందర్శించిన బొల్లారం బిక్షపతి



చండూరు ఫిబ్రవరి 18 తెలంగాణ పత్రిక

జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి చండూరు కేంద్రంలోని కేజీబీవీ బాలికల పాఠశాల , చండూరు హై స్కూల్, చండూరు ప్రాథమిక పాఠశాలలో సందర్శించి తరగతులను పరిశీలించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా గుణాత్మక విద్యను పెంపొందించాలని టి.ఎల్.ఎమ్‌తో విషయ బోధన జరగాలని కేజీబీవీ పాఠశాలలో ఆహార పదార్థాల యొక్క నాణ్యతను పరిశీలించి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ వినూత్నమైన పద్ధతుల్లో విద్యార్థులకు ఎక్కువగా అర్థమయ్యే రీతిలో ఆధునిక పద్ధతిలో బోధించాలని తెలియజేయడం జరిగింది. మధ్యాహ్న భోజన పథక అమలుతీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డివో వెంట చండూరు ఎంఈఓ సుధాకర్ రెడ్డి, జడ్.పి.హెచ్. ఎస్ పాఠశాల మాస్టర్ కోటేశ్వర్ రెడ్డి , ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ పిల్లి యాదగిరి, పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పథకాల ప్రయోజనాలకు మధ్యవర్తులను ఆశ్రయించొద్దు ఎమ్మెల్యే జారె

– మండల సమస్యలు నేరుగా తహసీల్దార్‌కు తీసుకురండి తహసీల్దార్ రామ్ నరేష్

దమ్మపేట, ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక):


దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్యాణలక్ష్మిషాదీ ముబారక్ పథకం కింద మంజూరైన చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు ఘనంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్వయంగా చెక్కులను అందజేసి లబ్ధిదారులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాల అమ్మాయిల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను తప్పకుండా పొందాలని, ఎలాంటి మధ్యవర్తుల ను ఆశ్రయించకుండా నేరుగా అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రజలకు పారదర్శకంగా సేవలు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దమ్మపేట మండలంలోని ప్రతి గ్రామానికి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేరేలా తాను నిరంతరం కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు ప్రజలకు అందుబాటు లో ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఇక కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్



రామ్ నరేష్ మాట్లాడుతూ మండల స్థాయిలో ఎదురయ్యే ఎలాంటి సమస్యలైనా నేరుగా తహసీల్దార్ కార్యాలయానికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ అర్హులందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వాసం రాణి, ఆర్ఐలు సోయం బిక్షమయ్య, వంకా వీరస్వామి, జూనియర్ అసిస్టెంట్ ఎస్.డి. అలీ, జలీల్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కేసీఆర్ నివాసంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ కుమారుడు

భిక్కనూరు ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామ సర్పంచ్ కోదూరి సాయగౌడ్ కుమారుడు కోదూరి పవన్ కుమార్ మిత్రుడు మనోజ్ కుమార్ కలిసి తెలంగాణ రాష్ట్ర సాధకుడు రాజకీయ “ట్రెండ్ సెట్టర్“గా కీర్తి గడించిన భారత రాష్ట్ర సమితి (బి,ఆర్,ఎస్) అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదిన రోజున వారి నివాసంకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భం గా పవన్ కుమార్ మాట్లాడుతూ కెసిఆర్ కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, ఒక ఉద్యమకారుడు మరియు పాలనాధక్షుడిగా చరిత్ర సృష్టించారు ,పరి పాలనలో తనదైన ముద్ర వేశారు,దళిత బంధు,రైతు బందు,కాళేశ్వరం ప్రాజెక్ట్ వంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశరాజకీయాల్లోనే సరికొత్త ఒరవడిని సృష్టించి తెలంగాణ“ట్రెండ్ సెట్టర్“గా నిలిచారు అని ఇలాంటి నాయకున్ని కలవడం మా అదృష్టంగా భావించమని తెలిపారు.

## పులిమామిడి మమతను సన్మానించిన తెలంగాణ విద్యుత్ ఉద్యోగ సంఘం నాయకులు

సదాశివపేట ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక)

సదాశివపేట పట్టణంలోని పులిమామిడి రాజు నివాసంలో 12వ కౌన్సిలర్ పులిమామిడి మమతను తెలంగాణ విద్యుత్ ఉద్యోగ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించి హార్దిక శు భాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ విద్దుత్ సంఘం సెక్రటరీ ఎ. బాలకృష్ణ, ఎం. దాత్తాత్రి, రిటైర్డ్ టిఎసిఎస్ సివో ఎం. విజయ్ కుమార్ యాదవ్, మనోహర్ మరియు వారి మిత్రులు పాల్గొన్నారు.



## జాతీయ సహజ వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం

**- మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్ ఆధ్వర్యంలో**




పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 18. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం రైతు వేదిక భూపతిపేట నందు రైతులను, మహిళా సంఘ గ్రూపులను వ్యవసాయ శాఖ గూడూరు మండలం వారికి జాతీయ సహజ వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సహజ వ్యవసాయం గురించి, మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ రైతులకు అవగాహన కల్పించారు. దీని ద్వారా భూమి యొక్క సహజ గుణాన్ని పెంపోధించి రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగం ను తగ్గించి సహజ ఎరువులు, కషాయాలు వంటి వాటిని గ్రామంలోనే తయారు చేసుకొని, రైతులు తక్కువ పెట్టుబడితో పాటు, భూమి యొక్క సారవంతానికి మంచి జరుగుతుంది. సేంద్రియ ఎరువు తయారు చేయడానికి, మహిళా సంఘం వారికి అవకాశం కల్పిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో భూపతిపేట గ్రామ ఏఈఓ అలేఖ్య, సర్పంచ్ భూక్యా హేమ్లు, ఉప సర్పంచ్ వెంకన్న , ఆవుల అశోక్, ముంజాల యాకయ్య, భూక్యా పల్లవి, యశోద, దీపిక, అదేవిధంగా భూపతి పేట రైతులు, ఎస్ హెచ్ జి. గ్రూప్ లీడర్స్ , ఏఈఓ లు వినయ్, మనోజ్, సుస్మిత, తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా లోని టెండాల్ (అండర్ గ్రౌండ్) పోస్టు కొరకు ప్రాక్టికల్ టెస్ట్ నిర్వహణ



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 18

బుధవారంన కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని మైన్ నందు టెండాల్ (అండర్ గ్రౌండ్) పోస్టు కొరకు కొత్తగూడెం ఏరియా యాజమాన్యం వారు ప్రాక్టికల్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ టెండాల్ (అండర్ గ్రౌండ్) పోస్టు 05 వేకెన్సీ ఉండగా అర్హత కలిగిన అభ్యర్ధులు 02 (ఇద్దరు) దరఖాస్తు చేసు కున్నారు, వారి దరఖాస్తులను పరిశీలించిన తదుపరి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఆదేశానుసారం బుధవారం టెండాల్ (అండర్ గ్రౌండ్) పోస్టుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పద్మావతి ఖని మైన్ నందు టెండాల్ (అండర్ గ్రౌండ్) టెస్టును కమిటీ సభ్యులచే నిర్వహించడం జరిగింది. పద్మావతి ఖని మైన్ మేనేజర్ ఎం.వి.ఎన్. శ్యామ్ ప్రసాద్ టెండాల్ (అండర్ గ్రౌండ్) ప్రాక్టికల్ టెస్ట్ నిర్వహణకు కావాల్సిన పరికరాలను, వసతులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ ఎస్ఓటు జిఎం జి.వి.కోటిరెడ్డి, కమిటీ సభ్యులు ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, ఎజిఎం (పర్సనల్) జీ.వి.మోహన్ రావు, ఎస్ ఈ (ఐఈడి) కే.ఆర్. నాగభూషణం తో పాటు ఎం.వి.ఎన్. శ్యామ్ ప్రసాద్ పర్సనల్ డిపార్ట్మెంట్ సంబంధిత సిబ్బంది డి కిషోర్ కుమార్ టెండాల్ (అండర్ గ్రౌండ్) పోస్ట్ కొరకు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 18:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు,వివిధ కాలనీల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కా రమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, సంబంధిత అధికారులతో సమన్వయం చేసు కుని తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాబోయే ప్రజా కార్యక్రమాలు ,పార్టీ కార్యక్రమాలలో భాగస్వాములుగా నిలవాలని నాయకులు, కార్యకర్తలను ఆయన ఆహ్వానించారు. ప్రజల పక్షాన ఎల్లప్పుడూ నిలబడే నాయకుడి గా సమస్యల పై సానుకూల దృక్పథంతో ముందుకు సాగుతామని తెలిపారు.

# దళితులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి

**- ప్రభుత్వానికి దళిత ఆర్థిక అభివృద్ధి మండలి విజ్ఞప్తి**

కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి18(తెలంగాణ పత్రిక)



కరీంనగర్ జిల్లా ఆర్ అండ్ బి అతిథి గృహంలో దళిత సంఘాలు నాయకులు కలిసి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎస్సీ కార్పొరేషన్ నుండి వడ్డీ లేని రుణాలు తీసుకోవడానికి మేధోమధన సదస్సు కరీంనగర్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవుని సతీష్ మాదిగ హాజరై ఈ సదస్సులో పాల్గొని మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ, ఈ దేశానికి దళితుడి చేత రాజ్యాంగాన్ని రచింప చేసింది కాంగ్రెస్ పార్టీ, దళితులకు రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ భూములు ఇచ్చింది కాంగ్రెస్, ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, భూములు దున్నుకోవడానికి ఎడ్ల బండి ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ బడిలో చదువు చెప్పింది కాంగ్రెస్ పార్టీ దళితులకు ఉద్యోగాలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. చివరికి ఎస్సీ రిజర్వేషన్లు గ్రూప్ వన్ గ్రూప్ టు గ్రూప్ త్రీ లుగా చేసి 59 కులాలకు రిజర్వేషన్ ఫలాలను పెంచింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రాన్ని గత పది సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ దళితులను వాళ్ళ భవిష్యత్తును నిట్ట నిలువునా ముంచి వేసిండు. దళిత బంధు పేరుతోన ఇంటికి 10 లక్షల రూపాయలు ఇస్తానని చెప్పి ఊరికి ఒకరికి చొప్పున ఇచ్చి చేతులు దులుపుకున్నది, దళితులకు మూడెకరాల భూమి పంచుతానని చెప్పి ఈ పథకాన్ని ముచ్చటగా మూలన పడేసింది. దళిత బంధు పేర్లతోన ఎస్సీ కార్పొరేషన్ బందు పెట్టింది. గత ప్రభుత్వం దళితులను మోసం చేసింది కనుకనే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కెసిఆర్ ను ఇంటికి సాగనంపినం రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టినం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్లు మూడు గ్రూపులుగా విభజించి సామాజిక న్యాయం చేసింది అదే విధంగా ఐదు మంది దళితులకు ప్రభుత్వంలో మంత్రులుగా స్వీకర్గా అవకాశం కల్పించింది. తెలంగాణ రాష్ట్రంలో 17 శాతం జనాభా కలిగిన దళితులకు కాంగ్రెస్ ప్రభుత్వం నుండి 30శాతం రాజకీయ అవకాశాలు కల్పించింది.అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ నుండి ఎస్సీలకు ప్రతి సంవత్సరం కేటాయించి బడ్జెట్ను పూర్తిగా ఖర్చు చేసే విధంగా చూస్తూ వడ్డీ లేని రుణాలను ఎలాంటి పూజిత లేకుండా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా బ్యాంకులను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తూ ఆ బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలను ప్రతి దళిత కుటుంబాలకు ఇచ్చినచో ఆర్థికంగా వ్యాపార పరంగా దళితులు అభివృద్ధి చెందుతారు ప్రభుత్వం ఇచ్చిన వడ్డులేని రుణాలను తిరిగి నెల నెల ఈఎంఐ ద్వారా చెల్లిస్తారు. అంబేద్కర్ గారు తన చివరి మాటగా ఈ సమాజానికి ఈ ప్రభుత్వాలకు ఒక సందేశాన్ని ఇచ్చాడు అది ఏందంటే పే బ్యాక్ టు ద సొసైటీ. ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధి పేరిట డబ్బులు ఖర్చు చేస్తే ఆ డబ్బులను తిరిగి ప్రజలు చెల్లించాలి. దళితుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఖర్చు పెట్టే ప్రతి పైసా తిరిగి ప్రభుత్వానికి వడ్డీ లేకుండా దళిత ప్రజలు చెల్లించాలి దీనిని ప్రభుత్వం పే బ్యాక్ టు ద సొసైటీ ప్రజలు కూడా పే బ్యాక్ టు ద గవర్నమెంట్. ఈ అంశంపైనే తెలంగాణలోని అన్ని జిల్లాలలో దళిత నాయకుల చేత మేధో మన సదస్సు నిర్వహించుకుంటూ ఆ సదస్సులో తీర్మానం చేసిన అంశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నాయకత్వంలో ఒక నివేదికను తెలంగాణ రాష్ట్ర దళిత ఆర్థిక అభివృద్ధి మండలి రిపోర్టును సమర్పించి అమలు చేయాలని కోరుతుంది.దళిత ఆర్థిక అభివృద్ధి మండలి కరీంనగర్ జిల్లా చైర్మన్ గా సముద్రాల లక్ష్మణ్ డిసిసి కార్యదర్శి ని నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు గొర్రె రాజన్న, పూసపాటి శ్రీనివాస్ మాదిగ, మహంకాళి రామచందర్ మాదిగ సారస్వరూప, డిసిసి కార్యదర్శి లక్ష్మణ్, సత్యరాజు వర్మ, సిరిసిల్ల రాజు మాదిగ, కొత్తూరు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ రెవిన్యూ గ్రామాల వారిగా ఆన్లైన్‌లో అవకాశం కల్పించాలి

**- జిల్లా ఎంపిటిసిల పోరం అధ్యక్షులు నాగిడి సంజీవరెడ్డి..**

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 18 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలో మండలం యూనిట్ గా రైతు యాప్ వల్ల రైతులకుఆన్ లైన్ ఇబ్బందుల వల్ల రైతులకు యూరియా దొరకటం లేదని జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు నాగిడి సంజీవరెడ్డి జిల్లా కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నూతనం గా యూరియా బస్తాల కోసం యాప్ ద్వారా ఆన్ లైన్ చేసుకుంటేనే యూరియా రైతులకు ఇస్తామని మండలం యూనిట్‌గా పెట్టటంతొ ఆన్ లైన్ ఇబ్బందులు వల్ల బుకింగ్ కాక రైతులు అవస్థలు పడుతున్నారు.450బస్తాలుఆన్ లైన్ లో పెట్టిన ఒక నిమిషం లోపే యూరియా బుకింగ్ అయ్యి రైతులకు యూరియా దొరకటంలేదు. మండలంలో 26 గ్రామాల రైతులు ఫోన్లతో ఆన్లైన్ చేయటం వల్ల యూరియా నిల్వ లేనట్లు చూపిస్తుంది. యూరియా సమయానికి దోరకక రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితి దాపురించింది. కావున వెంటనే వీణవంక మండలం లో యూరియా ఆన్లైన్ యాప్ ను రైతు క్లస్టర్ వారిగా నమోదు కు అవకాశం కల్పిస్తే 3,4 గ్రామాలు కాబట్టి రైతులకు అన్లైన్ బుక్ అయ్యి యూరియా దొరుకుతుంది. రైతుల బాధను అర్థం చేసుకొని జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం, వ్యవసాయాధి కారులు స్పందించి రైతు వేదిక క్లస్టర్ యూనిట్ లేదా రెవెన్యూ గ్రామాల వారిగా ఆన్ లైన్ రైతు యాప్ సవరించింతే యూరియా సులభంగా దొరుకుతుందని



వెంటనే యాప్ మార్పిడి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నిబంధనలకు తూట్లు గుంటల్లో రిజిస్ట్రేషన్

**- నిబంధనలు పాటించని వెంచర్ నిర్వాహకులు**
**- అనుమతులు లేని వెంచర్ పై చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్**
**- అధికారుల నిర్లక్ష్యంతో జోరుగా రియల్ ఎస్టేట్ దందా**

యాచారం ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక):

ప్రభుత్వ అనుమతులు తీసుకొని వెంచర్ చేస్తే తమకు గిట్టుబాటు కాదని అనుకున్నారేమో తెలియదు గానీ..కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎక్కువ లాభాలు ఆర్జించేందుకు యాచారం మండలంలో నయా దందాకు తెర లేపారు. యాచారం మండలం,యాచారం గ్రామపంచాయతీ సమీపంలో సర్వే నెంబర్ 111లో 5 ఎకరాల 3గుంటల పామ్ లాండ్ను కొనుగోలు చేసి చుట్టూ ఫ్రీ కాస్ట్ కాంక్రీటుతో గోడలు నిర్మించారు. వాటిని గుంటల లెక్కన విక్రయిస్తున్న పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. నిబంధనల ప్రకారం నాలా కన్వర్షన్ చేసి హెచ్ఎండీఏ లేఔట్ అనుమతులు వచ్చిన తర్వాత వెంచర్ ఏర్పాటు చేయాల్సి ఉంది.అయితే సదరు వెంచర్ నిర్వాహకుడు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి తన ఇష్టానుసారంగా గుంటల లెక్కన విక్రయిస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు.సామాజిక మాధ్యమాలలో ఫోర్త్ సిటీకి దగ్గరలో,త్రిబుల్ ఆర్ కు లోపల అంటూ కేవలం ఒక గుంట రూ.8 లక్షలు అంటూ విస్తృత ప్రచారం చేస్తూ అమ్మకాలు జరుపుతున్నాడు. అయితే దీనిని పట్టించుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండటంతోనే రియల్టర్ లు వారి దందాను మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగిస్తున్నారని మండల ప్రజలు విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి నిబంధనలు పాటించని వెంచర్




యజమానుల పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అయోడిన్ డెఫిషియన్సీ పై హిమ్మత్ నగర్ లో విద్యార్థులకు అవగాహన

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 18 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలానికి చెందిన హిమ్మత్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో నేషనల్ అయోడిన్ డెఫిషియన్సీ డిజార్డర్ కంట్రోల్ ప్రోగ్రాంలో భాగంగా వీణవంకం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు చెందిన ఆరోగ్య సిబ్బంది జయంతి ఆశ వర్కర్ సరిత పాఠశాలలో విద్యార్థులు వారి ఇండ్లలో వంటకు వినియోగించుకునే సాల్ట్ ను అయోడిన్ టెస్ట్ చేశారు. కొన్ని సాల్ట్ లలో అయోడిన్ పిపిఎం లెవెల్ తక్కువగా ఉంది టాటా సాల్ట్ లో 5-10 పిపిఎం ఉందని నిర్ధారించినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు గోనె సత్యం మాట్లాడుతూ విద్యార్థుల వారి ఇళ్లల్లో టాటా సాల్ట్ నందు అయోడిన్ లెవెల్స్ ఎక్కువగా ఉన్నందున టాటా సాల్ట్ వాడమని పాఠశాలలో కూడా టాటా సాల్ట్ ను వినియోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం నందు సీనియర్ ఉపాధ్యాయులు



వేణు, రవళి, రజిత, అంగన్వాడీ టీచర్ స్వరూప, ఆయమ్మలు సమ్మక్క, రాధమ్మలు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్ అమలులో స్పష్టమైన పురోగతి సాధించాలి: జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి ఫిబ్రవరి 18(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియను ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో సమర్థవంతంగా అమలు చేసి, స్పష్టమైన పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీసీ హాల్ నుండి ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లతో ప్రిఎస్.ఐ.ఆర్ పురోగతిపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రం వారీగా పురోగతిని పరిశీలించిన కలెక్టర్, పనితీరులో వెనుకబడి ఉన్న ఆయా ఏఈఆర్ఓలను కారణాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఇప్పటివరకు 51.96 శాతం మాత్రమే ఓటర్ మ్యాపింగ్ పూర్తయిందని, ప్రత్యేకంగా అర్బన్ సెగ్మెంట్‌లో పురోగతి తక్కువగా ఉన్నందున డోర్ టు డోర్ సందర్శనల ద్వారా ఓటర్ మ్యాపింగ్ వేగవంతం చేసి, పది రోజుల్లో కనీసం 85 శాతం పురోగతి సాధించాలని ఆదేశించారు. ఈ విషయంలో ఈఆర్ఓలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తక్కువ పురోగతి ఉన్న బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లతో చర్చించి సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఏఈఆర్ఓలు వారం రోజుల పాటు ప్రతిరోజూ మూడు ప్రాంతాల్లో ఆకస్మిక క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి, రోజువారీ సమీక్ష చేయాలని స్పష్టం చేశారు. పనితీరు సంతృప్తికరంగా లేని బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్ మ్యాపింగ్‌లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కొత్తగా విలీనం అయిన ప్రాంతాలు, కాలనీల పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్‌కు సంబంధించిన పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, ఆర్డీఓ రాజేందర్, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పదో తరగతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా కట్టుదిట్టమైన ప్రణాళిక అమలు చేయాలి

**– పదో తరగతి విద్యార్థులందరిని సమీప ప్రభుత్వ జూనియర్ కళాశాలతో అనుసంధానం చేయాలి**

**– జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 18



జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి పదో తరగతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెంపు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాల పెంపు, పాఠశాలల్లో త్రాగునీటి, మరుగుదొడ్ల సౌకర్యాల మెరుగుదల తదితర అంశాలపై బుధవారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి అదనపు కలెక్టరు డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మితో కలిసి ఎంఈఓలు, ఏపీఎంలు, సంబంధిత శాఖల అధికారులతో జూమ్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత విద్యా సంవత్సరపు ఫలితాల విశ్లేషణలో గణితం, సైన్స్, తెలుగు విషయాలలో విద్యార్థులు వెనుకబడినట్టు గమనించామని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రీ–ఫైనల్ పరీక్షల ఫలితాల ఆధారంగా చదువులో వెనుకబడిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు రెండు రోజుల్లో గుర్తించి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో మహిళా సమాఖ్య సభ్యులు కూడా విద్యార్థుల విజయంలో భాగస్వాములు కావాలని, అవసరమైతే వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు . సాయంత్రం నిర్వహించే స్టడీ అవర్స్‌ను విఓఏ లు పర్యవేక్షించాలని సూచించారు. ఆకాంక్షిత విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రశ్నాపత్రాలు, పాఠ్యసామగ్రిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సిద్ధం చేసి అందించాలని తెలిపారు. బాలికలతో పోలిస్తే బాలుర ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉన్న నేపథ్యంలో వారి హాజరు శాతం పెంపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి పదో తరగతి విద్యార్థిని సమీప ప్రభుత్వ జూనియర్ కళాశాలతో అనుసంధానం చేయాలని, అందుబాటులో ఉన్న కోర్సులు, సౌకర్యాల వివరాలతో కరపత్రాలు పంపిణీ చేయాలని సూచించారు. పేద కుటుంబాల విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో చేరి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనకుండా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే ప్రవేశాలు పొందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని, మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకొని అవసరమైన మరమ్మత్తులు తక్షణమే పూర్తి చేయాలని అన్నారు . పదో తరగతి పరీక్షల ప్రారంభానికి ముందే అన్ని ఉన్నత పాఠశాలల్లో త్రాగునీటి సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన వివరాలను నివేదికల రూపంలో సమర్పించాలని ఆదేశించారు. బాలికల మరుగుదొడ్లు లేని పాఠశాలలు ఏవీ ఉండకూడదని స్పష్టం చేస్తూ త్రాగునీటి, మరుగుదొడ్ల మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 30 సంవత్సరాల లోపు పదో తరగతి, ఇంటర్, ఐటీఐ ఉత్తీర్ణుల వివరాలు, వారు ప్రస్తుతం నిర్వహిస్తున్న ఉపాధి/వృత్తి సమాచారంతో వీఓఏ లు సమగ్ర నివేదిక రూపొందించి సమర్పించాలని సూచించారు. నిరుద్యోగ యువతను గుర్తించి వారికి నైపుణ్య శిక్షణ కల్పించి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, విద్యాశాఖ కోఆర్డినేటర్ సతీష్ సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజం గర్వించే స్థాయికి విద్యార్థులు ఎదగాలి

**– వీణవంక సర్పంచ్ దాసారపు సరోజన–రాజేంద్ర ప్రసాద్..**

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 18 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ వీడ్కోలు మహోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన– రాజేంద్రప్రసాద్ హాజరయ్యారు. విద్యార్థులు సంతోష సంబరాలతో సంస్కృతిగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షతగా కాలేజీ ప్రిన్సిపాల్ వ్యవహరించారు. విద్యార్థులను ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ.. విద్యార్థులు తల్లిదండ్రులు కలలు కన్నా ఉన్నత స్థానాలలో నిలవాలని, గురువులు గర్వించే స్థాయిలో, దేశం మెచ్చుకొని స్థాయిలో నిలవాలని, విద్యార్థులు క్రమశిక్షణతో, సమయ స్ఫూర్తితో, నిత్యం చదువు పై శ్రద్ధతో, ఆసక్తి, ఇష్టపడి చదివితే ఉన్నత స్థానాలను అధిరోహిస్తారని, కౌమర దశలో విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, బావి భవిత పౌరులుగా దేశ రక్షణలో సైనికులు వలె పని చేయాలని, తల్లిదండ్రుల కలల ను సహకారం చేస్తూ, పుట్టిన గ్రామానికి పేరు తేవాలని అన్నారు. వారం రోజుల్లోనే పరీక్షలు ప్రారంభం అవుతున్నాయి కావున ప్రతి విద్యార్థి యుద్ధంలో సైనికుడు వలె, పరీక్షలకు సిద్ధంగా ఉండాలని, అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారన్నారు. సమావేశంలో విద్యార్థులు మాట్లాడుతూ.. కళాశాలలో అధ్యాపక బృందం, మౌలిక వసతులు చాలా మెరుగ్గా ఉన్నాయని, ప్రతి విద్యార్థి కావాల్సిన లైబ్రరీ, గ్రామీణ ప్రాంతంలో అనేక సదుపాయాలు కలిగి ఉండడం మా అదృష్టం అని సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీణవంక హెచ్ఎం అశోక్ రెడ్డి,బేతిగల్ హెచ్ఎం శ్రీనివాస్, స్కూల్ అసిస్టెంట్ కిషన్ రెడ్డి, ఎల్బాక రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఇంగ్లీష్ టీచర్ సత్యం, అధ్యాపక బృందం రామ్మోహన్, భాస్కర్, శోభన్, జైపాల్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కుదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పై ఆకస్మిక తనిఖీ

**– టీకాల నిల్వలు, శీతలీకరణ పై డీఎంహెచ్‌వో సూచనలు**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18, తెలంగాణ పత్రిక



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత బోయినపల్లి మండలం లోని కుదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల సందర్భంగా వ్యాధి నిరోధక టీకాల నిల్వలను పరిశీలించి, ఐస్‌లైన్ రిఫ్రిజిరేటర్‌లో శీతలీకరణ ఉష్ణోగ్రతలను +2°C నుండి +8°C మధ్య కచ్చితంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. అలాగే సంబంధిత రికార్డులను పరిశీలించి, 05 సంవత్సరాల లోపు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేయాలని, కేంద్ర ఆరోగ్య పథకాల కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ సంపత్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నాయిని బ్రాహ్మణ కులబిడ్డ కౌన్సిలర్ కి ఘన సన్మానం

**– అధ్యక్షులు గొలనకొండ రవీందర్**



నర్సంపేట ఫిబ్రవరి 18 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణం యందు మున్సిపాలిటీ కార్యాలయ విశాల ఆట స్థలం యందు నర్సంపేట మండల నాయిని బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కౌన్సిలర్‌కి ఘన సన్మానం ఏర్పాటు చేయగా కుల బాంధవులు శాలువా పూలదండ మిఠాయిలతో ఆనందం వ్యక్తపరిచారు ఇట్టి కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గొలనకొండ రవీందర్ కుల బాంధవుల ఆర్థిక పలు ఇబ్బందులు వివరించగా నూతన కౌన్సిలర్ 19వ వార్డు ఎల కంటి విజయ్ కుమార్, మాట్లాడుతూ స్థానిక కాంగ్రెస్ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సూచన మేరకు కుల బాంధవులు అభిమాన ప్రజల ఆశీర్వాదంతో కౌన్సిలర్‌గా నియమాకం చేసినందు కృతజ్ఞత భావనతో ప్రభుత్వం నుండి నిధులు సంక్షేమ పథకాలు సేవా దృక్పదాలు నాయిని బ్రాహ్మణ వృత్తి బాధ్యులు డబ్బా దుకాణాల పరిస్థితులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా సమపాలు న్యాయంతో ప్రజలకు మాట తప్పకుండా క్షేమాభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు. నాయిని బ్రాహ్మణ మండల కమిటీ అధ్యక్షులు గొలనకొండ రవీందర్, గౌరవ అధ్యక్షులు బైరి రంగయ్య, ఉపాధ్యక్షులు వల్లాజి సురేష్ జిల్లెల్ల శ్రీనివాస్ సూత్రపు సాంబయ్య ప్రధాన కార్యదర్శి మొగిలిచర్ల రవీందర్, కోశాధికారి ఎడ్ల ప్రభాకర్ ముఖ్య సలహాదారులు మద్ది కుంట్ల యాదగిరి చల్ల సోమనర్సయ్య మొగిలిచర్ల దయాకర్ కార్యవర్గం సూత్రపు సుధాకర్ బైరి కృష్ణ మురాహరి మల్లయ్య శ్రీరాముల యాకాంబ్రాం కందికొండ సంతోష్ దడిగెల రవి మొగిలిచర్ల రాజు మల్లాజీ రమేష్ మోహన్ ఎలకంటి మారుతి సదానందం వంశీకృష్ణ యాసాల రాజు మొగిలిచర్ల నరసయ్య రాజానంద్ మల్లాజి బిక్షపతి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## జేఈఈ మెయిన్స్‌లో అశ్వారావుపేట విద్యార్థిని సత్తా

**– 95.699 పర్సంటైల్ సాధించి ప్రతిభ చాటిన కట్రం రక్షిత శ్రీ**

అశ్వారావుపేట ఆర్ సి , ఫిబ్రవరి 18, తెలంగాణ పత్రిక.





జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక పరీక్ష అయిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో అశ్వారావుపేటకు చెందిన విద్యార్థిని కట్రం రక్షిత శ్రీ విశిష్ట ప్రతిభ కనబరిచి 95.699 పర్సంటైల్ సాధించి ప్రాంతానికి గర్వ కారణంగా నిలిచారు. కఠినమైన పోటీ మధ్య ఈ ఫలితం సాధించడం ద్వారా ఆమె తన ప్రతిభను చాటుకున్నారు. రక్షిత శ్రీ, అశ్వారావుపేట టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కట్రం స్వామి దొర మరియు ప్రభుత్వ ఉపాధ్యాయురాలు రాజేశ్వరి దంపతుల కుమార్తె. ప్రస్తుతం హైదరాబాద్ మియాపూర్‌లోని పీజీ కళాశాలలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితం సాధించిన రక్షిత శ్రీని స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, స్నేహితులు మరియు విద్యార్థి సంఘాలు అభినందిస్తూ ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, పట్టుదల మరియు నిరంతర శ్రమతోనే ఈ విజయం సాధ్యమైందని కుటుంబ సభ్యులు తెలిపారు. జేఈఈ వంటి ప్రతిష్టాత్మక పరీక్షలో అశ్వారావుపేట విద్యార్థిని మెరుగైన ఫలితం సాధించడం స్థానిక విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని విద్యావేత్తలు పేర్కొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ లకు ఘన సన్మాన శుభాకాంక్షలు.

**– కోదాడ రూరల్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు**

కోదాడ : ఫిబ్రవరి 18(తెలంగాణ పత్రిక)



కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి లను మర్యాదపూర్వకంగా వారి నివాసం నందు కోదాడ రూలర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ నాయకులు కోదాడ మండల అధ్యక్షులు పులి సులోచన రావు, మాజీ సర్పంచ్ గద్దల వెంకటేశ్వర్లు, బండి చినకోటయ్య 9వ వార్డు మెంబర్, మరియు ఉత్తమ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎస్సీ సెల్ నాయకులు పులి రాజారావు, బండి సత్యం లు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పులి సులోచన రావు మాట్లాడు తూ. అపార రాజకీయ అనుభవం ఉన్న చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి లు ఎంపిక కావడం ఎంతో అభినందనీయం అన్నారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చైర్పర్సన్, వైస్ చైర్మన్ పదవికి వన్నె తేవాలన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహాయ సహకారంతో పట్టణానికి మరింత అభివృద్ధి చేసి చూపించాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ కేతకిలో సంగమేశ్వర జాతర మహోత్సవములకు ప్రత్యేక బస్సులు




**జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 18(తెలంగాణ పత్రిక)**

దక్షిణ కాశీగా పిలువబడే శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయం పండుగ సందర్భంగా జహీరాబాద్ బస్ స్టాండ్ నుండి ఆలయ సముదాయానికి 10 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది ఉత్సవానికి హాజరయ్యే యాత్రికులు ఎదుర్కొంటున్న ఏవైనా రవాణా సమస్యలను పరిష్కరించడానికి ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు రవాణా సౌకర్యం కల్పించినందుకు భక్తులు ఆర్టీసీ అధికారులకు మరియు ఆలయ కమిటీకి కృతజ్ఞతలు తెలుపుతున్నారు ఈ అవకాశాన్ని భక్తులందరూ పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని డీపో మేనేజర్ టీ జె స్వామి కోరారు గత మూడు రోజులుగా భక్తులకు ఎలాంటి అసౌకర్యము కలగకుండా సేవలందించినందుకు భక్తులు ఆర్టీసీ సిబ్బందికి మరియు అధికారులకు అలాగే ఆలయ కమిటీకి భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## పవర్ ప్లాంటు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



**మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 18:(తెలంగాణ పత్రిక):-**

నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో యధాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ సర్పంచ్ నేనావత్ శ్రావణి నాగు నాయక్ గిరిజన నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించి. అనంతరం వైటీపీఎస్ ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో వై టి పి ఎస్ ఉద్యోగులు, గిరిజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల నిర్మాణం కోసం లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవాలి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 తెలంగాణ పత్రిక:**

జిల్లాలోని గణపురం మండల కేంద్రంలో బుధవారం పారిశ్రామిక రంగంలో ఉపాధి శిక్షణ తో పాటు ఇండస్ట్రియల్ రంగంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు జిల్లా పరిశ్రమల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి రిటైర్డ్ పరిశ్రమల శాఖ సహాయ సంచాలకులు అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరైనారు. ఉపాధి శిక్షణతో పాటు పారిశ్రామిక రంగంలో పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇండస్ట్రియల్ రంగంలో యువతి యువకులు ముందుండి పరిశ్రమలు నెలకొల్పేందుకు ప్రభుత్వం అన్ని రంగాలలో ఆర్థిక చేయూతని అందించేందుకు జిల్లా కేంద్రంలోని పరిశ్రమల శాఖను సంప్రదించి ఆర్థికంగా ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వం ఇచ్చే రుణాలలో ఇచ్చే సబ్సిడీ తో ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. ట్రాక్టర్లు రైస్ మిల్లులు టెంట్ హౌస్ లు, ఆవులు, గేదెలు పాడి పరిశ్రమలు, పౌల్ట్రీ ఫామ్ లు తదితర పరిశ్రమలు నెలకొల్పుకోవచ్చు అన్నారు. నెలకొల్పుకోవచ్చని ఆయన ఈ సమావేశంలో తెలియజేశారు. ప్రభుత్వం ఇచ్చే రుణాలలో లబ్ధిదారునికి 35% ఉపాధి సౌకర్యాలు పొందే విధంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ఎల్ఎంఈ భూపాల్ పల్లి జిల్లా మేనేజర్ తిరుపతి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు పరిశ్రమల శాఖ నుండి 6665 మంది లబ్ధిదారులు 70 కోట్ల రూపాయల రుణాలు పొందారున్నారు. ఎం ఎస్ ఎం ఈ భూపాల పల్లి మేనేజర్ ఏ వెన్నెల, అసిస్టెంట్ మేనేజర్ నరేందర్ మరియు సిబ్బంది ఈ కార్యక్రమంలో దాదాపు80 మంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జమ్మికుంటను సుందరంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం

- సంజీవ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు.
- నూతన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)..

**హుజురాబాద్ ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక)**

జమ్మికుంట మొన్న జరిగినటువంటి మున్సిపల్ ఎన్నికల్లో 23వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగి విజయం సాధించడమే కాకుండా 24వ వార్డులో తన చెల్లెలు మొలుగు ప్రణీతను కూడా స్వతంత్ర అభ్యర్థి గా బరిలో దించి ఇరువురు విజయం సాధించి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికై స్థానిక గణేష్ నగర్ సంజీవ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం చైర్మన్ ప్రశాంత్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ..జమ్మికుంట నా పురిటిగడ్డ. ఈ గడ్డ మీద పుట్టిన బిడ్డగా, ఈ ఊరు నాకు అపారమైన గౌరవాన్ని ఇచ్చింది. ఈ రోజు మున్సిపల్ చైర్మన్‌గా మీ ముందు నిలబడ్డానంటే జమ్మికుంట ప్రజలు నాపై ఉంచిన నమ్మకం. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, మన జమ్మికుంటను సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దడమే నా ఏకైక లక్ష్యం.ప్రతి వాడలో బిటి రోడ్లు, ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ రాత్రి వేళల్లో వెలుగులీనే లైట్లతో మన జమ్మికుంటను మెరిపిస్తా,ప్రజల కోసం ఓపెన్ జిమ్‌లు, వాకింగ్ ట్రాక్‌లు మరియు పిల్లల కోసం అత్యాధునిక పార్కులను అందుబాటులోకి తెస్తా. జమ్మికుంట పట్టణ ప్రజలకు



మెరుగైన వైద్య వసతులు కల్పించడమే నా ప్రథమ ప్రాధాన్యత.ప్రతి వార్డును ఆదర్శవంతంగా మారుస్తాం. జమ్మికుంటను ఒక సుందర నగరంగా తీర్చిదిద్దుతా మున్సిపాలిటీలో జరిగే ప్రతి అభివృద్ధి పనులు ప్రజలకు తెలిసేలా చేస్తూ మున్సిపాలిటీ అభివృద్ధికి కావలసిన పనులకు నిధుల కొరకు అన్ని పార్టీలకతీతంగా పనిచేస్తూ నిధులు తేవడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తదితర నాయకులు పాల్గొని ఘనంగా సన్మానించడం జరిగింది.

# పుట్టగొడుగుల పెంపకం పై శిక్షణ

- స్వయం ఉపాధికి మార్గం చూపుతున్న ఉన్నతి కార్యక్రమం

**ఆత్మకూరు: ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక):**

గ్రామీణ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించాలనే లక్ష్యంతో ఉన్నతి శిక్షణా కార్యక్రమం కింద బుధవారం ఆత్మకూరు మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో పుట్టగొడుగుల పెంపకం , మార్కెటింగ్ పై శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద 60 పనిదినాలు పూర్తి చేసిన 18 నుంచి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల ఉపాధి కోరువారికి ఈ శిక్షణ అందిస్తున్నారు.ఈ శిక్షణలో పాల్గొన్న అభ్యర్థులకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రమాణపత్రం అందజేయబడనుంది. మొత్తం 10 రోజులపాటు ఉచితంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మరియు ఉపాధి హామీ పథకం అధికారులు సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పుట్టగొడుగుల పెంపకం తక్కువ వ్యయంతో ఎక్కువ ఆదాయం అందించే ఉపాధి మార్గమని, గ్రామీణ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేయాలని



సూచించారు.కార్యక్రమంలో ఆత్మకూరు సూపరింటెండెంట్ వసంతరాం, ఆత్మకూరు మరియు దామెర ప్రాంతాల సహాయ కార్యక్రమాధికారులు రాజిరెడ్డి, శారద, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సంయుక్త సంచాలకుడు శ్రీనివాస్, శిక్షణాదారులు, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సిబ్బంది, శిక్షణార్థులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





**మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 18:(తెలంగాణ పత్రిక):-**

మిర్యాలగూడ మున్సిపాలిటీ లోని 24వ వార్డుకు విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ మరియు వైస్ చైర్ పర్సన్ దంపతులను ఘనంగా సన్మానించిన వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మొల్లలా కరుణ అమృత రెడ్డి దంపతులు బుధవారం స్థానిక 24 వ వార్డు అశోక్ నగర్ వాసవి నగర్ కు పురపాలక సంఘం చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ మరియు వైస్ చైర్పర్సన్ గుడిపాటి శిరీష నవీన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిలి శ్రీనివాస్ తో కలిసి వార్డులో పర్యటించారు. గత 11 సంవత్సరాలుగా వార్డులో పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మొల్లాల కరుణ అమృతా రెడ్డి దంపతులను అభినందించారు. పదవిలో ఉన్న పదవిలో లేకున్నా, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా సేవకులు మొల్లలా కరుణ అమృతరెడ్డి దంపతుల సేవలనుఈ సందర్భంగా కొనియాడారు. పదవి ప్రమాణం చేసి, బాధ్యతలు స్వీకరించి తొలిసారిగా 24వ వార్డుకు విచ్చేసిన చైర్పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్ దంపతులను మొల్లాల కరుణ అమృత రెడ్డి దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి మట్టపల్లి, సాతునూరి వెంకటేశ్వర్లు, రేపాలా శ్రీను మిట్టపల్లి శ్రీను, కట్టెబోయిన మాధవి, గడగోజు శేఖర్ జయశ్రీ, పొదిలి కృష్ణవేణి మాలి సునీత, తదితర 24వ వార్డు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సంఘం ఆర్ఎస్ఎస్ ఎవ్వరికీ వ్యతిరేకం కాదు

- ఆర్ఎస్ఎస్ అఖిల భారతీయ కార్యకారిణి సభ్యులు రామ్ మాధవ్

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 18(తెలంగాణ పత్రిక)**

సంఘం ఎవ్వరికీ వ్యతిరేకం కాదని, ప్రతి ఒక్కరూ దేశాన్ని ప్రేమించాలని, దేశ ఉన్నతి కోసం పని చేయాలని ఆర్ఎస్ఎస్ కోరుకుంటుందనిఅఖిల భారతీయ కార్యకారిణి సభ్యులు రామ్ మాధవ్ అన్నారు. సంఘ శతజయంతి లో కరీంనగర్ పట్టణంలో ప్రతిష్టిత వ్యక్తుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రధాన వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ సంఘాన్ని అర్థం చేసుకోవటం కష్టం, అపార్థం చేసుకోవటం సులువని అన్నారు. సంఘం కొత్త సిద్ధాంతాన్ని చెప్పటం లేదని ప్రాచీన కాలం నుండి వస్తున్న సాంస్కృతిక పరంపర నుండి వికసించిన అంశాలనే చెబుతుందని తెలిపారు. వేదాలు,పురాణాలు, ఉపనిషత్తులు ,భగవద్గీత, రామాయణ, మహాభారతాల పరంపరలోని అంశాలే




సంఘం చెప్తున్న సిద్ధాంతమని చెప్పారు. ఇదే ఆలోచనతో అరవింద ఘోష్, బాలగంగాధర తిలక్,మహాత్మా గాంధీ, అంబేద్కర్‌లు కూడా పని చేశారని చెప్పారు. డాక్టర్ హెడ్గేవార్ అదే పరంపరలో సంఘ్ ను స్థాపించారన్నారు. సంఘం వందేళ్ల ప్రయాణాన్ని నాలుగు దశలుగా చెప్పు కోవచ్చని మొదటి దశలో సంఘము అవరోధాన్ని, వ్యతిరేకతని ఎదుర్కొందని, రెండవ దశలో ప్రజల్లోకి వెళ్లి అనుకూల వాతావరణాన్ని నిర్మించుకుందని, . మూడవ దశలో సామాజిక సమస్యల పరిష్కారానికి నడుం బిగించిందని, దీంతోనే వివిధ క్షేత్రాలు ప్రారంభమయా ్యయన్నారు.. నాలుగవ దశలో దేశంలోని సామాన్య జన బాహుళ్యంలోకి సంఘం విస్తరించిందని సోదాహరణంగా చెప్పారు. సంఘం పని పూర్తి కాలేదని, భవిష్యత్ భారత నిర్మాణం కోసం పంచ పరివర్తన ను ముందు నిలిపిందని వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విభాగ్ సహసంఘచాలకులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, జిల్లా సంఘచాలకులు నిరంజన చారి, జిల్లా సహసంఘచాల కులు ఎలగందుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దేవరంపల్లి గ్రామ సర్పంచిగా మూడోసారి విజయం నరహరి రెడ్డికి ఘన సన్మానం

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 18,(తెలంగాణ పత్రిక)

చేవెళ్ల మండలం పరిధిలోని దేవరంపల్లి గ్రామంలో వరుసగా మూడవసారి సర్పంచిగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని మరోసారి గెలుచుకున్న నరహరి రెడ్డిను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు వాలా హరీష్ రావు మరియు చేవెళ్ల మండలం సర్పంచి ఫోరం సభ్యులు. గ్రామ ప్రజల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంకు చెందిన భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకుడు హరీష్ రావు మాట్లాడుతూ, వరుసగా మూడుసార్లు ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడం సాధారణ విషయం కాదని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, అభివృద్ధి పట్ల అంకితభావంతో పనిచేసిన నాయకత్వానికే ఇలాంటి గౌరవం దక్కుతుందని అన్నారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయడం, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటం, మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టడం వల్లే నరహరి రెడ్డి పై ప్రజలు మరింత విశ్వాసం ఉంచారని ఆయన తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో చూపిన చురుకుదనం, సేవా భావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు. సన్మానం అనంతరం నరహరి రెడ్డి మాట్లాడుతూ, వరుస విజయాలు ప్రజల మద్దతు, ఆశీర్వాదాల ఫలితమని చెప్పారు. దేవరంపల్లి



గ్రామాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నరహరి రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ ప్రజల ఐక్యత, అభివృద్ధి పట్ల ఉన్న ఆకాంక్ష ఈ వేడుకలో స్పష్టంగా కనిపించిందని పాల్గొన్న వారు పేర్కొన్నారు.

# ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన కమిటీ సభ్యులను సన్మానించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్

- ప్రెస్ క్లబ్ చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన ఈటల రాజేందర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 18 తెలంగాణ పత్రిక

ఉప్పల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ) నూతన కమిటీ సభ్యులు మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్ నాయకత్వంలో జరిగిన ఈ భేటీలో ఎంపీ కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 సంవత్సరాల తర్వాత ఉప్పల్ లో సీనియర్ జర్నలిస్టు వడ్డేపల్లి కిషోర్ నాయకత్వంలో మొదటిసారిగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమే అన్నారు. ఐకమత్యం తో స్నేహబంధంతో నూతన కమిటీ కూడా సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో కమిటీకి ఎలాంటి అవసరాలు ఉన్నా ప్రభుత్వం నుంచి కావాల్సిన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు మీడియా నిష్పక్షపాత ధోరణితో పనిచేస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పై అవగాహన



కల్పించడంలో మీడియా ముందుండాలని పేర్కొన్నారు. ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలకు తన సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బీజేపీ అధ్యక్షుడు మార్నేని ఫణిందర్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్ కోశాధికారి దువ్వల రమేష్ ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం

- పట్టణాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని నిరూపించిన ప్రజలు

జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 18(తెలంగాణ పత్రిక )

కాంగ్రెస్ పార్టీతోనే పట్టణాభివృద్ధి సాధ్యమని నమ్మి మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కట్టబెట్టిన జహీరాబాద్ పట్టణ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్‌రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జహీరాబాద్ ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యానికి నిదర్శనమని అభివృద్ధి పారదర్శక పాలన కోసం ప్రజలు కాంగ్రెస్‌పై ఉంచిన నమ్మకానికి ఇది ప్రతీక అని పేర్కొన్నారు ఈ ఎన్నికలకు పార్లమెంట్ ఇంచార్జిగా మంత్రివర్యులు అజారుద్దీన్, కో-ఆర్డినేటర్‌గా టీప్రేస్ చైర్మన్ మహమ్మద్ ఫహీమ్ ఖురేషి,పార్లమెంట్ సభ్యులు సురేష్‌కుమార్ శెట్కార్ మార్గదర్శకత్వంలో పక్కా ప్రణాళికతో ముందుకు సాగడం వల్లే మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోగలిగామని వివరించారు ఈ అద్భుత విజయానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చంద్రశేఖర్ మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్.తన్వీర్ సిడిసి చైర్మన్ ఆత్మకమిటి చైర్మన్ మరియు పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులకు యూత్ కాంగ్రెస్ నాయకులకు జహీరాబాద్ పట్టణ ప్రజల తరపున,పార్టీ కార్యకర్తల తరపున వారు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ పట్టణంలో మౌలిక సదుపాయాల విస్తరణ సమగ్ర



అభివృద్ధి, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం నూతనంగా ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్‌లు సమర్థవంతంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రతి వర్గానికి అందుబాటులో ఉంటూ విశ్వసనీయమైన పాలనను అందిస్తామని జహీరాబాద్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు హామీ ఇచ్చారు.

# మిర్యాలగూడ మున్సిపల్ చైర్ పర్సన్ కు పద్మశాలీల ఘన సన్మానం

- మిర్యాలగూడ నూతన మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణను పట్టణ పద్మశాలి సంఘం వారి తరపున ఘనంగా సన్మానం

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 18:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణ నూతన మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధ బాలకృష్ణ కి పట్టణ పద్మశాలి సంఘం తరపున ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది బుధవారం పద్మశాలి సంఘం స్టీరింగ్ కమిటీ పట్టణ కమిటీ వారు గజమాలతో చైర్పర్సన్ దంపతులను సత్కరించారు వారితోపాటు 14వ వార్డు కౌన్సిలర్ వడ్డేపల్లి శ్రీనివాసులు ఘనంగా సన్మానించడం జరిగింది. పట్టణ చరిత్రలో పద్మశాలి ఆడపడుచు చైర్మన్ గా ఎన్నిక కావడం పట్ల పద్మశాలి సంఘాలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పద్మశాలి కులస్తులకు చైర్మన్ గా అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డికి పద్మశాలీలందరూ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మిర్యాలగూడ పట్టణ అభివృద్ధికి సహాయ శక్తుల కృషి చేస్తానని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్ది పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజాసమస్యలు వెంటనే తీర్చుతానని తెలిపారు. పద్మశాలీలకు నా యొక్క సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారు అన్నారు. ఈ



కార్యక్రమంలొ నందిపాడు పద్మశాలి సంగం అధ్యక్షులు రావిరాల ప్రకాష్, మరియు పద్మశాలి సభ్యులు, స్టిరింగ్ కో కన్వీనర్ పూన్నా శ్రీనివాస్, కార్యనిర్వాక అధ్యక్షులు పున్న సతీష్, ప్రధాన కార్య దర్శి దోర్నాల శ్రీనివాస్, కోశాధికారి కర్నాటి ఆంజనేయులు, ఉపాదక్షలు పులిపాటి సత్యం, సన్మానం కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శ్రీ చల్లా వెంకట్రామిరెడ్డి గారిని & ఆలంపూర్ శాసనసభ్యులు శ్రీ విజయుడు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన

- అయిజ మున్సిపాలిటీ నూతన పాలకవర్గం సత్కారం

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)18/02/26

జోగులాంబ గద్వాల జిల్లా, ఆలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీలో నూతన చైర్మన్ సి.ఎం. సురేష్ గారు, వైస్‌చైర్మన్ మాల నర్సింహులు గారు, వార్డు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి గారుపార్టీ నేతలు, కార్యకర్తలు తదితరులు...ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీశ్రీ చల్లా వెంకట్రామిరెడ్డి గారిని & ఆలంపూర్ శాసనసభ్యులు శ్రీ విజయుడు గారిని మర్యాద పూర్వకంగా కలిసి, బుకాయిస్తూ శాలువాతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చర్చి కాలనీలో చకచకా అభివృద్ధి పనులు.

- 2 కోట్ల 27 లక్షల తో అభివృద్ధి పనులు
- రూ.కోటి 9 లక్షలతో వాటర్ పైప్ లైన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు
- మరో రూ.కోటి 18 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు
- పనులను పరిశీలించిన పరమేశ్వర్ రెడ్డి రజిత పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 18 తెలంగాణ పత్రిక

ఉప్పల్ డివిజన్ పరిధిలోని చర్చి కాలనీలో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి.కాలనీలో కలుషిత మంచినీటి సమస్య పరిష్కారానికి రూ.కోటి 9 లక్షలతో వాటర్ పైప్ లైన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు శరవేగం గా జరుగుతున్నాయి ఈ పనులను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. పైపు లైన్ నిర్మాణ పనులు పూర్తి చేసి వెంటనే రూ.కోటి 18 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టనున్నట్టు గా వారు తెలిపారు చర్చి కాలనీలో వాటర్ లైన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను రూ.2.27 కోట్లతో చేపట్టినట్టుగా చెప్పారు. అతి త్వరలోనే ఈ పనులను పూర్తి చేయనున్నట్లు గా తెలిపారు. కార్యక్రమంలో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రజనీకాంత్ రెడ్డి చర్చి కాలనీ అధ్యక్షులు జానీ సుధాకర్ లుకాస్ రత్న రెడ్డి డేవిడ్ ప్రవీణ్ సతీష్, సునీల్,రోసి మేరి, కార్తీక్, పుష్పాలమ్మ, ఫ్రాన్సిస్, బాలస్వామి, సల్ల ప్రభాకర్ రెడ్డి, సందీప్, భాస్కర్, రాఘవేంద్ర, వల్లపు శ్రీకాంత్ యాదవ్, సాగ శ్రీధర్, సత్తిరెడ్డి, పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వని కళాశాల పై చర్యలు తీసుకోవాలి

- ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వినతి పత్రం అందజేత



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18, తెలంగాణ పత్రిక

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యం లో బుధవారం రోజున జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హాల్ టికెట్స్ ఇవ్వని కళాశాలల పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో కొన్ని ప్రైవేటు కళాశాలలు ఫీజు కట్టకుంటే హాల్ టికెట్స్ ఇవ్వమని విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కచ్చితంగా ఫీజు కట్టాలని వేధిస్తున్నారని వెంటనే అలాంటి కళాశాలలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో విద్యార్థులకు హాల్ టికెట్ రాదని భయంతో విద్యార్థులు అయోమయానికి గురయ్యే పరిస్థితి ఉందని అన్నారు విద్యార్థులందరికీ హాల్ టికెట్ ఇచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు అదేవిధంగా ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు సరియైన మౌలిక వసతులు కల్పించాలని త్రాగునీరు, విశాలమైన గదులు, ఫ్యాన్స్ సౌకర్యం, మొదలగు సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు కడారి శివ, నాయకులు రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# నీలోజిపల్లి గ్రామంలో శివ కళ్యాణం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన పల్లి మండలం నీలోజిపల్లి గ్రామ ప్రజలకు గురువారం ఉదయం 7 గంటలకు మన గ్రామ దేవాలయాలకు మహాలక్ష్మి అమ్మ వారు, పోచమ్మ తల్లి, నల్ల పోచమ్మతల్లి, దుర్గమ్మ టెంపుల్‌ల కు కడప పెట్టడం జరుగు తుంది. ఉదయం 10 గంటల నుండి మన నీలకంఠేశ్వర స్వామి సహిత ఆంజనేయ స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా శివ కళ్యాణం జరుగుతుంది. గ్రామ ప్రజలందరూ వచ్చి ఇట్టి కళ్యాణ మహోత్స వాన్ని విజయవంతం చేయగలరు. అన్నదాన కార్యక్రమం కూడా జరుగుతుంది.

## ముున్సిపల్ చైర్మన్,వైస్ ఛైర్మన్ల కు ఘన సన్మానం



ముధోల్:18 ఫిబ్రవరి

ఇటీవలే భైంసా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించిన తుమోల్ల దత్తు, హిద్రిజ్ లు చైర్మన్, వైస్ ఛైర్మన్ లు , కౌన్సిలర్ నిమ్మల ప్రవీణ్ లు పదవి బాధ్యతలు చేపట్టారు.దీంతో బుధవారం భైంసా పట్టణంలో మండల కేంద్రమైన ముధోల్ మున్నూరు కాపు సంఘం సభ్యులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి మిఠాయిలను తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కొత్త మున్సిపల్ పాలనలో ప్రజల ఆశలను నెరవేర్చే విధంగా,పారదర్శకతతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి భైంసా పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా పయనించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు భాస్కరోళ్ళ లవన్, ఉపాధ్యక్షులు ప్రకాష్,మండల అధ్యక్షులు గడ్డం సుభాష్, ప్రధాన కార్యదర్శి గోసుల రాజు, సంఘ సభ్యులురాజేశ్వర్, పండరి ,ప్రవీణ్ ,లక్ష్మణ్ తో పాటు తదితరులున్నారు.

## అభిమాన నాయకుడి విజయంతో మొక్కు చెల్లించుకున్న "ఆది" అభిమాని



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18, తెలంగాణ పత్రిక

మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామానికి చెందిన గడ్డం శ్రీనివాస్ రెడ్డి-లక్ష్మి తన అభిమాన నాయకుడు ఆది శ్రీనివాస్ గత ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించాలని ఆది శ్రీనివాస్ వేములవాడ ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే, స్వామివారికి ఎమ్మెల్యే ఎత్తుకు సమానంగా తులాభారం బెల్లం పంచిపెడతామని వారు స్వామి వారిని మొక్కుకున్నారు.ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధించడంతో,తమ సంకల్పాన్ని నెరవేర్చుకుంటూ స్వామివారి సన్నిధిలో తులాభారం బెల్లం సమర్పించి మొక్కును చెల్లించుకున్నారు..

## ప్రతిభ విద్యాలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

- గ్రామీణ విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించాలి




అశ్వరావుపేట ఆర్ సి , ఫిబ్రవరి 18, తెలంగాణ పత్రిక.

చంద్రుగొండ మండల కేంద్రంలోని ప్రతిభ ప్రైవేట్ విద్యాలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించగా, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ వారి ప్రతిభను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కూడా నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్న ప్రతిభ పాఠశాల యాజమాన్యాన్ని ప్రశంసించారు. ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల ప్రతిభను వెలికితీసి, ఉన్నత లక్ష్యాల వైపు దారితీసే వేదికలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణ, పట్టుదలతో చదివి జీవితంలో ఉన్నత స్థానాలను సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఉపాధ్యాయులు విద్యార్థుల్లో మంచి విలువలు, సద్గుణాలు పెంపొందించేలా కృషి చేయాలని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే సామర్థ్యం ఉందని, వారికి తగిన ప్రోత్సాహం అందించాలని పాఠశాల యాజమాన్యానికి ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## కుష్టి వ్యాధి నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని రోగులకు మెరుగైన వైద్యం అందించటమే మన ముందున్న లక్ష్యం రంగారెడ్డి జిల్లా ఆరోగ్య శాఖ

రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 18,(తెలంగాణ పత్రిక)



కుష్టి వ్యాధి నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని రోగులకు మెరుగైన వైద్యం అందించటమే మన ముందున్న లక్ష్యమని ఎన్ హెచ్ ఆర్ సి లెప్రసీ స్పెషల్ మానిటర్ ప్రదీప్తా కుమార్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం రంగారెడ్డి జిల్లాకు విచ్చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనమునకు చేరుకున్న ఎన్ హెచ్ ఆర్ సి లెప్రసీ స్పెషల్ మానిటర్ ప్రదీప్తా కుమార్ నాయక్ కు అదనపు జిల్లా కలెక్టర్ శ్రీ శ్రీనివాస్ రావు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, డా. లలితా దేవి, అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, డా. పాపారావు గార్లు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో ఎన్ హెచ్ ఆర్ సి లెప్రసీ స్పెషల్ మానిటర్ ప్రదీప్తా కుమార్ నాయక్, జిల్లా అదనపు కలెక్టర్ కె.శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్నారు. కుష్టు వ్యాధి నియంత్రణ చర్యలు అమలు, అలాగే వ్యాధి బారిన పడిన వ్యక్తుల మానవ హక్కుల పరిరక్షణ అంశాలను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఆర్ సి స్పెషల్ లెప్రసి మానిటర్ ప్రదీప్తా కుమార్ నాయక్ మాట్లాడుతూ, కుష్టు వ్యాధి బారిన పడిన వ్యక్తుల హక్కులు, గౌరవం అలాగే సామాజిక సమానత్వాన్ని రక్షించడం ఎన్‌హెచ్‌ఆర్‌సి యొక్క ముఖ్య బాధ్యతని అన్నారు. కుష్టు వ్యాధి అనేది ప్రాచీనకాలం నుండి వస్తున్న వ్యాధి అని ఇది పూర్తిగా నయం చేయగలిగిన వ్యాధి అని, సమయానికి మెరుగైన ఔషధ చికిత్స (ఎండిటి ) అందిస్తే పూర్తిస్థాయిలో నివారణ సాధ్యమని తెలిపారు. అయితే ఆలస్యంగా గుర్తించబడితే శాశ్వత వికలాంగతకు దారితీయ వచ్చని అన్నారు. కుష్టు వ్యాధిని కేవలం వైద్య సమస్యగా కాకుండా, అపోహలు, సామాజిక వివక్షతో ముడిపడిన సామాజిక సమస్యగా కూడా పరిగణించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంపు, తొందరగా గుర్తింపు, ఆరోగ్య సేవలకు సులభ ప్రాప్తి, సామాజిక భద్రతా పథకాలు అలాగే విభాగాల మధ్య సమన్వయంతో హక్కుల ఆధారిత సమగ్ర దృక్పథం అవలంబించాలని అన్నారు. అలాగే జిల్లాలో వివిధ శాఖల ద్వారా లెప్రసీ బాధితులకు అందుతున్న వసతులపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి జిల్లాలో కుష్టు నియంత్రణ కార్యక్రమంకు సంబందించిన వివరాలను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. తరువాత జిల్లా కుష్టు వ్యాధి గ్రస్తుల వివరాలు వారికి అందుతున్న వివిధ ప్రభుత్వ పథకాలు, మానవ హక్కుల ప్రతినిధి, డా. నాయక్, శాఖల వారీగా సమీక్షించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే, కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించడం సాధ్యమవుతుందని, కుష్టు వ్యాధిగ్రస్థులకు అన్ని ప్రభుత్వ పథకాలు అందేలా, అందరు అధికారులు మానవత్వంతో పని చేయాలని సూచించారు. కుష్టు వ్యాధి కార్యక్రమం జాయింట్ డైరెక్టర్, డా. జాన్ బాబు కుష్టు వ్యాధి వ్యాప్తి జరిగే విధానం, లక్షణాలు, చికిత్స, కుష్టు వ్యాధి నియంత్రణ లో అందరి పాత్రను పూర్తిగా విశదీకరించారు. చివరగా అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. పాపారావు గారి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, ఇతర శాఖల జిల్లా అధికారులు, జిల్లా ప్రాజెక్ట్ అధికారి, డా. అంబికా, ఇబ్రహీంపట్నం ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. లక్ష్మి ప్రసన్న, జిల్లా పారా మెడికల్ అధికారి, సులోచన, డిప్యూటీ పారా మెడికల్ అధికారులు పాల్గొన్నారు.

## పేద ప్రజల కోసమే కూరగాయల మార్కెట్లు టీజీ ఐ ఐ సి చైర్పర్సన్ నిర్మలా రెడ్డి

సంగారెడ్డి ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో బుధవారం కూరగాయల మార్కెట్ ను తీసి ఐఐసీ చైర్పర్సన్ నిర్మల రెడ్డి ప్రారంభించారు. పేద ప్రజల కోసమే గ్రామాల్లో ఈ మార్కెట్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రజలు ఈ యొక్క మార్కెట్లను సద్వినియోగం చేసుకోవాలని వేరే గ్రామాలకు తిరగకుండా అక్కడక్కడ దగ్గర ప్రాంతాల వారు కొండాపూర్ మండల ప్రజల కోసమే ఈ యొక్క కూరగాయల మార్కెట్ ను ఏర్పాటు చేస్తున్నామని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. సంగారెడ్డిలో మూడుసార్లు కూరగాయల మార్కెట్ జరుగుతుంది అయినా కొండాపూర్ మండలంలో లేదు కాబట్టి మల్కాపూర్ గ్రామంలో బుధవారం ప్రారంభించిన టువంటి కూరగాయల మార్కెట్ ను పేద ప్రజల కోసం చేస్తున్నామని ఆమె తెలిపారు. ప్రతి పేదవాడు సంగారెడ్డి వచ్చి తీసుకపోలేరు కాబట్టి పేదవారి కోసం విలేజ్లల్లో కూరగాయల మార్కెట్లను ఏర్పాటు చేయడం మంచిదని అలాంటప్పుడు చిన్న రైతులు కూడా కూరగాయలు పండించుకుని మార్కెట్లో అమ్ముకునే పరిస్థితి ఉంటుందని రైతులకు కూడా మిగులుబాటు అయ్యేలా ఉంటాయని ఆమె తెలిపారు. పేద ప్రజల కోసమే గ్రామాల్లో కూరగాయల మార్కెట్లు ఏర్పాటు చేసి చిన్నచిన్న రైతులకు కూరగాయ పంటలు సాగు చేసినట్లయితే అధిక దిగుబడి లాభాలతో వాళ్ళ కష్టాలు తీరుతాయని అలాంటప్పుడు పేద ప్రజలు కూడా మార్కెట్ దగ్గరలో ఉంటుంది కాబట్టి సంగారెడ్డి పోయే పరిస్థితి ఉండదని ఇలాంటి పరిస్థితుల్లో అందరికీ అందుబాటులో ఉండేలా ప్రజలకు కూరగాయల మార్కెట్లను ఏర్పాటు చేస్తున్నామని ఆమె తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రత్యేక తరగతుల పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు





- కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 18 ఫిబ్రవరి

ప్రత్యేక తరగతుల ద్వారా ఉత్తమ విద్యా ప్రమాణాలు పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలకు దోహదపడతాయని కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. బుధవారం కౌడిపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ముందుగా పాఠశాల పరిసరాలను పరిశీలించి అనంతరం విద్యార్థుల కోసం సిద్ధం చేస్తున్న మధ్యాహ్న భోజనం మెనూ ఆహార పదార్థాలను పరిశీలించారు తరగతి గదులలో పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సబ్జెక్టుల వారీగా ప్రశ్నల రూపంలో అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే విషయంలో నిబంధనలు పాటించాలని రుచి సూచితో కూడిన ఆహార పదార్థాలు విద్యార్థులకు అందించాలన్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి జిల్లాలో ఉత్తమ ఫలితాలు లక్ష్యంగా ముందుకు పోతున్నామని ప్రత్యేక తరగతులు నిర్వహించి సబ్జెక్టుల వారీగా సామర్థ్యాలను పెంపొందించి వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్య లక్ష్యంగా ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో అనేక మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులు చదువుకునేలా పటిష్ట చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ డిఎస్పీ నీ మర్యాదపూర్వకంగా కలిసిన వడ్డేపల్లి శ్రీనివాసులు, చైర్మన్ మరియు వైస్ చైర్మన్

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)18/02/26

జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ ఆఫీసు నందు ఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీ మొగిలయ్య వడ్డేపల్లి శ్రీనివాసులు, చైర్మన్ మంజుల ధర్మ, వైస్ చైర్మన్ సారంద మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మరియు డీఎస్పీ చైర్మన్, వైస్ చైర్మన్ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వడ్డేపల్లి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపి, ఉత్తమ మున్సిపాలిటీగా పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ గౌడ్, కౌన్సిలర్ విజయభాస్కర్, మాజీ కౌన్సిలర్ అజయ్ కుమార్ పాల్గొన్నారు.



# సంగారెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధి పథంలోకి నడిచేలా కృషి చేస్తా

**- నూతన చైర్ పర్సన్ కూన వనిత పట్టుదలతో అభివృద్ధి పథంలోకి సంగారెడ్డి.**

సంగారెడ్డి ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి జిల్లా మున్సిపాలిటీ అభివృద్ధికి నా యొక్క వంతు అభివృద్ధి పథంలో నడిచేలా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైనటువంటి చైర్పర్సన్ కూనవనిత తెలియజేశారు. సంగారెడ్డి కాంగ్రెస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో చైర్పర్సన్ కూన వనిత, మరియు వైస్ చైర్మన్ షఫీ అమ్మదలను బుధవారం సన్మానించారు. తన విజయానికి కృషి చేసిన కాంగ్రెస్ నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ కృషి ఫలించిందని ఇలాంటి అప్పుడు సంగారెడ్డి పట్టణాన్ని అభివృద్ధి పదానికి తీసుకువచ్చేలా కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఇలాంటి అప్పుడు ప్రజలు కూడా తమకు సహకారం అందించేలా ఉండాలని ప్రతి వార్డుల్లోనూ త్రాగునీరు గాని, మురికి కాలువలు కానీ, సీసీ రోడ్లు కానీ, ఇతర మెరుగైన సౌకర్యాల కోసం పట్టణ అభివృద్ధి కోసం నా యొక్క పట్టుదల కృషి పూర్తిగా ప్రజలకు అంకితం చేసి సంగారెడ్డి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలోకి తీసుకొస్తామని సన్మాన కార్యక్రమంలో ఆమె తెలపడం జరిగినది. ఇలాంటి అప్పుడు తన విజయానికి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జార్జి



మరియు ఇతర నాయకులు చాలా కష్టపడ్డారని ఇలాంటి సన్మానాన్ని కూడా జార్జి కృషి చేయడం ఆయనకు ఉన్న పట్టుదల కృషి అందరికీ కనిపిస్తుందని ఇలాంటి నాయకులు ఉంటే సంగారెడ్డి పట్టణం అభివృద్ధి పథంలోకి వస్తుందని ఆమె తెలియజేశారు.

# బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 18 ఫిబ్రవరి

బాలబాలికలకు విద్య, ఆరోగ్యం, రక్షణ హక్కులు కల్పించడం మన అందరి బాధ్యత అని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్, విజన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళాశిశు సంక్షేమ శాఖ పర్యవేక్షణలో'బాల్య వివాహము భారత్ 1-100 రోజుల ప్రత్యేక కార్యక్రమం' లో భాగంగా బుధవారం జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి తో కలిసి ప్రత్యేక ప్రచార వాహనాన్ని జెండా ఊపి అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వాహనంలోని మైక్ సదుపాయంతో గ్రామాలు, గిరిజన ప్రాంతాల్లో పర్యటిస్తూ బాల్యవివాహాలపై అవగాహన కల్పిస్తామన్నారు. బాల్య వివాహాల వివరాలు తెలిస్తే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా చేయడంలో అందరూ బాధ్యత వహించాలని చెప్పారు. జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి మాట్లాడుతూ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు, కళాశాలలు, గ్రామసభలు, ఆశ్రమ పాఠశాలలు, గిరిజన తండాల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో జిల్లా మహిళా శాఖ అధికారినీ హేమ భార్గవి, డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, జిల్లా బాలల సంరక్షణ అధికారి నాగరాజు, మహిళా శక్తి కేంద్ర కోఆర్డినేటర్ సంతోషి, విజన్ సంస్థ డైరెక్టర్ కైలాష్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు రాజు, శరత్ మరియు సిబ్బంది సంజీవ్, నవనీత పాల్గొన్నారు అదేవిధంగా జిల్లా బాలల సంరక్షణ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)18/02/26

బాల్య వివాహాలు నిర్మూలించేందుకు స్వచ్ఛంద సేవా సంస్థలు, సంబంధిత శాఖల అధికారులేకాక ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ పిలుపునిచ్చారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ సౌజన్యంతో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జస్ట్ రైట్స్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన పై అవగాహన కల్పించేందుకు బాల్య వివాహ ముక్త్ భారత్ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా రూపొందించిన రథయాత్ర వాహానాన్ని బుధవారం ఐడిఓసి ఆవరణలో జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు దాటినప్పటికీ అక్కడక్కడ బాల్యవివాహాలు జరుగుతుండడం బాధాకరమన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని గట్టు, కేటీ దొడ్డి మండలాల్లోని కొన్ని గ్రామాల్లో బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వీటిని నిర్మూలించేందుకు ప్రజలందరూ సామాజిక బాధ్యతతో ముందు కెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలకు సన్నాహాలు చేస్తుంటే ముందుగానే తెలుసుకొని ఆపివేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. అమ్మాయిలకు 18 ఏళ్లలోపే పెళ్లి చేయడం వలన వారి చదువు మధ్యలోనే ఆగిపోతుందని, ఆరోగ్యపరంగానూ ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. చిన్న వయసులోనే గర్భం దాల్చడం వలన తల్లితోపాటు శిశువు ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని ఫలితంగా రెండు, మూడు తరాలు వివిధ సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహాల్లో పాలుపంచు కునే వారందరికీ చట్టపరంగా వివిధ శిక్షలు వేయడం జరుగుతుందని ప్రజలకు పూర్తిస్థాయిలో అర్థమయ్యేలా అవగాహన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిం చాలన్నారు. పౌరులందరూ బాల్యవివాహాల నిర్మూలనను సామాజిక బాధ్యతగా భావించి ప్రభుత్వానికి సహకరించాలని పేర్కొన్నారు. 2030వ సంవత్సరం నాటికి దేశంలో



బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం,బాల్య వివాహ ముక్త్ భారత్ ఈ రథయాత్ర ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ సందేశం ప్రతి మండలానికి,గ్రామానికి, ప్రతి ఒక్క ఇంటికి చేరేలా సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం బాల్యవివాహాల నిర్మూలనపై ముద్రించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి విడుదల చేశారు. బాల్య వివాహాలు లేని భారతదేశము నినాదంతో రూపొందించిన సిగ్నేచర్ క్యాంపెయిన్ బోర్డుపై కలెక్టర్ తో పాటు పలువురు అధికారులు తమ సంతకాలు చేశారు. అలాగే బాల్య వివాహాల నిర్మూలన ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శంకర్, డిడబ్ల్యూఓ సునంద, డీఈవో విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత, డీసీపీఓ నరసింహ, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, జస్ట్ రైట్స్ సమన్వయకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కులం పేరుతో మహిళను దూషించిన ఘటనలో నిందితుల రిమాండ్

**- మెదక్ డియస్పి డి.ప్రసన్నకుమార్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 18 ఫిబ్రవరి

కులం పేరుతో మహిళను దూషించిన ఘటనలో నిందితుల రిమాండ్ చేసినట్టు మెదక్ డియస్పి డి. ప్రసన్న కుమార్ తెలిపారు. మెదక్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా రాజకీయ మద్దతు విషయంలో ఏర్పడిన వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కులం పేరుతో మహిళను దూషించడమే కాకుండా, ఎమ్మెల్యే వాహనంపై రాళ్లతో దాడి చేసి చంపాలనే ప్రయత్నం చెసిన ఘటనకు సంబంధించి నిందితులను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు మెదక్ డియస్పి డి. ప్రసన్నకుమార్ తెలిపారు. మెదక్ డియస్పి డి. ప్రసన్నకుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం కాంగ్రెస్ పార్టీ మహిళ కార్యకర్త మున్సిపల్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో 15వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి భర్త మల్లికార్జున్ గౌడ్ మరియు అతని అనుచరులు ఆమెను బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. అయితే ఆమె ఇందుకు నిరాకరించడంతో, 09-02-2026 తేదీ రాత్రి సుమారు 10 గంటల సమయంలో మల్లిఖర్జున్ గౌడ్ ఆమెను కులం పేరుతో దూషిస్తూ బూతు మాటలు మాట్లాడినట్లు ఫిర్యాదు అందినట్లు తెలిపారు. ఈ ఘటన విషయమై బాధితురాలు స్థానిక ఎమ్మెల్యే గారికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీని పై స్పందించిన ఎమ్మెల్యే గారు ఆమెను పరామర్శించేందుకు బయలు దేరిన సమయంలో, పిట్లం బేస్ చెరువు కట్ట వద్ద బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు మల్లిఖర్జున్ గౌడ్, జీవన్ రావు, వేణు, హబీబ్, మల్లేష్ తదితరులు కలిపి మొత్తం 23 మంది కలిసి ఎమ్మెల్యే గారి వాహనంపై రాళ్లతో దాడి చేసి చంపాలనే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో వాహనానికి నష్టం వాటిల్లడంతో పాటు ఎమ్మెల్యే గారికి మరియు ఆయన అనుచరులకు గాయాలు అయినట్లు పేర్కొన్నారు. దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఓ మహిళపై మల్లికార్జున్ గౌడ్ ఛాతిపై చేయి వేసి తోసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గోదాల అఖిలను కులం పేరుతో దూషించిన ఘటనపై సంబంధిత సెక్షన్లతో పాటు ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు డియస్పి గారు తెలిపారు. ఈ కేసులో కొందరు



నిందితులు పరారీలో ఉన్నారని, వారిని త్వరలోనే అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలిస్తామని ఆయన స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

# చండూరులో మొదటి సమావేశం నిర్వహించిన చైర్మన్ కోడి శ్రీనివాసులు



చండూరు తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 18

మున్సిపల్ కౌన్సిల్ మొదటి సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో భాగంగా ప్రస్తుతం కొనసాగుతున్న పనులు మరియు పెండింగ్‌లో ఉన్న పనులపై విస్తృతంగా చర్చించారు. అలాగే రూ. 15 కోట్ల ప్రాజెక్ట్‌లో భాగంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి సమగ్రంగా సమీక్షించారు. ప్రజలకు అత్యంత ముఖ్యమైన ప్రాజెక్టులను త్వరితగతిన ప్రారంభించే విధంగా కార్యాచరణ చేపట్టాలని కౌన్సిల్ నిర్ణయించింది. అదేవిధంగా, పట్టణంలో పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సభ్యులు ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు. ఇట్టి కార్యక్రములో చైర్మన్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కమీషనర్ ఎల్. మల్లేశం, కౌన్సిలర్లు తెలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, భుషిపాక వాసు, సామ సుజాత యాదవ రెడ్డి, జెల్ల ధనమ్మ శ్రీనివాసులు, కొండ్రెడ్డి మధు, కోడి సుష్మ వెంకన్న, కలిమికొండ పారిజాత, జనార్ధన్,,కటకం రమేష్, వార్డ్ ఆఫీసర్ సాయి రామ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రంజాన్ భట్టి నిర్వాహకులతో కమిషనర్ ఎం.ఎం.సి సమావేశం

**- పాల్గొన్న జడ్సిలు, అదనపు కమిషనర్ (పారిశుద్ధ్యం), వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ మరియు డీసీలు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 18 తెలంగాణ పత్రిక

కమిషనర్, ఎం.ఎం.సి,టి. వినయ్ క్రిష్ణారెడ్డి రెడ్డి, ఐ.ఏ.ఎస్ మల్కాజిగిరి నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని రంజాన్ హలీం భట్టి నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు ఎట్టి పరిస్థితుల్లో హలీం తయారీ భట్టిని పైన అంతస్తుల్లో కాకుండా గ్రౌండ్ ఫ్లోర్ లో మాత్రమే ఉండాలని ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు తయారీ సమయంలో శుభ్రతను భద్రతను పాటించాలని తెలిపారు హలీమ్ భట్టి ఉష్ణోగ్రత వలన ఎలాంటి ప్రమాదాలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ప్రభుత్వ ఆమోదం పొందిన స్లాటర్ హౌస్ ల నుండి మాత్రమే మాంసం కొనుగోలు చేయాలని ఆదేశించారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా ఒక వ్యక్తిని ఉంచాలని ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని ఆదేశించారు ఈ సమావేశాన్ని ఉప్పల్ సర్కిల్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు ఈ సమావేశంలో జోనల్ కమిషనర్లు అదనపు కమిషనర్ (పారిశుధ్యం), డిప్యూటీ డైరెక్టర్ (వెటర్నరీ), డిప్యూటీ కమిషనర్లు హలీం బట్టి నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ మంగపేట మండల కుడుములు



మంగపేట,ఫిబ్రవరి,18(తెలంగాణ పత్రిక)

మంగపేట మండలం బాలన్నగూడెం గ్రామనీకి చెందిన తోలెం రాములు ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 4 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, తోట రమేష్. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, జిల్లా నాయకులు, కొమరం రాంమూర్తి, బాలన్నగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు పొదేం రాం బాబు, తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు యాగ్గడి అర్జున్, బాలన్న గూడెం గ్రామ బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు యాలం జగన్, సాంబయ్య, చలమయ్య, కల్తీ శ్రీను, పొదేం భూషణం , నవీన్, ముత్తయ్య, స్వామి మండల సోషల్ ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 18:

రంజాన్ పవిత్ర మాసాన్ని దృష్టిలో ఉంచుకొని మసీదులు, ఈద్గాల వద్ద అన్ని రకాల మౌళిక వసతులు సమగ్రంగా కల్పించాలని కెపి. వివేకానంద్, బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. బుధవారం కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయంలో బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అధ్యక్షతన రంజాన్ పవిత్ర మాస ఉపవాస దీక్షల ఏర్పాట్లపై అధికారులు, మత పెద్దలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసం శాంతి, సహనం, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా, ప్రశాంతంగా పండుగను జరుపుకునేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మసీదుల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సదుపాయం, వీధి దీపాల ఏర్పాటు, రహదారి శుభ్రత, చెత్త తరలింపు, వీధి కుక్కల బెడద వంటి సమస్యలను వెంటనే పరిష్కరించి ఉపవాస దీక్షలు చేసే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. అనంతరం మసీదుల వద్ద నెలకొన్న సమస్యలు, అవసరమైన ఏర్పాట్లపై మసీదు కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు శంకర్ సింగ్, శ్రీపాద రావు, లావణ్య, సాబేర్ అలీ, క్రిష్ణా రెడ్డి, ఎమ్మార్వోలు అశోక్, రాజేశ్వర్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, వాటర్ వర్క్స్ డీజీఎం రవి నాయక్, వికాస్, విద్యుత్ శాఖ ఏడీఈ శ్రీకాంత్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మసీదు కమిటీ సభ్యులు, మత పెద్దలు పాల్గొన్నారు.

## 16 వ వార్డు ప్రతి ఇంటి గడపగడపకు స్వీట్ల పంపిణీ.

- నాపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు రుణపడి ఉంటాను
- విజయానికి సహకరించిన వార్డు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు
- 16వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ ఖాజా ఎజాసుద్దీన్



కోదాడ : ఫిబ్రవరి 18 ( తెలంగాణ పత్రిక)

కోదాడ మున్సిపల్ పరిధిలోని స్థానిక 16వ వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్ గా నాపై నమ్మకంతో గెలిపించినందుకు వార్డు ప్రజలందరికీ రుణపడి ఉంటానని 16 వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ ఖాజా ఎజాసుద్దీన్ అన్నారు. బుధవారం 16వ వార్డు లో ప్రతి ఇంటి గడపగడపకు మిఠాయిలను విజయానికి సహకరించిన వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. 16వ వార్డులో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించి తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మా రెడ్డిల పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున ప్రత్యేక నిధులు తీసుకువచ్చి వార్డును అభివృద్ధి చేసి అభివృద్ధిలో 16 అవార్డు ఆదర్శంగా నిలిచేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డు ప్రజలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శంకర్ రెడ్డి సస్పెన్షన్



సంగారెడ్డి ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ ఓడిపోవడానికి పనిచేసిన కారణంగా పార్టీ నుండీ సస్పెండ్ చేయడం జరిగింది. గతంలో ఎమ్మెల్యే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్నడానీ సస్పెండ్ చేసినప్పటికీ తాను అధిష్టానం దెగ్గరకు వెళ్లి క్షమాపణలు కోరుతూ ఆయన సస్పెన్షన్ ఎత్తి వేయించుకోవడం జరిగింది కానీ తన అన్న కొడుకు12 వ వార్డ్ లో బిఆర్ఎస్ పార్టీ టికెట్ పై పోటీ చేసిన సందర్భంలో బిఆర్ఎస్ పార్టీ కి అనుకూలంగా పని చేసి పోతిరెడ్డిపల్లి లోని మూడు వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమి కి కారణమైనందున కాంగ్రెస్ పార్టీకి నష్టం చేసే దిశగా పని చేసినందున కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చెయ్యడం జరుగుతుంది. సంగారెడ్డి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎం జార్జి తెలియజేశారు.

# భిక్కనూరులో "పరిశ్రమల" ఇష్టారాజ్యం

- నిబంధనలు గాలికి.. జనాల ప్రాణాలు ఫణంగా!
- గ్రామపంచాయతీ అనుమతులు లేవు!
- పరిశ్రమల పై పాలకవర్గం మౌనం ఎందుకు?
- ప్రజా సమస్యలు పాలకవర్గానికి పట్టవా?

భిక్కనూరు ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)




భిక్కనూరు మండలం ప్రస్తుతం పారిశ్రామిక కాలుష్య కోరల్లో చిక్కుకుంటోంది, నిబంధనలకు పాతర వేస్తూ అనుమతులు పూర్తిగా లేకున్నా యధేచ్ఛగా వెలుస్తున్న పరిశ్రమలతో స్థానిక ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు, ముఖ్యంగా ఎం,ఎస్,ఎన్ ఫార్మా చుట్టూ వెలుస్తున్న పరిశ్రమల తీరు ఇప్పుడు అనేక అనుమానాలకు తావిస్తోంది.

**అనుమతులు పూర్తి స్థాయిలో లేవు.. నిర్మాణాలు మాత్రం ఆగవు!**

ప్రస్తుతం మండలంలో చర్చనీయాంశంగా మారిన అంశం జెన్ జేడ్ పరిశ్రమ. కనీస గ్రామపంచాయతీ అనుమతులు కూడా పూర్తిస్థాయిలో లభించకముందే ఈ పరిశ్రమ నిర్మాణ పనులు చేపట్టడం గమనార్హం,అసలు పర్యావరణ అనుమతులు ఉన్నాయా? పంచాయితీ అనుమతులు పొందారా? అన్న ప్రశ్నలకు సమాధానం ఇచ్చే నాథుడే లేడు. మరోవైపు వేద గ్రానైట్స్ పేరుతో వెలుస్తున్న మరో పరిశ్రమపై కూడా స్థానికులు మండిపడుతున్నారు.ఈ పరిశ్రమల వెనుక ఉన్న మూలాలు ఒక్కటేనా అనే సందేహాలు బలంగా వినిపిస్తున్నాయి.పేరు ఏదైనా, యజమానులు ఎవరైనా.. అంతిమంగా జరిగేది మాత్రం ప్రకృతి విధ్వంసమేనని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు.

**పట్టించుకోని పాలకవర్గం.. ప్రజల ప్రాణాలతో చెలగాటం**

పరిశ్రమల నుంచి వెలువడే రసాయన వ్యర్థాలు,ధూళి వల్ల వ్యవసాయ భూములు పనికిరాకుండా పోతుంటే, భూగర్భ జలాలు విషతుల్యంగా మారుతున్నాయి. "పరిశ్రమల వరదలో భిక్కనూరు మండలం కొట్టుకుపోతుంటే పాలకవర్గాలు ఎందుకు మౌనంగా ఉంటున్నాయో అర్థం కాని పరిస్థితి ?" అని స్థానిక ప్రజలు నిలదీస్తున్నారు. "అధికారులకు, నాయకులకు కాసుల కక్కుర్తి ఉందేమో కానీ, మాకు మాత్రం ప్రాణభయం పట్టుకుంది. నిబంధనలు పాటించని పరిశ్రమలపై చర్యలు తీసుకోకపోతే మా ఊర్లను ఖాళీ చేయాల్సిందేనా?" అని ప్రజలు వాపోతున్నారు. జెన్ జేడ్ పరిశ్రమకు నిర్మాణ అనుమతులు ఇచ్చింది ఎవరు? అసలు ఈ పరిశ్రమకు పూర్తిస్థాయిలో అనుమతులు ఉన్నాయా లేవో అధికారులు త్వరితగతిన ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఎం,ఎస్,ఎన్ చుట్టూ వెలుస్తున్న పరిశ్రమలన్నీ దాని అనుబంధ సంస్థలేనా? కాలుష్య నియంత్రణ మండలి నిద్రపోతోందా? పరిశ్రమల ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదని, కానీ నిబంధనలు పాటించకుండా, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి నిర్వహించే పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని భిక్కనూరు మండల వాసులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని యువకులు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# బ్యాంకింగ్ సేవలు పట్టణ ప్రజలకు అందించేందుకు విజ్మోని బ్రాంచ్ ప్రారంభం

- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

కోదాడ: ఫిబ్రవరి 18(తెలంగాణ పత్రిక)




వైవిధ్యభరిత ఆర్థిక సేవల సంస్థ విజ్మోని (గతంలో యూనిమోని) పట్టణంలోని రంగా థియేటర్ సమీపంలో ని చంద్ర మౌలి కాంప్లెక్స్‌లో 325వ బ్రాంచ్ ని పట్టణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందించేందుకు నూతనంగా బుధవారం బ్రాంచ్ ప్రారంభించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బుధవారం ఆంధ్ర తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ & జోనల్ హెడ్ టి. శ్రీనివాస రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో 32వ శాఖ కావడం అభినందనీయమని తెలిపారు. కోదాడ అభివృద్ధికి రైతులు, చిన్న వ్యాపారులు కీలకమని, వారికి సులభమైన రుణ సదుపాయాలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు అందించడమే లక్ష్యమని తెలిపారు.బంగారు రుణాలు, విదేశీ మారకం, విదేశాలకు డబ్బు పంపిణీ, మల్టీ కరెన్సీ ట్రావెల్ కార్డులు, డిజిటల్ చెల్లింపులు, బీమా తదితర సేవలను అందిస్తోంది. దేశవ్యాప్తంగా 300కు పైగా శాఖలతో సంస్థ వినియోగదారులకు విశ్వసనీయ ఆర్థిక పరిష్కారాలు కోసం కృషి చేస్తుందన్నారు.సంస్థ సి ఎస్ ఆర్ కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాల ఎంపీపీ ఎస్ జి. ఆజాద్ నగర్‌కు ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రీజినల్ హెడ్ కె. వెంకట సుబ్బయ్య, బ్రాంచ్ హెడ్ వీరేందర్ జాటోత్, సిబ్బంది, విశిష్ట అతిథులు మరియు వినియోగదారులు పాల్గొన్నారు.

# భిక్కనూరు చుట్టూ పారిశ్రామిక "ఊడలు"

- మర్రిచెట్టులా విస్తరిస్తున్న కాలుష్య వలయం!

భిక్కనూరు ఫిబ్రవరి 18 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )



శాంతియుతమైన భిక్కనూరు మండల పరిసరాలు ఇప్పుడు పారిశ్రామిక రసాయనాల వాసనతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. ఒకప్పుడు పచ్చని పొలాలతో కళకళలాడిన ఈ ప్రాంతం, ఇప్పుడు కాలుష్య కారక పరిశ్రమలకు అడ్డాగా మారుతోంది. ఒక పరిశ్రమను చూసి మరో పరిశ్రమ.. ఇలా మర్రిచెట్టు తన ఊడలను విస్తరించినట్లుగా భిక్కనూరు చుట్టూ పరిశ్రమల జాలం అల్లుకుపోతోంది.

**జెన్ యాడ్సార్షన్స్ : ఎమ్మెస్ ఎన్ కోసమేనా ఈ ఏర్పాటు?**

తాజాగా వెలుస్తున్న జెన్ యాడ్సార్షన్స్ పరిశ్రమపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది కేవలం స్వతంత్ర సంస్థ మాత్రమేనా లేక ఎమ్మెస్ ఎన్ ఫార్మా కంపెనీకి అనుబంధంగా పని చేయబోతుందా అన్న చర్చ జోరుగా సాగుతోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం, ఈ కంపెనీ ఫార్మా రంగంలో రసాయనాలను శుద్ధి చేయడానికి వాడే అత్యాధునిక యంత్రాలను తయారు చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెస్ ఎన్ వంటి దిగ్గజ ఫార్మా కంపెనీకి రసాయన వ్యర్థాల నిర్వహణ, శుద్ధి ప్రక్రియ అత్యంత కీలకం. అందుకే, తలమండ్ల వంటి ప్రాంతాల నుంచి వ్యూహాత్మకంగా ఈ పరిశ్రమను భిక్కనూరు పొలిమేరల్లోకి తీసుకువచ్చారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తమకు అవసరమైన యంత్ర పరికరాలు చెంతనే ఉంటే రవాణా ఖర్చు తగ్గడమే కాకుండా, అంతర్గత లావాదేవీలు సులభం అవుతాయన్నదే ఈ 'తరలింపు' వెనుక ఉన్న అసలు కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.

**భిక్కనూరు అంటే అంత 'చులకన' ఎందుకు?**

వేరే మండలాల్లో ఒక పరిశ్రమ పెట్టాలంటే పర్యావరణ అనుమతులు, స్థానిక అభ్యంతరాలు, ప్రభుత్వ నిబంధనల చుట్టూ నెలల తరబడి తిరగాల్సి వస్తుంది. కానీ, భిక్కనూరు గ్రామ పంచాయతీ పరిధిలోకి వచ్చేసరికి పరిస్థితి తలకిందులుగా మారుతోంది. ఇక్కడ పరిశ్రమలకు సంబంధించి సులువైన అనుమతులు దొరకడమే ముఖ్య కారణంగా కనిపిస్తుంది. ఇక్కడ అనుమతుల ప్రక్రియ చాలా 'తేలికగా' సాగిపోతుండటం వెనుక ఉన్న మర్మమేమిటి? పాలకవర్గం ఉదాసీనత వైఖరి ఇటువంటి పరిస్థితికి కారణమని తెలియ వస్తుంది నిబంధనలను కఠినంగా అమలు చేయాల్సిన పాలకవర్గం, పరిశ్రమల యాజమాన్యాల ముందు మోకరిల్లుతోందా అనే అనుమానాలు ప్రజల్లో బలంగా పాతుకుపోయాయి. ప్రాణాల కంటే కాసులే ముఖ్యం అన్న రీతిలో పాలకవర్గాలు మౌనంగా ఉండడం చాలా అనుమానాలకు తావిస్తోంది ఇతర ప్రాంతాల్లో తిరస్కరణకు గురైన పరిశ్రమలు కూడా భిక్కనూరు వైపు చూస్తున్నాయంటే, ఇక్కడ వ్యవస్థ ఎంత లొసుగులతో ఉందో అర్థం చేసుకోవచ్చు.

**భిక్కనూరును మింగేస్తున్న 'పరిశ్రమల వరద'**

ఒకప్పుడు కేవలం వ్యవసాయ ఆధారిత గ్రామమైన భిక్కనూరు, ఇప్పుడు రసాయన యంత్రాల తయారీకి కేంద్రంగా మారుతోంది. ఎమ్మెస్ ఎన్ చుట్టూ అనుబంధ సంస్థలు చేరడం వల్ల భవిష్యత్తులో ఈ ప్రాంతం ఒక "డెడ్ జోన్" (నివాసయోగ్యం కాని ప్రాంతం) గా మారే ప్రమాదం ఉందని పర్యావరణ వేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "మా ఊరి భూములు, గాలి, నీరు కలుషితం అవుతుంటే పాలకవర్గం ఎందుకు మౌనంగా ఉంది? అనుమతులు ఇవ్వడంలో చూపిస్తున్న ఉత్సాహం, ప్రజల ప్రాణాలను కాపాడటంలో ఎందుకు చూపడం లేదు?" అని స్థానికుడు వాపోయాడు. ఒక్కొక్కటిగా విస్తరిస్తున్న ఈ పారిశ్రామిక ఊడలు భిక్కనూరు అస్తిత్వాన్నే కబళించకముందే ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలి.

## శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి & శ్రీ కాళికా దేవి అమ్మవారిని దర్శించుకున్న అయిజ మున్సిపాలిటీ పాలకవర్గం

- కుర్వ సంఘం ఆధ్వర్యంలో చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు సన్మానం

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి(తెలంగాణ పత్రిక)18/02/26



జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం, అయిజ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి శ్రీ కాళికా దేవి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న అయిజ మున్సిపాలిటీ పాలకవర్గం.అనంతరం, శ్రీ శ్రీ శ్రీ బీరప్ప దేవస్థానంలో కుర్వ సంఘం ఆధ్వర్యంలో చైర్మన్ సి.ఎం. సురేష్ , వైస్ చైర్మన్ మాల నర్సింహులు , మిగతా వార్డు కౌన్సిలర్లకు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో బీరప్ప గుడి కమిటీ సభ్యులు, కుర్వ సంఘం సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొడవటంచలక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలు విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలి!

**– భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 తెలంగాణ పత్రిక:



లక్ష్మీ నరసింహ స్వామి జాతర బ్రహ్మోత్సవాలు, విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం రేగొండ మండలం కొడవటంచలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ తో కలిసి ఏర్పాట్లు పై పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 18 నుండి 21 వరకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠ అలాగే ఈనెల 26 నుండి మార్చి 5 వ తేదీ వరకు జాతర బ్రహ్మోత్సవాలు నిర్వహణ జరుగుతుందని తెలిపారు. జాతర, బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 21వ తేదీన త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారితో పాటు శాసన సభ స్పీకర్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే లు ఇతర వీఐపీ లు స్వామి వారి దర్శనార్థం కొడవటంచ రానున్నారని అన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది సుమారు 12 కోట్ల రూపాయలతో కొడవటంచ ఆలయం పునర్నిర్మాణం చేపట్టడం జరిగిందని కాబట్టి భక్తుల సౌకర్యార్థం త్రాగు నీరు, మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్ సరఫరా, అందించాలని తెలిపారు.తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటు తో పాటు చుట్టుపక్కల జిల్లాల నుండి ఆర్టీసీ బస్సు సర్వీసులు నడపాలని సూచించారు. ఆలయ ఆవరణలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ సైతం అందుబాటులోఉంచాలనిసూచించారు. అగ్ని మాపక శాఖ ద్వారా అగ్నిమాపక వాహనాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొడవటంచను కలుపుకొని ఉన్న ప్రధాన రహదారులకు ఇరువైపుల పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలు తొలగించాలని సూచించారు. వీఐపీలు, ఇతర ప్రైవేట్ వాహనాల పార్కింగ్ కోసం పార్కింగ్ స్థలాలను గుర్తించి సూచిక బోర్డు లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన తెలిపారు. లిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ" మాట్లాడుతూకొడవటంచ ఆలయం పునర్నిర్మాణం విగ్రహ పునః ప్రతిష్ఠ, జాతర బ్రహ్మోత్సవాలు సందర్భంగా అధికారులు అంకిత భావంతో విధులు నిర్వహించాలని తెలిపారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి జాతరను విజయవంతం చేయాలని స్పష్టంచేశారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు విధులు నిర్వహణకు అందుబాటులో ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఎస్పీ సంకీర్త్ " మాట్లాడుతూ జాతర బ్రహ్మోత్సవాలు , పునః ప్రతిష్ఠ కార్యక్రమాలకు పటిష్ఠ బందోబస్త్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వీఐపీల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేస్తామని జాతర కు వచ్చే భక్తులకు ఇబ్బంధులు తలెత్తకుండా పోలీసు శాఖ తరుపున అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. అనంతరం మేళ తాళాలతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ పునర్నిర్మాణం జరిపిన ఆలయం వద్ద గుమ్మడికాయ కొట్టి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భాగ్యరెడ్డి వర్మ వర్ధంతి వేడుకలు

తెలంగాణ పత్రిక కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 18:





ప్రముఖ సంఘసంస్కర్త మాదరి భాగ్యరెడ్డి వర్మ 87వ వర్ధంతిని గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం (ఏఐఏవైయస్) ఆధ్వర్యంలో మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీసీ వికాససమితి అధ్యక్షులు భాశెట్టి నర్సింగ్ రావు హాజరై భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణిచివేత, అన్యాయం, సామాజిక అసమానతలు, వివక్షతకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడిన సామాజిక విప్లవకారుడు భాగ్యరెడ్డి వర్మ అని అన్నారు. హైదరాబాద్ చదర్ఘాట్ ప్రాంతంలో 26 బాలికల పాఠశాలలు ఏర్పాటు చేసి పేద, బడుగు, బలహీన వర్గాలకు విద్యను అందించారని గుర్తు చేశారు. యువత కోసం జగన్ మిత్రమండలి స్థాపించి దళితుల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించారని, దేశవ్యాప్తంగా దళితుల సమస్యలపై చర్చించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరును ప్రతిపాదించే అవకాశం పొందిన గొప్ప నాయకుడిగా భాగ్యరెడ్డి వర్మ నిలిచారని పేర్కొన్నారు. ఆయనను"హైదరాబాద్ అంబేద్కర్"గా ప్రజలు గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ అధ్యక్షులు కర్క నిఖిల్, కాంగ్రెస్ నాయకులు కర్క నర్సయ్య, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం కూకట్‌పల్లి నియోజకవర్గం అధ్యక్షులు కూతడి కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గురజాల రాజు, బీజేపీ నాయకులు శివరాజ్ యాదవ్, హెచ్.ఏ.ఎల్ యూనియన్ నాయకులు వడ్డే నాగార్జున, పోలేపల్లి శ్రీకాంత్, ఐసీడీ కంటైనర్స్ యూనియన్ నాయకులు జగన్, డోలాక్ నర్సింగ్, గురజాల నాగరాజు, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు కర్క మహేష్, పాషా, మూలప్ప తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా వ్యవసాయ భూమిని కబ్జా చేసిన తమ్ముడు పై సీపీకి ఫిర్యాదు చేసిన అన్న

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 18 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన నల్ల సమ్మిరెడ్డి, తన తమ్ముడైన నల్ల కొండల్ రెడ్డి అక్రమంగా తన భూమి లోనికి చొరబడి సాగు భూమిని కబ్జా చేసిన విషయంపై బుధవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. బాధితుడు నల్ల సమ్మిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మా తల్లిదండ్రులు వారసత్వంగా ఇచ్చిన వ్యవసాయ భూమి మొత్తం (5.20)ఐదు ఎకరాలు ఉండగా, అందులో సగం నాకు ఎ 2.20 గుంటలు పట్టా కావలసి ఉండగా, నాకు ఎ 1.20 భూమి మాత్రమే పట్టా ఉంది. ఇంకా నాకు రావాల్సిన ఎకరం భూమిని మా తమ్ముడు కొండల్ రెడ్డి నాకు తెలియకుండా అమ్ముకోవడం జరిగిందని,అలాగే మేము ఉంటున్న ఇల్లును నాకు తెలియకుండా పట్టా చేయించు కున్నాడు. నా వాటకు రావలసిన ఎ 2-20 గుంటలలో కొన్ని సంవత్సరాలుగా సాగు చేస్తున్నానని, ఇట్టి భూమి విషయంలో కొన్ని సంవత్సరాలుగా గొడవలు జరుగుతుండగా, నన్ను బెదిరింపులు చేసి, భూమి కబ్జా చేసిన విషయమై, వీణవంక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని, అతనిపై కేసు నమోదు చేసి కస్టడికి తీసుకోవడం జరిగిందని, తిరిగి బెయిల్ పై వచ్చిన తర్వాత నన్ను, నా కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేస్తూ, భూమి లోకి వెళ్లకుండా అడ్డుకొని, నన్ను మానసికంగా వేధిస్తున్నాడని, ఇట్టి విషయం పై పోలీసులు నాకు సహరించడం లేదని, న్యాయం కోసం కరీంనగర్




సిపి కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.

# గజ్జి నాగభూషణ్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

మాడుగుల పల్లి/నల్గొండ/ఫిబ్రవరి 18:(తెలంగాణ పత్రిక):-



మాడ్గులపల్లి మండలం చిరుమర్తి గ్రామంలోని యుపిఎస్ స్కూల్లో గజ్జి నాగభూషణం జ్ఞాపకార్థం గజ్జి నాగభూషణం ట్రస్ట్ ద్వారా గత 15 సంవత్సరాలు గా ఉత్తమ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తూయున్నారు. పోయిన సంవత్సరం 2024 -25 ఈ సంవత్సరం 2025 -26 సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు నాలుగు ఐదు ఆరు తరగతుల విద్యార్థులకు మొదటి ప్రతిభా పురస్కారంగా 1400రూపాయలు, ద్వితీయ ప్రతిభా పురస్కారం గా 1200 రూపాయల చొప్పున మొత్తం 15 వేల ఆరు వందల రూపాయలు ఇద్దరు దివ్యాంగుల విద్యార్థులకు 1000 చొప్పున 2000 రూపాయలు అందజేశారు, అదేవిధంగా దివ్యాంగురాలైన ఆశ్ర వైద్య ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలు, మరో దివ్యాంగుడైన సంపత్ కు ట్రై సైకిల్ కొనియ్యటానికి, శివాలయ ఆలయ కమిటీ అధ్యక్షుడు మరియు సోమేశ్వర ధార్మిక పరిషత్ అధ్యక్షులు అయిన గజ్జి మధుసూదన్ అమృతవల్లి దంపతులు ముందుకు వచ్చారు అదేవిధంగా గజ్జి నాగభూషణం కూతురైన కామిశెట్టి సరళ, విద్యార్థులకు యోగా చేయడానికి కావలసిన మ్యాట్లు ఇవ్వటానికి అంగీకరించినారు. ఇట్టి కార్యక్రమంలో గజ్జి నాగభూషణం సతీమణి గజ్జి అనసూయ మరియు కామిశెట్టి సరళ, సర్పంచ్ కూరెల్ల నాగమణి వెంకటాచారి, ప్రధానోపాధ్యాయులు మారోజు విజయ, ఉపాధ్యాయులు అచ్చమ్మ, ప్రభాకర్, సతీష్, జానీ బేగం, సైదులు, తదితరులు పాల్గొన్నారు.


# మునిసిపల్ చైర్పర్సన్ ఎర్నేని కుసుమ బాబు కు ప్రముఖుల అభినందనలు.



కోదాడ : ఫిబ్రవరి 18 ( తెలంగాణ పత్రిక)

కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ గా ప్రమాణస్వీకారం చేసిన ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబును బుధవారం కోదాడ పట్టణ ప్రముఖులు అదేవిధంగా 34 వార్డు కౌన్సిలర్ గంధం బాలేంద్ర పాండు బుధవారం శాలువా బొకేలతో ఘనంగా అభినందించారు.ఈ సందర్భంగా పలువురు. నాయకులు మాట్లాడు తూ అపార రాజకీయ అనుభవం ఉన్న ఎర్నేని మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎంపిక కావడం ఎంతో అభినందనీయం అన్నారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చైర్పర్సన్ పదవికి వన్నె తేవాలన్నారు. ఈ సందర్భంగా కుసుమ వెంకటరత్నం బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆశీస్సులతో చైర్మన్ పదవి వరించిందన్నారు.వారి సహాయ సహకారాలతో కోదాడ మున్సిపాలిటీ నీ అభివృద్ధి చేస్థామన్నారు. ఈ కార్యక్రమంలో 34 వార్డు కౌన్సిలర్ గంధం బాలేంద్ర పాండు ,కుడుముల వంశీ ,ఏర్పుల తిరూష్, కారుమంచి శీను ,ఏర్పుల శ్రావణ్ ,కుడుముల శ్రీను, కాంపాటి శివాజీ, అమరబోయిన శ్రీకాంత్, ప్రశాంత్ ,కర్ల పిచ్చయ్య, కుర్రి నాగరాజు పల్లపు శ్రీను ,గుండె పొంగు వెంకటేశ్వర్లు కార్యకర్తలు పార్టీ అభిమానులు దితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ ను రాంపూర్ సర్పంచ్ పల్లేని సాగరిక జీవన్ శాలువాతో సన్మానం!



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి18 తెలంగాణ పత్రిక:

భూపాలపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన శ్రీ అంబాల శ్రీనివాస్ ని రాంపూర్ సర్పంచ్ పల్లెని సాగరిక జీవన్ మరియు గొల్లబుద్ధరం తండా మాజీ సర్పంచ్ గుగులోత్ మనుసింగ్ మర్యాద పూర్వకంగా కలిసి బోకే ఇచ్చి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం



పోతంగల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 18.

బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో పోతంగల్ మండలం లోని కల్లూరు గ్రామంలో బిర్కూర్ లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో 86 మందికి కంటి పరీక్షలు చేయగా మోతి బిందు ఉన్నట్లుగా 18 మందిని నిర్ధారణ చేయడం జరిగింది. మోతి బిందు గుర్తించిన పేషెంట్లకు బోధన్ రాకాసిపేట్ లోని లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆసుపత్రికి పంపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెన్నూరి రామ్ రెడ్డి కంటి వైద్య సహాయకులు అజయ్ బీర్కూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితలే రమేష్ ,లయన్స్ క్లబ్ సభ్యులు. బస్వంత్ పటేల్ ,కిరణ్ ,సుధాకర్ రెడ్డి,బోధన్ లయన్స్ క్యాంప్ ఇంచార్జీ హన్మంతు రావ్ పటేల్ గ్రామ నాయకుడు ఓలే లింగప్ప పటేల్ ,ఉపసర్పంచ్ గ్రామ ప్రజలు యువకులు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగ తగిలి గీత కార్మికుడు మృతి

సంగారెడ్డి ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..



సంగారెడ్డి జిల్లా కంది మండలం లోని బ్యాతోల్ గ్రామంలో కల్లు గీసేందుకు వెల్లిన భోగిని సురేందర్ (42) అనే గీత కార్మికుడు విద్యుత్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. రెండు నెలలుగా వేలాడుతున్న తీగల గురించి అధికారులకు చెప్పిన పట్టించుకోలేదని, వారి నిర్లక్ష్యం వల్లే ఈ ఘోరం జరిగిందని కుటుంబకులు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుము కున్నాయి. తప్పకుండా విద్యుత్ తీగలు సవరించకపోవడం వల్లనే ఇలాంటి భూతకాలు జరుగుతున్నాయి అని గ్రామ ప్రజలు అందరూ తెలిపారు. మృతుడి కారణానికి విద్యుత్ అధికారులే కారణమని నిర్లక్ష్యం వల్ల మరణించడం జరిగిందని ఊరందరూ తెలియజేశారు.

## ఆరుర్‌లో గ్రూప్-1 అధికారుల విస్తృత పర్యటన



సదాశివపేట, ఫిబ్రవరి 18, (తెలంగాణ పత్రిక)

ఇందిరమ్మ ఇండ్లు, గ్రామాభివృద్ధి పనులపై క్షేత్రస్థాయి పరిశీలన ఆరుర్ గ్రామ పంచాయతీ పరిధిలో గ్రూప్1 అధికారులు మంగళవారం, బుధవారం రెండు రోజులపాటు విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో ఆర్డీవో స్థాయి అధికారి వెంకటేష్ ప్రసాద్, మున్సిపల్ అధికారి ఫణి గోపాల్, డీఎస్పీలు నరేష్ కుమార్, యశశ్విని, కవిత తదితరులు పాల్గొన్నారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు గ్రామంలో అమలవుతున్న ప్రభుత్వ పథకాల పై సమగ్రంగా ఆరాతీశారు. గ్రామంలోని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, తాగునీటి సరఫరా, మురుగు కాల్వలు, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలపై అధికారులు పరిశీలన చేపట్టారు. అలాగే కూలీలతో ముఖాముఖి చర్చలు జరిపి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలను సందర్శించి, నిర్వహణ తీరుపై సూచనలు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరుతున్నాయా అనే అంశం పై అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## కోటగిరిలో మహిళ అదృశ్యం



కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 18.

కోటగిరి మండల కేంద్రంలోని కాసుల మౌనిక భర్త ప్రశాంత్ వయసు 29 సంవత్సరాలు మున్నూరు కాపు( గృహిణి) ఆమె ఫిబ్రవరి నెల 17వ తేదీన డ్వాక్రా గ్రూప్ లోను డబ్బులు తీసుకొస్తానని ఇంటి నుంచి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదని ఆమె కుటుంబ సభ్యులు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని కోటగిరి ఎస్సై సునీల్ తెలిపారు.

## శివపార్వతుల కళ్యాణం పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట ఫిబ్రవరి.18 (తెలంగాణ పత్రిక)

చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని సోమేశ్వర దేవాలయం 55 వార్షికోత్సవంలో భాగంగా. గత నాలుగు రోజులుగా బ్రహ్మోత్సవాలు జరిగాయి బుధవారం పార్వతి పరమేశ్వర కళ్యాణం వైభవంగా వేద పండితులైన శివప్రసాద్, సంతోష్ పంతులు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్. స్థానిక సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్ దంపతులు, రాజేశ్వర్ దంపతులు కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, కుమార్ గౌడ్ లక్ష్మారెడ్డి, తోపాటు భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏడుపాయల హుండీ ఆదాయం ఆదాయం

- రూ.39లక్షల 87 వేలు

పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి18:( తెలంగాణ పత్రిక):



తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన శ్రీఏడు పాయల వన దుర్గా మాత మహాశివరాత్రి ఆలయ హుండిని బుధవారం రోజు గోకుల్ షెడ్‌లో లెక్కించినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి వీరేశం, దేవాదాయ శాఖ స్పెషల్ ఆఫీసర్, సహాయ కమిషనర్ చంద్రశేఖర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీవెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించగా 29 రోజులకు గాను హుండీ ఆదాయం రూ.39 లక్షల 87 వేల 178 రూపాయలు వచ్చిందనీ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,పల్లె సాయిబాబా, బ్రాహ్మ చారి, నరేష్, మహేష్,దీపక్ రెడ్డి,సాయిరెడ్డి, యాదగిరి, బలరాం, తదితరులు పాల్గొన్నారు. లెక్కింపు సందర్భంగా పాపన్నపేట ఎస్ఐ సారా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# యూరియా ఆన్ లైన్ వద్దు చేతికే అందిస్తేనే ముద్దు

- స్మార్ట్ ఫోన్, బుకింగ్, ఓటీపీ, పేరిట ఆగం అవుతున్న అన్నదాతలు
- గ్రోమోర్ ఎరువుల కేంద్రం ఎదుట రైతుల నిరసన

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 18




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం రోజున మన గ్రోమోర్ దుకాణం వద్ద రైతులను నిరసన తెలిపారు వారు మాట్లాడుతూ గతంలో మాదిరిగా పంటలకు ఎరువుల దుకాణం లో నేరుగా యూరియా బస్తాలు అందించాలన్నారు నేరుగా దుకాణం వద్దకు సమయం వున్నప్పుడు వచ్చి ఆటోలో యూరియా తీసుక పోయే పరిస్థితులు ఎటు పోయాయాని అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు ఇచ్చే ఒకటి, రెండు బస్తా ల కొరకు స్మార్ట్ ఫోన్ పట్టుకుని ఓటీపీ వచ్చినాక మండలంలో స్టాక్ వున్నా దుకాణం ను ఎంచుకుని రెండు బస్తాలు బుక్ చేయాల్సిన కష్టాలను రైతులకు దూరం చేయాలన్నారు. బుక్ చేసుకున్న ఐడి నెంబర్ ఆధారంంగా దుకాణమ్ కు పోతే అక్కడ సర్వర్ సమస్యలు, ఆన్లైన్ రాకపోతే పొద్దాంతా అక్కడే ఉండాల్సిన రోజులు వచ్చాయాని రైతులు తెలిపారు ప్రకృతిని నమ్ముకుని ఆరుగాలం కష్టం చేస్తున్న అన్నదాతలకు ఆన్లైన్ కాకుండా ఆఫ్లైన్ పద్ధతి తో యూరియా ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మున్సిపల్ పాలకవర్గం పనిచేయాలి







- సదాశివపేట మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి

సదాశివపేట, ఫిబ్రవరి 18, (తెలంగాణ పత్రిక)

సదాశివపేట మున్సిపల్ చైర్మన్‌గా మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరు ల బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లను ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో మున్సిపల్ పాలక వర్గం ఎల్లప్పుడూ ముందుండాలని సూచించారు. అభివృద్ధి నిధులను సక్రమంగా వినియోగిస్తూ పట్టణాభివృద్ధి కి పాటుపడాలన్నరు. ఈ కార్యక్రమం లో సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ కౌన్సిలర్ పట్లూరి రోజా నాగరాజు, శంకర్ గౌడ్, బిట్ల నికిత ప్రేమ్ కుమార్ కాంగ్రెస్ నాయకులు మునిపల్లి సత్యనారాయణ, తుకారం, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు నుంచి ముఖ్యమంత్రిగా ఎదిగిన రేవంత్ రెడ్డి

- ముఖ్యమంత్రిని ఆదర్శంగా తీసుకొని జర్నలిస్ట్ కుటుంబం నుంచి ఎదిగిన కోదాడ కౌన్సిలర్
- ప్రజా సేవకై 30 వ వార్డ్ కౌన్సిలర్ కారింగుల ఉమా అంజన్ గౌడ్

కోదాడ : ఫిబ్రవరి 18 ( తెలంగాణ పత్రిక )



స్థానిక కోదాడ పట్టణంలో ఉన్న 30 వ వార్డు కౌన్సిలర్ కారింగుల ఉమా అంజన్ గౌడ్ ను కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు శాలువా కప్పి పూలదండలు వేసి ఘనంగా సన్మానించారు. ఒక జర్నలిస్టు స్థాయి నుంచి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన రేవంత్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని, అదే జర్నలిస్టు కుటుంబం నుంచి కారింగుల ఉమా అంజన్ గౌడ్ కౌన్సిలర్ గా ఎదగడం ఎంతో సంతోషించదగ్గ విషయం అని కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పిడమర్తి గాంధీ అన్నారు. నిత్యం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను తీర్చడం కోసం ఈ సమాజంలో జర్నలిస్టు పాత్ర ఎంతో గొప్పదని ఈ నేపథ్యంలో.. ప్రజలకు ఇంకా మరింత సేవ చేయడం కోసం రాజకీయాల్లోకి వెళ్లి తెలంగాణ రాష్ట్రంలోని ఒక కౌన్సిలర్ అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన కారింగుల ఉమా అంజన్ గౌడ్ జర్నలిస్టులు అందరికీ ఎంతో ఆదర్శమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఇళ్ల మంజూరీలో పారదర్శకతగా వ్యవహరిస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అందించటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎల్ వన్ కింద 4800 మంది అర్హులైన ఇళ్ల స్థలాలు ఉన్న పేదలకు రెండు పడకల గదుల ఇల్లు నిర్మించుటకై నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అలాగే ఎల్ టు (ఒ2) కింద హైదరాబాద్ జిల్లాలో నాలుగు లక్షల ఇరవై రెండు వేలకు పైగా దరఖాస్తులు వివిధ నియోజకవర్గాల నుండి పేద ప్రజలు అందజేశారని మంత్రి వివరించారు. హైదరాబాద్ మహానగరంలో స్థలాలు సేకరించి జీ ప్లస్ 5-10 వరకు ఇందిరమ్మ ఇల్లు చేపట్టే ఆలోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి వివరించారు.. పెండింగ్ లో ఉన్న 2 బిహెచ్‌కె ఇళ్ల పనులు పూర్తి చేసి అర్హులకు అందించాలని అధికారులకు సూచించారు.ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయి.. లబ్ధిదారులు ఎంత మంది తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో 2 బిహెచ్‌కె లబ్దిదారులకు అందించమని ఇంకా పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ,అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై శాసనసభ్యులతో కలిసి మంత్రులు సమీక్షించారు. తదుపరి హైదరాబాద్ జిల్లా పరిధిలోని నియోజకవర్గాల శాసనసభ్యుల అభిప్రాయాలను ఈ సందర్భంగా స్వీకరించి చేపట్టే అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, పిడి హౌసింగ్ అశోక్ చక్రవర్తి, ఆర్డీవోలు రామకృష్ణ, సాయిరాం హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటిన బీసీలు

-మొదటిపేజీ తరువాయి

వాస్తవానికి మున్సిపాలిటీల్లో బీసీలకు 28.22 శాతం, కార్పొరేషన్లలో 35.25 శాతం సీట్లు మాత్రమే రిజర్వ్ చేయగా, రిజర్వేషన్లను మించి జనరల్ స్థానాల్లోనూ వారు గెలుపొందడం విశేషం. ఈ ఫలితాలపై బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్‌తో పాటు సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, రంగూ బాలలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. బీసీ వర్గాల్లో పెరిగిన రాజకీయ చైతన్యానికి ఈ విజయాలే స్పష్టమైన నిదర్శనమని వారు అభిప్రాయపడ్డారు. ఫిబ్రవరి 11న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఎన్నికలు జరగ్గా, 13న ఫలితాలు వెలువడిన సంగతి తెలిసిందే. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లోనూ బీసీ అభ్యర్థులు 52.75 శాతం సీట్లు గెలుచుకున్నారని కమిషన్ గుర్తుచేసింది. ఇదే స్ఫూర్తితో త్వరలో జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ బీసీలు భారీ సంఖ్యలో గెలుపొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర జనాభాలో బీసీలు 56.33 శాతం ఉన్నారని, వారికి 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర అసెంబ్లీ చేసిన చట్టం కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని కమిషన్ పేర్కొంది. ఈ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ కొందరు కోర్టులను ఆశ్రయించారని తెలిపింది. తాజా ఎన్నికల ఫలితాల నేపథ్యంలో, 42 శాతం రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చి వెంటనే ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వాన్ని బీసీ కమిషన్ కోరింది.

## ఎఐ సమ్మిట్ కోసం భారత్‌కు సుందర్ పిచాయ్

-మొదటిపేజీ తరువాయి

ప్రధాని మోదీ-సుందర్ పిచాయ్ మధ్య జరిగిన ఈ సమావేశం ప్రధానంగా కృత్రిమ మేధ, డిజిటల్ మౌలిక సదుపాయాల చుట్టూ సాగినట్లు సమాచారం. భారత్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక 'ఇండియా ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026'లో పాల్గొనేందుకు ఆయన భారత్‌కు చేరుకున్నారు. సుందర్ పిచాయ్ ఈ శిఖరాగ్ర సమావేశంలో 20న కీలక ప్రసంగం చేయనున్నారు. ఈ సందర్భంగా సుందర్ పిచాయ్ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ కోసం భారత దేశానికి తిరిగి రావడం ఆనందంగా ఉంది. ఎప్పటిలాగే చాలా మంది మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నారు' అంటూ రాసుకొచ్చారు. ఈ సదస్సులో 110కి పైగా దేశాలు, 30 అంతర్జాతీయ సంస్థలు పాల్గొంటున్నాయి.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# "సంచార జాతులు సమగ్ర సర్వే" పుస్తకావిష్కరణ

కామారెడ్డి, ఫిబ్రవరి 18, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



సెన్సార్ జాతుల సమగ్ర సర్వే పుస్తకాన్ని కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి బుధవారం ఆవిష్కరించారు.బ్రిటిష్ కాలం నాటి చట్టాలే సంచార జాతుల పతనానికి కారణం ప్రభుత్వం సంచార జాతుల జీవనాధారమైన వారి కళలను ప్రోత్సహించాలని వారి ఆచారాలు, సంప్రదాయాలను గౌరవించాలని కోరారు. ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యను అందించాలని సూచించారు. కులం సర్టిఫికెట్లు సులభంగా పొందేలా సరళీకరణ చేయాలని, స్వయం అభివృద్ధికి ఉపాధి పథకాలు రూపొందించాలని, భూమిలేని వారికి భూములు కేటాయించి పక్కా ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో "సంచార జాతులు సమగ్ర సర్వే" పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా అఖిల భారత సామాజిక సమరసతా కళావిభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ, మొఘల్, బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నిరంకుశ, దోపిడీ పాలనకు వ్యతిరేకంగా సంచార జాతుల వారు సైనికులుగా, గూఢాచారులుగా చేసిన పోరాటం అమోఘమని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో సంచార జాతుల కళారీతులు అద్వితీయమని పేర్కొన్నారు. 1871లో బ్రిటిష్ వలస పాలకులు రూపొందించిన క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్ ప్రభావంతో సంచార జాతుల పతనం ప్రారంభమై, నేడు వారి జీవన స్థితిగతులు అత్యంత దుర్భరంగా మారాయని తెలిపారు. సంచార జాతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో యాభై మంది సామాజిక కార్యకర్తలు బృందాలుగా ఏర్పడి, తెలంగాణ లోని అన్ని జిల్లాల్లోని 33 సంచార జాతులకు చెందిన 1450 కుటుంబాల్లో సుమారు 7000 మందిని ప్రత్యక్షంగా కలిసి వారి జీవన స్థితిగతుల వివరాలు సేకరించి, నివేదిక రూపంలో ఈ పుస్తకాన్ని తెలుగులో ముద్రించారు. కామారెడ్డి జిల్లాలో సామాజిక సమరసత వేదిక జిల్లా కమిటీ సభ్యులు 162 కుంటుంబాలను కలిసి వారి కుటుంబ సర్వే చేసి వారి జీవన స్థితిగతులను దగ్గరగా చూడడం జరిగినది. ఈ పుస్తకం ద్వారా ప్రభుత్వం సంచార జాతుల జీవనాధారమైన వారి కళలను ప్రోత్సహించాలని, వారి ఆచారాలు, సంప్రదాయాలను గౌరవించాలని కోరారు. నేటికీ సంచార జాతుల పిల్లలకు విద్య అందడం లేదని, ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యను అందించాలని సూచించారు. కులం సర్టిఫికెట్లు సులభంగా పొందేలా సరళీకరణ చేయాలని, స్వయం అభివృద్ధికి ఉపాధి పథకాలు రూపొందించాలని, భూమిలేని వారికి భూములు కేటాయించి పక్కా ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ఈ పుస్తకం ఆన్లైన్లో అమెజాన్ లో దొరుకుతుంది.

ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక సహ సంయోజక్ సంగన్నగారి బాల్ రాజ్ గౌడ్, జిల్లా సంఘచాలక్ బొద్దు శంకర్, జిల్లా అధ్యక్షులు అమృత రాజేందర్, మహిళా కన్వీనర్ సోలంకి రవళి, సహ కన్వీనర్ సుష్మ, నగర సంయోజక్ దత్తు రావు, ప్రధాన కార్యదర్శి మన్నె క్రిష్ణ, కృష్ణ మూర్తి, సంగి రాజేందర్,రఘు కుమార్,సామల గంగా రెడ్డి, నారాయణ గౌడ్, ప్రతాప్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు గ్రామ పంచాయతీలకు ఆధునిక ఫర్నిచర్ పంపిణీ

– తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు

కామారెడ్డి, ఫిబ్రవరి 18, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో సామాజిక సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న వ్యాపారవేత్తదాత తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి మరో విశిష్ట సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారనీ సుభాష్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ పరిపాలన వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో తన సొంత ఖర్చుతో ప్రతి గ్రామ పంచాయతీకి సుమారు రూ.2 లక్షల విలువైన ఆధునిక ఆఫీస్ ఫర్నిచర్‌ను అందించేందుకు ముందుకు వచ్చారన్నారు. గ్రామ పంచాయతీలు ప్రజలకు అందించే సేవలు మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా కొనసాగేందుకు తగిన వసతులు అవసరమని భావించిన సుభాష్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారనీ పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులు, సిబ్బంది కార్యాలయాల్లో సౌకర్యవంతంగా పనిచేయ డానికి అవసరమైన టేబుళ్లు, కుర్చీలు వంటి సామగ్రిని అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున మొదటి విడతగా సుమారు 50 నుండి 60గ్రామ పంచాయతీలకు ఫర్నిచర్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించను న్నట్లు వారు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, అధికారులు, పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా గ్రామ పంచాయతీ కార్యాలయాల రూపురేఖలు మారి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని భావిస్తున్నారు.గ్రామీణాభివృద్ధి పట్ల తన అంకితభావాన్ని మరోసారి చాటుకుంటూ, ప్రజాసేవే పరమావధిగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిన సుభాష్ రెడ్డి ని స్థానిక ప్రజలు, నాయకులు అభినందిస్తున్నారనీ తెలిపారు. ఇకపై నియోజకవర్గ అభివృద్ధి కోసం విద్య, ఆరోగ్యం, మౌలిక వసతుల రంగాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాదాత, సామాజిక సేవకులు తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి, జనగామ గ్రామ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, బీబీపట మండలం మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ రెడ్డి, అశోక్ గౌడ్, చాట్ల బాబు, సిద్ధ రాంరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రం, నర్సరీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, ఫిబ్రవరి 18, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాసదాశివ నగర్ మండలం తిర్మన్ పల్లి లోని అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుదవారం సందర్శించారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నారులతో ముచ్చటించిన కలెక్టర్, వారి చదువు, ఆరోగ్యం, పోషకాహారంపై ఆసక్తిగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారులు చెప్పిన రైమ్స్, అక్షరాలు, సంఖ్యలను శ్రద్ధగా విని చిన్నారుల ఉచ్చారణ, ఆత్మవిశ్వాసం, అభ్యసన స్థాయిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆటల ద్వారా, పాటల ద్వారా బోధన కొనసాగించాలని, ప్రతి చిన్నారి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రంలో అందిస్తున్న పోషకాహారం, హాజరు రిజిస్టర్లు, స్టోర్ రూమ్ నిర్వహణను పరిశీలించి, అన్ని రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. చిన్నారుల అభివృద్ధికి ఆటల ద్వారా బోధన, పరిశుభ్రత, సురక్షిత వాతావరణం కీలకమని పేర్కొన్నారు. కేంద్రం నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. స్టోర్ రూమ్‌లోని పోషకాహార నిల్వలను తనిఖీ చేసి పరిశుభ్రత,నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. చిన్నారుల విద్య, ఆరోగ్యం, పోషణ అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, అంగన్వాడి కేంద్రాల పనితీరును మరింత మెరుగుపరచాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. అనంతరం నర్సరీ లలో మొక్కల పెంపకం విధానం, విత్తనాల నాణ్యత, నీటిపారుదల సౌకర్యాలు, సంరక్షణ చర్యలను కలెక్టర్ పరిశీలించారు. మొక్కల సంరక్షణలో శాస్త్రీయ పద్ధతులు అనుసరించాలని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు.నర్సరీల ద్వారా పర్యావరణ పరిరక్షణకు, హరితాభివృద్ధికి కలిగే ప్రయోజనాలను వివరించిన కలెక్టర్, పెద్ద ఎత్తున మొక్కల ఉత్పత్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడి, నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, అవసరమైన వనరులపై ఆరా తీశారు. నర్సరీల నిర్వహణ సమర్థవంతంగా ఉండేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ ప్రమీల, డిఆర్డిఓసురేందర్, మండల ప్రత్యేక అధికారి సతీష్, ఎంపీడీవో, మండల అధికారులు, ఐసిడిఎస్సిబ్బంది , గ్రామ ప్రజాప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.

# కనువిందు చేసిన నెలవంక రంజాన్ మాసం ప్రారంభం

జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 18(తెలంగాణ పత్రిక)

రంజాన్ ముస్లింలకు అత్యంత పవిత్రమైన తొమ్మిదో నెల ఈ సమయంలో ప్రవక్త ముహమ్మద్‌లకు ఖురాన్ అవతరించిందని నమ్ముతారు నెల రోజుల పాటు తెల్లవారుజాము (సహర్) నుండి సూర్యాస్తమయం (ఇఫ్తార్) వరకు కఠినమైన ఉపవాసాలు (రోజా) ప్రత్యేక ప్రార్థనలు (తరావీహ్) మరియు దానధర్మాలు (జకాత్) ఆచరిస్తారు ఇది ఆధ్యాత్మిక శుద్ధి క్రమశిక్షణకు ప్రతీక రంజాన్ ముఖ్యాంశాలు ఉపవాస దీక్ష (రోజా) సూర్యోదయానికి ముందు ఆహారం తీసుకుని సూర్యాస్తమయం తర్వాత ఉపవాసం విరమిస్తారు. పవిత్రత: ఈ నెలలో ఖురాన్ పఠనం దైవస్మరణకు అధిక ప్రాధాన్యత ఇస్తారు దానధర్మాలు: పేదలకు దానం (ఫిత్రా) చేయడం అన్నదానం చేయడం రంజాన్ ప్రత్యేకత ముగింపు: నెల రోజుల దీక్ష తర్వాత నెలవంక దర్శనంతో "ఈద్-ఉల్-ఫితర్" (రంజాన్ పండుగ) జరుపుకుంటారు. సందేశం: రంజాన్ సోదరభావం శాంతి ఆత్మనిగ్రహం మరియు దైవభక్తిని బోధిస్తుంది. ఈ నెల ఆధ్యాత్మికంగానే కాకుండా ఆరోగ్యపరంగా జీర్ణవ్యవస్థకు విశ్రాంతినిచ్చే అద్భుతమైన అవకాశమని పరిగణిస్తారు.

# బీరంగూడలో మహాశివరాత్రి ఉత్సవాలకు వైభవోపేత ముగింపు

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 18 తెలంగాణ పత్రిక



బీరంగూడ జిహెచ్ఎంసి పరిధిలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు చివరి రోజు భక్తి శ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా ముగిశాయి. స్వామివారికి పంచామృతాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించగా, పూర్ణాహుతి హోమంతో ఐదు రోజుల పాటు సాగిన ఉత్సవాలకు ముగింపు పలికారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాలను ఐదు రోజుల పాటు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఉత్సవాల నిర్వహణకు విశేషంగా సహకరించిన సైబరాబాద్ పోలీసు సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు, జీహెచ్ఎంసీ అధికారులకు, వివిధ శాఖల అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మధ్య మధ్యలో చిన్నపాటి ఇబ్బందులు ఎదురైనా తమకు తోడ్పడిన ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులకు రుణపడి ఉంటానన్నారు. వచ్చే ఏడాది కూడా దేవదాయ శాఖ ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవాలను మరింత ఘనంగా, బ్రహ్మాండంగా నిర్వహిస్తామని ఆలయ ఈవో శశిధర్ గుప్త తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ధర్మకర్తల మండలి సభ్యులు, ఎండోమెంట్ అధికారులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజ్వారంలో స్వంత ఖర్చులతో 7వ వార్డులో విద్యుత్ లైన్ ఏర్పాటు

– చేసిన సర్పంచ్ వై.శైలజ శ్రీనివాస్ రెడ్డి






జోగులాంబ గద్వాల జిల్లా ( తెలంగాణ పత్రిక )18/02/26

బిజ్వారం గ్రామ ప్రజల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే మా లక్ష్యం మల్దకల్ మండలంలోని బిజ్వారం గ్రామంలో గ్రామ సర్పంచ్ వై.శైలజ శ్రీనివాస్ రెడ్డి సహకారంతో 7వ వార్డు లో కరెంటు లైన్ స్తంభాలకు నూతన విద్యుత్ దీపాలను వేయించి కాలనీలో వెలుగులు నింపారు.ఈ కార్యక్రమంలో 7వ వార్డ్ కాలనీవాసులు మాట్లాడుతూ గతంలో మా వార్డు సమస్యపై ఎన్నోసార్లు అధికారులకు,ప్రజా ప్రతినిధులకు తెలియజేసిన కానీ ఎవరు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.బిజ్వారం గ్రామ నూతన సర్పంచ్ వై.శైలజ శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకుపోయిన సమయంలో వెంటనే సమస్యను గుర్తించి స్వంత ఖర్చులతో విద్యుత్ లైన్ ఏర్పాటు చేసి,చీకటిలో ఉన్న మా కాలనీకి విద్యుత్ వెలుగులు నింపడం ఆనందంగా ఉందని వారికి కృతజ్ఞతలు అని అన్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు సర్పంచ్ వై.శైలజ శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామం 7వ వార్డు నెంబర్ హరిన్ కుమార్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు బి.నారాయణ నాయుడు,తిమ్మప్ప,గోపాల్ రాముడు, పరుష,నరేష్, 7వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# సంగారెడ్డి నియోజకవర్గం ముస్లిం సోదరులకు రంజాన్ నెల ప్రారంభ శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....




ముస్లిం సోదరులకు పవిత్ర మాసం అయినటువంటి రంజాన్, నెలవంక కనిపియ్యడంతో ప్రారంభం సందర్భం గా సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు ముస్లిం సోదరులకు అందరికీ శు భాకాంక్షలు తెలపడం జరిగిందని పవిత్ర మాసమైనటువంటి రంజాన్ పండుగ మాసం నెల ప్రారంభం అయినందున అందరికీ ఘనంగా శు భాకాంక్షలు తెలియజేస్తూ, హిందూ ముస్లిం సోదర భావంతో మళ్ళీ ఎటువంటి ఈ పవిత్ర మాసాన్ని ఎటువంటి ఆటంకాలు లేకుండా ముస్లిం సోదరులు రంజాన్ మాసం నెలను ప్రారంభిస్తూ మూసే వరకు వారికి నా యొక్క అండ దండాలు అన్ని ఉంటాయని ఇలాంటి అప్పుడు ముస్లిం సోదరులకు అందరికీ నా యొక్క రంజాన్ మాస శుభాకాంక్షలు అని తెలియజేశారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు చేస్తారు అలాంటప్పుడు అందరూ సోదర భావంతో ఉండాలని పవిత్ర మాసాన్ని మంచిగా జరుపుకోవాలని ఆయన సూచించారు. ముస్లిం సోదరులు దానధర్మాలు ఈనెల ఖురాన్ పవిత్రంగా భావించే ముస్లిం సోదరులు ఎలాంటి అంకితభావంతో సోదర భావంతో జరుపుకునే పవిత్ర మాసాన్ని నెలవంకతో మొదలు పెడతారని అందరూ కలిసికట్టుగా మహమ్మద్ ప్రవక్త చెప్పినట్లుగా నడుచుకోవాలని ఆయన సూచించారు.

## ఏంపేడు నుండి జమ్మికుంటకు ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభం

**– భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 తెలంగాణ పత్రిక :**

జిల్లాలోనిటేకుమట్ల మండలం ఎంపేడు లో బుధవారం టేకుమట్ల మండలం ఎంపేడు గ్రామం నుండి జమ్మికుంట వరకు వయా వావిలాల మీదుగా నడిచే ఆర్టీసీ బస్సు సర్వీసును భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ కొత్త బస్సు సర్వీస్ ప్రారంభంతో ఎంపేడు, వావిలాల మరియు పరిసర గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మరింత సులభతరం కానుంది. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు మరియు సాధారణ ప్రజలకు జమ్మికుంటకు వెళ్లడం సౌకర్యవంతంగా మారనుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో రవాణా సౌకర్యాలు మెరుగుదల ముఖ్యమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసి సన్మానించిన కోదాడ మున్సిపల్ చైర్పర్సన్

**– మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తోటే కోదాడ అభివృద్ధి సాధ్యం**
**– మున్సిపల్ చైర్పర్సన్ ఎర్నేని కుసుమ బాబు**



**కోదాడ, ఫిబ్రవరి 18(తెలంగాణ పత్రిక)**

సాధారణ ఎన్నికలలో గెలుపొంది కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఎన్నికైన ఎర్నేని కుసుమ బాబు బుధవారం ఇరిగేషన్ సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మేళ్లచెరువులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా బొకేతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్పర్సన్ కుసుమా బాబు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆశీస్సులతోటే నేను మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైననని గుర్తు చేశారు. వారి సహాయ సహకారాలతోటి కోదాడను తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని గుర్తు చేశారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహాయ సహకారాలు మాకు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కోదాడ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ బార్అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లీశ్వరి, రావెళ్ళ కృష్ణారావు, ప్రసాద్, దావల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

**– దోమకొండ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్**



**కామారెడ్డి, ఫిబ్రవరి 18, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాదోమకొండ మండలంలోని దోమకొండ గ్రామపంచాయతీ పరిధి నందు ఉపాధి పనుల నిర్వహణ మర్రికుంట యందు జరుగుచున్న పనులను ఎంపీడీవో పరిశీలించడం జరిగింది ఇందులో భాగంగా ఎక్కువ మంది కూలీలు ఆధ్వర్యంలో చూడాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించడం జరిగింది మరియు ఉపాధి హామీ పని చేయు కూలీలకు 300 రూపాయల పైన కూలి రావాలని తగినట్లుగా పని చేయాలని పనిలో నాణ్యత ఉండలుగా చూడాలని కోరడం జరిగింది ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రంను సందర్శించి పిల్లలకు గర్భవతులకు బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా ఇవ్వాలని సంబంధిత అంగన్వాడి టీచర్ గారికి ఆదేశించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఏపీఓ రజిని టీఏ రాజేశ్వర్ రాజలింగం పదాన్ని కూలీలు సిబ్బంది పాల్గొన్నారు.

# రంజాన్ సందర్భంగా పకడ్బందీ ఏర్పాటు చేయాలి

**– జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 తెలంగాణ పత్రిక :**



రంజాన్ మాసం సందర్భంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోఫిబ్రవరి 19 నుండి ప్రారంభం కానున్న రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, విద్యుత్, వైద్య, పంచాయతీరాజ్ మరియు ముస్లిం మత పెద్దలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మసీదులు, ఈద్గాలు మరియు సామూహిక నమాజ్ ప్రదేశాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తాగునీరు, వీధి దీపాలు, శుభ్రత వంటి అన్ని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. మసీదుల వద్ద ప్రత్యేక పారిశుధ్య బృందాలను ఏర్పాటు చేసి, బ్లీచింగ్ పౌడర్ చల్లి పరిశుభ్రత చేయాలని, డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని పంచాయతి, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రంజాన్ పర్వదినం నేపథ్యంలో తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని, వీధిలైట్లు పనిచేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఎక్కడైనా సమస్య వస్తే తక్షణ పునరుద్ధరణకు మండల స్థాయిలో వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేయాలని, అకాలంగా అంతరాయం ఏర్పడితే ముందస్తు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రార్థనా స్థలాల వద్ద ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. పటిష్ట బందోబస్తు, పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం రంజాన్ మాసంలో నమాజ్ చేసుకోవడానికి వీలుగా కార్యాలయ సమయం ముగియడానికి ఒక గంట ముందుగా వెళ్లేందుకు అన్ని శాఖల అధికారులు అవకాశం కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మైనారిటీ సంక్షేమ అధికారి డా పురందర్, ఆర్డిఓ హరికృష్ణ, కాటారం డిఎస్పీ సూర్య నారాయణ, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బే షరతుగా షబ్బీర్ అలీకి క్షమాపణ చెప్పాలి

**– షబ్బీర్ అలీ రాజకీయాల్లో మచ్చలేని నాయకుడు**
**– షబ్బీర్ అలీకిని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే రమణారెడ్డికి లేదు**
**– దోమకొండమాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్**

**కామారెడ్డి, ఫిబ్రవరి 18, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**




ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అని విమర్శించే సాయి కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డికి లేదని దోమకొండ మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండల పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు అనంతరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ మాట్లాడుతూ రాజకీయ భిక్ష పెట్టింది షబ్బీర్లే అని మర్చిపోయిన సంగతి గుర్తు చేశారు. గతంలో షబ్బీర్ అలీ నీకు కౌన్సిలర్ గా, జడ్పిటిసిగా టికెట్లు ఇచ్చిన షబ్బీర్ అలీ నీ ఈ రోజున నాయకుడిని తయారు చేసింది మర్చిపోయావా అని హేళన చేశారు. షబ్బీర్ అలీ రాజకీయాల్లో మచ్చలేని పేజీ అని అన్నారు. అలాంటి నాయకుడిపై విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కామారెడ్డి అభివృద్ధి పై మాట్లాడాలని అవినీతిపై మాట్లాడితే నిరూపించే శక్తి ఉండాలని సాక్షాదారాలు ఉంటే బయటపెట్టి నిందితులుగా ప్రజల ముందు నిలబెట్టాలని హితువు పలికారు. ప్రజలకు అందుబాటులో ఉండక అభివృద్ధిని మరిచి సినిమా యాక్టర్ లాగా డైలాగులు కొట్టడం కాదన్నారు. రమణారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు చేసిందేమీ లేదని తన ధ్యాస అంత ప్రోటోకాల్ అంటూ పబ్బం గడపడమే అని ఆయన పనితీరుని గుర్తు చేశారు. రాజకీయ కుటుంబం నుండి వచ్చి అసభ్యకర పదజాలం మాట్లాడడం సమంజసం కాదన్నారు. జెడ్పి చైర్మన్ పదవి కోసం వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి వద్దకి తీసుకెళ్లింది షబ్బీర్ అలీ అని అలాంటి నాయకుడిపై బురద చల్లడం సరైన పద్ధతి కాదన్నారు. షబ్బీర్ అలీ రాజకీయ నాయకులతో పరిచయాలు చేయడం వల్లనే రాజకీయాల్లో పదవులను అనుభవించిన సంగతి మర్చిపోయావా అని నాయకులు రమణారెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మచ్చ లేనటువంటి నాయకుడు షబ్బీర్ అలీ అని, అలాంటి నాయకుడిని మరొకసారి మాట అంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రమణారెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని మరొకసారి షబ్బీర్ అలీ పై విమర్శలు చేస్తే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సైతం ఎమ్మెల్యే అని చూడకుండా అసమర్థతను ఎండ గడతామన్నారు. రాజకీయాల్లో ఎక్కువ కాలం ఉండాలంటే ఇలాంటి పదజాలం ఉపయోగించడం సరికాదని హితుబోధ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, జిల్లా కార్యదర్శి తాటిపల్లి శ్రీకాంత్, స్వామి, గోపాల్ రెడ్డి, నల్లపు శ్రీనివాస్, నర్సారెడ్డి, గోటిముకుల సర్పంచ్ సంజీవ్, నాయకులు ఎండీ నయీమ్, నరేష్, సుధాకర్ మల్లేశం, ఎండి కలీం, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి ఆరోపణల పై బహిరంగ చర్చకు సిద్ధం

**– మా ఎమ్మెల్యే రమణ రెడ్డి ని తీసుకురావడానికి మేం సిద్ధం**
**– మీ షబ్బీర్ అలీ ని తీసుకురావడానికి మీరు సిద్ధమా**
**– స్థలం, సమయం మీరే చెప్పండి,**
**– కామారెడ్డి బిజెపి నాయకులు**

**కామారెడ్డి, ఫిబ్రవరి 18, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



షబ్బీర్ అలీ పై మా నాయకుడు కామారెడ్డి ఎమ్మెల్యేరమణన్న చేసిన ఆరోపణలు నిరూపించడానికి మేం సిద్ధం ప్రజల మధ్య ఉన్న నాయకుడు మా రమణన్న డబ్బుల కోసమే రాజకీయం చేసే నాయకుడు షబ్బీర్ అలీ 2028లో రమణన్న పై పోటీ చేసి గెలిచే సత్తా షబ్బీర్ అలీకి ఉందా బీజేపీ నాయకులు నిన్న కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి షబ్బీర్ అలీ పై మీడియా సమావేశంలో చేసిన ఆరోపణలపై నిన్న కొంత మంది కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించి ఇష్టం వచ్చినట్టు మాట్లాడిన తీరుపై నేడు బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ నాయకులు, కౌన్సిలర్ లు మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ కనీసం కౌన్సిలర్‌గా గెలవలేని నాయకులు సైతం ఎమ్మెల్యే ని విమర్శించడం శోచనీయం అని, అవినీతి చరిత్ర కలిగిన వారు అవినీతి మచ్చ లేని మా నాయకుడిపై ఆరోపణ చేయటం సిగ్గు చేటు అని అన్నారు. కాటిపల్లి వెంకట రమణ రెడ్డి శాసన సభ్యునిగా ఎన్నికైన తర్వాత అనేక అభివృద్ధి పనులకు అంకురార్పణ చేశారని, షబ్బీర్ అలీ కొబ్బరి కాయ కొట్టడం తప్ప ఏమైనా చేశారా అని ప్రశ్నించారు. అవినీతి ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధం అని, మా ఎమ్మెల్యే రమణ రెడ్డి ని తీసుకురావడానికి మేం సిద్ధం అని, మీ షబ్బీర్ అలీ గారిని తీసుకురావడానికి మీరు సిద్ధమా అని సవాలు విసిరారు. స్థలం, సమయం మీరే చెప్పండి. షబ్బీర్ అలీ పై మా నాయకుడు రమణన్న చేసిన ఆరోపణలు నిరూపించడానికి మేం సిద్ధం అని అన్నారు. ప్రజల మధ్య ఉన్న నాయకుడు మా రమణన్నఅని డబ్బుల కోసమే రాజకీయం చేసే నాయకుడు షబ్బీర్ అలీ అని హితవు పలికారు. 2028 లో రమణన్న పై పోటీ చేసి గెలిచే సత్తా షబ్బీర్ అలీ కి ఉందా అని అన్నారు.

# మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ల కు ఘన సన్మానం

**ముధోల్:17ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)**



ఇటీవలే భైంసా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించిన తుమోల్ల దత్తు, హిద్రిజ్ లు చైర్మన్, వైస్ చైర్మన్ లు , కౌన్సిలర్ నిమ్మల ప్రవీణ్ లు పదవి బాధ్యతలు చేపట్టారు. దీంతో బుధవారం భైంసా పట్టణంలో మండల కేంద్రమైన ముధోల్ మున్నూరు కాపు సంఘం సభ్యులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి మిఠాయిలను తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కొత్త మున్సిపల్ పాలనలో ప్రజల ఆశలను నెరవేర్చే విధంగా,పారదర్శకతతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి భైంసా పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా పయనించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు భాస్కరోళ్ళ లవన్, ఉపాధ్యక్షులు ప్రకాష్,మండల అధ్యక్షులు గడ్డం సుభాష్,ప్రధాన కార్యదర్శి గోసుల రాజు, సంఘ సభ్యులురాజేశ్వర్, పండరి, ప్రవీణ్,లక్ష్మణ్ తో పాటు తదితరులున్నారు.

# పోలీసుల్లో నూతనోత్సాహం క్రీడల కోలాహలం

- ఘనంగా ప్రారంభమైన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్
- ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించిన డీజీపీ శివధర్ రెడ్డి
- 33 జిల్లాల నుండి 2,532 మంది క్రీడాకారుల భాగస్వామ్యం

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 18, (తెలంగాణ పత్రిక)




తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2026 శుక్రవారం సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ క్రీడా జ్యోతిని అందించగా, డీజీపీ దానిని వెలిగించి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ గీతాన్ని క్రీడాకారులు, అధికారులు కలిసి ఆలపించగా మైదానమంతా రాష్ట్ర స్ఫూర్తితో మారుమోగింది. పోలీస్ లాంఛనాల మధ్య డీజీపీ గన్ ఫైర్ చేసి, గాలిలోకి బెలూన్లు ఎగురవేసి పోటీలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా డీజీపీ డీజీపీ బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ. ముందుగా కార్యక్రమానికి హాజరైన వారందరినీ అభినందించారు. ఇటీవల రాష్ట్రంలో గ్లోబల్ సమ్మిట్, అంతర్జాతీయ ఫుట్‌బాల్ మ్యాచ్‌లు, గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల బందోబస్తు మరియు సమ్మక్క-సారక్క జాతర వంటి కీలక బాధ్యతలను పోలీసులు అత్యంత నిబద్ధతతో నిర్వహించారని కొనియాడారు. పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉన్నప్పటికీ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందన్నారు. పోలీసులు వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలన్నారు. క్రీడలు మనలోని నాయకత్వ లక్షణాలను తట్టి లేపడం తో పాటు టీమ్ స్పిరిట్, ఐకమత్యాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో పాల్గొనే వారు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. క్రీడలు మానసిక స్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో పథకాలు సాధించడం కంటే కూడా మంచి స్నేహితులను సాధించడం గొప్ప అన్నారు. మహిళా పోలీసుల ప్రాతినిధ్యం ప్రతి విభాగంలోనూ పెరగాలని, ప్రతిభతో పాటు నాయకత్వ లక్షణాలను చాటుకోవాలని సూచించారు. గెలుపోటముల కంటే క్రీడాస్ఫూర్తి, ఐక్యత మరియు పరస్పర గౌరవం ముఖ్యమని, ఇదే స్ఫూర్తిని వృత్తిలోనూ ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి 2,532 మంది క్రీడాకారులు పాల్గొనడం గర్వకారణమని, ఇందులో 300 మంది మహిళా క్రీడాకారులు ఉండటం విశేషమన్నారు. వచ్చే నెల సైబరాబాద్ వేదికగా జరగనున్న "అఖిల భారత పోలీస్ ఫుట్‌బాల్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం వహిస్తునాదన్నారు. క్రీడాకారులకు వసతులు కల్పించిన టీజీపీఏ (టీజీపీఏ) అధికారులకు, మైదానాలు సమకూర్చిన సంస్థలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. మొత్తం 31 క్రీడా విభాగాల్లో పోటీలు జరుగుతున్నాయని, మహిళలకు 14 ఈవెంట్స్ కేటాయించామని తెలిపారు. జాతీయ స్థాయి విజేతలకు గోల్డ్ మెడల్‌కు రూ. 3 లక్షలు, సిల్వర్‌కు రూ. 2 లక్షలు, బ్రాంజ్‌కు రూ. 1 లక్ష నగదుతో పాటు ఇంక్రిమెంట్లు అందజేస్తున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి గారికి క్రీడలపై ఉన్న మక్కువతో మహ్మద్ సిరాజ్, నిఖత్ జరీన్ వంటి వారిని నేరుగా డీఎస్పీలుగా నియమించడం శాఖకు గర్వకారణమన్నారు. స్పోర్ట్స్ ఐజీ డాక్టర్ గజరావు భూపాల్ మాట్లాడుతూ. అనంతరం అంతర్జాతీయ వేదికలపై రాణించిన పి. కృష్ణారావు, డి. సంజీవ్ కుమార్, గోపాల్ కృష్ణ, ఎం.డి. బాబా, అవెను గోపాల్, ఎస్. జయరాం (అర్జున అవార్డు గ్రహీత), కె. లావణ్యలను పతకాలతో సన్మానించారు. ఈ మీట్‌లో జోగులాంబ, చార్మినార్, యాదాద్రి, బాసర, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి, కాళేశ్వరం జోన్లు, హైదరాబాద్, సైబరాబాద్, వరంగల్, మల్కాజిగిరి కమిషనరేట్లు, టీ జీ ఎస్ పీ 1, టీ జీ ఎస్ పీ 2, ఈగిల్ ఫోర్స్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ఇంటెలిజెన్స్, సీఐడీ, ఐటీ మరియు కమ్యూనికేషన్, మినిస్టీరియల్ స్టాఫ్ మరియు టీజీపిఏ విభాగాలు పాల్గొన్నాయన్నారు. అనంతరం డీజీపీ గారు వాలీబాల్ మ్యాచ్‌ను వీక్షించి, యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ విద్యార్థులతో ముచ్చటించారు. ప్రత్యేక ఆకర్షణగా పోలీస్ ఎక్స్ పో. ఈ క్రీడా పోటీలను పురస్కరించుకొని పోలీస్ వెల్ఫేర్ అండ్ వెల్నెస్ లో భాగంగా సైబరాబాద్ కమీషనరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎక్స్ పో ని తెలంగాణ రాష్ట్ర డీజీపీ సతీమణి శ్రీమతి హేమ శివధర్ రెడ్డి ప్రారంభించారు. పోలీసులకు ఉపయోగపడే.. ఆరోగ్య సంరక్షణ, పౌష్టికాహారం, శారీరక వ్యాయామ, క్రీడా పరికరాలు, వివిధ ఉత్పత్తుల స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన పట్ల పోలీస్ సిబ్బంది, క్రీడాభిమానులు, సందర్శకులు విశేష ఆసక్తి కనబరుస్తున్నారు. జైళ్ల శాఖ ఏర్పాటు చేసిన ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణ గా నిలుస్తోంది. ఖైదీలు ఏర్పాటు చేసిన డోర్ మ్యాట్ లు, ఫ్లోర్ క్లీనర్ లు, టవల్స్, బెడ్ షీట్లు, కలపతో తయారు చేసిన హస్త కళాకృతులు, నిత్యజీవితంలో రోజువారీ ఉపయోగించే వస్తువులు కుర్చీలు, మొబైల్ స్టాండ్లు, మహిళా ఖైదీలు తయారుచేసిన సరికొత్త డిజైన్ గాజులు, బ్యాగులు తదితర వస్తువులు స్టాల్లో కొలువయ్యాయి. అలాగే ట్రాఫిక్ స్టాల్లో అదునాతన సాంకేతిక పరికరాలు, స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రోబో ఆకట్టుకుంటున్నాయి. ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేసిన వివిధ డ్రగ్ టెస్టింగ్ కిట్లు, ఇతర పరికరాలు ప్రదర్శించారు. పోలీసుల ఆరోగ్య సంరక్షణ కోసం మిల్లెట్స్, తృణ ధాన్యాలు, ఆర్గానిక్ ఉత్పత్తులకు స్థానం కల్పించారు. వ్యాయామానికి సంబంధించి డెకత్లాన్ సంస్థ వ్యాయామం, క్రీడా పరికరాలు, సైకిళ్లు ప్రదర్శించారు. ప్రభుత్వ నేచర్ క్యూర్ ఆసుపత్రి స్టాల్, కళ్ల కు సంబంధించిన స్టాల్, తెలంగాణ సంప్రదాయ పిండి వంటకాల స్టాల్ కొలువుదీరాయి. చిన్నారుల కోసం వివిధ ఆట వస్తువులను ఏర్పాటు చేశారు. ఈ శనివారం వరకూ ఈ ప్రదర్శన కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో సౌమ్య మిశ్రా, డైరెక్టర్ జనరల్ జైళ్లు మరియు కరెక్షన్స్ సర్వీసెస్; విక్రమ్ సింగ్ మాన్, డిజి అగ్నిమాపక శాఖ; మహేశ్ మురళీధర్ భగవత్, ఏడిజిపి లా అండ్ ఆర్డర్; డాక్టర్ అనిల్ కుమార్, ఏడిజిపి ఆపరేషన్స్ గ్రే హౌండ్స్ అండ్ ఆక్టోపస్; విజయ్ కుమార్, ఏడిజిపి ఇంటెలిజెన్స్; వీబీ కమలాసన్ రెడ్డి, ఓఎస్డీ, ఐఎస్ డబ్ల్యూ; డాక్టర్ గజరావు భూపాల్, పీ& ఎల్, స్పోర్ట్స్ అండ్ వెల్ఫేర్ ఐజీ; ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, ఐజీ మల్టీ జోన్ 1, సుమతి, తెలంగాణ ఇంటెలిజెన్స్ ఐజీ; ఆవుల రమేశ్ రెడ్డి, త్రిపుర ఐజీ; సైబరాబాద్ డిసిపిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# త్రాగునీటికి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి






- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల లక్ష్యాలను చేరుకోవాలి
- బ్యాంక్ లింకేజీ రికవరి వంద శాతం జరగాలి
- కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, ఫిబ్రవరి 18, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో చేపడుతున్న వివిధ శాఖల అభివృద్ధి పనుల పై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) మధుమోహన్, సీఈఓ చందర్, సురేందర్, హౌసింగ్ విజయపాల్ రెడ్డి, మిషన్ భగీరథ, మిషన్ భగీరథ హౌసింగ్ బోర్డ్ మండల స్పెషల్ ఆఫీసర్లు, మండల స్పెషల్ అధికారులు ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, ఏపీవోలు, ఏ పీ ఎంలతో బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో అజెండా అంశాలైన ఇందిరమ్మ ఇండ్లు త్రాగునీటి సరఫరా సమ్మర్ యాక్షన్ ప్లాన్ కార్మికుల నిమగ్నత, భూగర్భ జలాల రీచార్జ్, పనుల పూర్తి స్థితి, నర్సరీ పురోగతి , వాచ్ & వార్డ్, పన్నుల వసూళ్లు , సిసిఛార్జీల చెల్లింపులు, ట్రాక్టర్ ఈఎంఐ చెల్లింపులు , కంపోస్ట్ షెడ్ వినియోగం, ఎస్ ఇ ఆర్ పి బ్యాంక్ లింకేజ్, ఫారం గ్రౌండింగ్, ఉల్లాస్ పురోగతి, స్త్రీ నిధి రుణాల పంపిణీ , వసూళ్లు పెండింగ్ ఆడిట్, అభ్యంతరాలు పై సమీక్ష సమావేశం నిర్వహించి ఆయా శాఖలకు సంబంధించిన పనుల పురోగతి పై ఆరా తీశారు. ఈ సందర్భంగా పనులలో నిర్లక్ష్యం వహించిన వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆయా శాఖల లక్ష్యాలను చేరుకోవాలని, పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రజలకు మౌలిక వసతులు నిరంతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులకు ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. త్రాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా పైపులైన్లు, మోటార్లు, ఓవర్‌హెడ్ ట్యాంకులు తదితర వాటికి తక్షణ మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు.

అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ త్రాగునీటి ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలనుతప్పకుండా సాధించాలని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు సమయానికి గృహాలు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల బ్యాంక్ లింకేజీ రికవరీ శాతం వందకు చేరేలా ప్రత్యేక దృష్టి సారించాలని , పెండింగ్ బకాయిల వసూళ్లపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని ఆర్థిక క్రమశిక్షణ పాటించేలా చూడాలని ,అలాగే వేసవి పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సమగ్ర సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. త్రాగునీరు, విద్యుత్, ఆరోగ్య సేవలు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై ముందస్తు ప్రణాళికతో పని చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మండలాల వారిగా పురోగతి పై ఆరా తీస్తూ కొన్ని మండలాల్లో పురోగతి అంతంత మాత్రమే ఉండడం తో అసహనం వ్యక్తం చేస్తూ గ్రామాల్లో ఫీల్డ్ వర్క్ చేస్తున్న అధికారులు ఉదయం 9.00 గంటల లోగా ఆయా శాఖలకు సంబంధించిన పనుల నిర్వహణ కు ఫీల్డ్ లో ఉండాలని, ఏ రోజుకారోజు నివేదిక సమర్పిం చాలని, ప్రతీ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ వారానికి, వచ్చే వారానికి మధ్య లో పురోగతి కనిపించాలని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## పట్టణంలో తాగునీటి సమస్య రాకుండా చూస్తాం

- కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి



కామారెడ్డి, ఫిబ్రవరి 18, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలో వేసవిలో తాగునీటి సమస్య రానివ్వమని మున్సిపల్ ఛైర్మన్ ఇప్ప ఉమారాణి తెలిపారు. బుధవారం ఆమె మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లతో కలిసి బుగ్రమత్తడి ఫిల్టర్ బెడ్ పనులను పరిశీలించారు. ఫిల్టర్ బెడ్ల పనితీరును అధికారులు అడిగి తెలుసు కున్నారు. పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు నీటి ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఉమారాణి అధికారులను ఆదేశించారు. తాగునీటి ఎద్దడి తలెత్తకుండా యుద్ధ ప్రాతి పదికన చర్యలు తీసుకోవాలన్నారు. బుగ్రమత్తడి వద్ద ప్రస్తుతం ఉన్న వనరుల కు అదనంగా మరో మూడు కొత్త బోర్లు వేయించాలని, వీటికి అంతరాయం లేని విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేకంగా ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఏఈ వేణు ప్రసాద్‌లకు ఆదేశాలు జారీ చేశారు.

## జిల్లాలో విస్తృతంగా వాహనాలు తనిఖీ చేపట్టిన రవాణా శాఖ అధికారులు



కామారెడ్డి ,ఫిబ్రవరి 18, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో ఆటో రిక్షాలు ఇతర వాహనాల ద్వారా ప్రయాణించే విద్యార్థుల భద్రతను ప్రధానంగా దృష్టిలో ఉంచుకొని, జిల్లా రవాణా అధికారి ఆదేశాల మేరకు ఆటో రిక్షాలు, మినీ క్యాబ్‌లపై విస్తృత స్థాయిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా మద్నూర్ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పలు వాహనాలను గుర్తించారు. సహాయక మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు రఫీ మరియు ఉదయ్ సంబంధిత వాహనాలను సీజ్ చేసి, చట్టపరమైన చర్యలు చేపట్టారు. అదేవిధంగా, ఆటో అడ్డాల వద్ద డ్రైవర్లకు రహదారి భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవాణా అధికారి కె. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల భద్రత ప్రతి ఒక్కరి సామూహిక బాధ్యత అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపే సమయంలో వారు సురక్షితమైన మరియు అనుమతులున్న వాహనాలలోనే ప్రయాణి స్తున్నారా అన్న విషయాన్ని తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. అలాగే రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తూ రవాణా శాఖకు పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## కేసుల దర్యాప్తులో పారదర్శకత పాటించాలి

- కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



కామారెడ్డి, ఫిబ్రవరి 18, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోకేసుల దర్యాప్తులో పారదర్శకతను పెంచాలని జిల్లాఎస్పీ రాజేష్ చంద్ర పోలీసు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో నెలవారీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో కలిసి సమీక్షించారు. కేసు ఫైళ్లను పరిశీలించి తీవ్రమైన నేరాల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేసులో పారదర్శకమైన విచారణ జరిపి బాధితులకు పోలీసులు కొండంత అండగా నిలవాలని, సత్వర న్యాయం అందేలా చూడాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంపై ఎస్పీ ప్రత్యేక దృష్టి సారిస్తూ పీపీటీ ప్రజెంటేషన్ ద్వారా ప్రమాద పరిస్థితులను సమీక్షించి, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న బ్లాక్ స్పాట్‌లను గుర్తించి అక్కడ సైన్ బోర్డులు, హెచ్చరిక బోర్డులను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీ ఉండాలి

- ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 18

విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీ ఉండాలి అని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ అన్నారు. ట్రైనీ గ్రూప్1 అధికారులు జిల్లా ఎస్పీని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. అనంతరం శిక్షణ సమయంలో ఎదురైన అనుభవాలు, పరిపాలనా విధానాలు, ప్రజాసేవలో ఎదురయ్యే సవాళ్లపై ఎస్పీ గారు అధికారులతో స్నేహపూర్వకంగా చర్చించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీతో పాటు ప్రజల సమస్యలను అర్థం చేసుకొని స్పందించడం ఎంతో ముఖ్యమని సూచించారు. పోలీస్ వ్యవస్థలో బాధ్యతలు నిర్వర్తించే సమయంలో మానవత్వం, చట్టపరమైన అవగాహన అనివార్యమని పేర్కొన్నారు. ప్రజాభద్రత పరిరక్షణలో యువ అధికారుల పాత్ర అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే రమణారెడ్డికి దమ్ముంటే పదవికి రాజీనామా చేసి షబ్బీర్ అలీ పై గెలవాలి

- కామారెడ్డి కాంగ్రెస్ నాయకుల సవాల్



కామారెడ్డి, ఫిబ్రవరి 18, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి ఎమ్మెల్యేకు దమ్ముంటే తన పదవికి రాజీనామా చేసి తమ నాయకుడు షబ్బీర్ అలీ పై గెలవాలని కాంగ్రెస్ నాయకులు సవాల్ విసిరారు. నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడారు. షబ్బీర్ అలీని దూషిస్తే ఎమ్మెల్యే తన తండ్రిని దూషించినట్టేనన్నారు. ఎమ్మెల్యే కు రాజకీయ భిక్ష పెట్టింది షబ్బీర్ అలీనే అని పేర్కొన్నారు. జెడ్పీ ఛైర్మన్గా ఉన్నప్పుడు కామారెడ్డికి కేవీఆర్ చేసిందేమిటో చెప్పాలని నాయకులు డిమాండ్ చేశారు. ఊరూరా ఏర్పాటు చేసిన ఫిర్యాదు పెట్టెల ద్వారా ఎన్ని సమస్యలు పరిష్కరించారో చెప్పాలన్నారు. ఎన్నికల అఫిడవిట్లో ఒక బెంజ్ కారు, ప్రతినెలా రూ. 4.91 లక్షల ఐటీ రిటర్న్స్ చూపిన ఎమ్మెల్యే రూ. 150 కోట్లు ఎక్కడినుంచి తెస్తారని ప్రశ్నించారు. కత్తిపోట్ల ఘటనపై నాడు రాష్ట్రంలో పదేళ్లు బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ ఉందని అప్పుడేం చేశారని ప్రశ్నించారు.

## మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్

- మంత్రి వివేక్ కాన్వాయ్ పై ట్రాఫిక్ కోన్ విసిరిన బాల్క
- 14 రోజుల రిమాండ్ విధించిన ఫస్ట్ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18,(తెలంగాణ పత్రిక)

మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గం లోని మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీ సమీపంలో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి కాన్వాయ్ పై దాడి చేసి, ట్రాఫిక్ కోన్ విసిరెసిన ఘటనలో బుధవారం పోలీసులు అరెస్ట్ చేశారు. బాల్క సుమన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న దాడుల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. మంగళవారం క్యాతన పల్లి మున్సిపాలిటీలో ఎన్నిక సందర్భంగ మంత్రి గడ్డం వివేక్, ఎంపీ వంశీ కృష్ణ ఎక్స్ ఆఫీషియో ఓటు వేయడానికి వెళ్తున్న సందర్భంలో కాన్వాయ్ పై బాల్క సుమన్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సైతం దాడులకు పాల్పడే విధంగా ఉసిగోలిపారు. ఎస్సై గంగారాం, గోపు రాజు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాల్క సుమన్ తోపాటు 20 మంది పై కేసు నమోదు చేశారు. బాల్క సుమన్ ఇంటికి చేరుకొని అరెస్ట్ చేసి, మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో వైద్య పరీక్షల అనంతరం కోర్టు లో ప్రవేశపెట్టారు. మంచిర్యాల మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి మర్చి 3 వరకు రిమాండ్ విధించారు. ఈ దాడుల్లో ఓ కానిస్టేబుల్ రాకేష్ తలకు తీవ్ర గాయమైంది. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. మరో కాంగ్రెస్ కార్యకర్తకు సైతం గాయాలయ్యాయి . మంచిర్యాల కోర్టు ముందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి, అందోళన చేస్తున్నారు. బాల్క సుమన్ పై 6 బి ఎన్ ఎస్ సెక్షన్ ల కింద కేసులు నమోదు చేశారు. ఏ 2 గా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి ని సైతం అరెస్ట్ చేశారు. మంచిర్యాల కోర్టు వద్ద మంచిర్యాల, బెల్లంపల్లి ఏసీపీ లు ప్రకాష్, రవికుమార్, పట్టణ సిఐ ప్రమోద్ రావు తన సిబ్బంది తో బందో బస్తు నిర్వహించారు.

# భారీ ర్యాలీతో విజయోత్సవ సంబరాలు

- తొరూర్‌లో కాంగ్రెస్ జెండా ఎగురేసిన ప్రజా తీర్పు
- బీఆర్ఎస్‌కు గట్టి హెచ్చరిక..!

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :



మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో తొరూర్ పట్టణం రాజకీయంగా కుదిపేసిన పరిణామాలు చోటుచేసుకున్నాయి. చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కాంగ్రెస్ కైవసం చేసుకోవడంతో పార్టీ శ్రేణులు భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించి శక్తి ప్రదర్శన చేశాయి. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీ పట్టణ ప్రధాన వీధులన్నీ కిక్కిరిసేలా మార్చింది. డోలు వాయిద్యాలు, డీజేలు,పార్టీ జెండాలు, నినాదాలతో కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాల్లో మునిగిపోయారు. “ప్రజా పాలనే గెలిచింది”, “జై కాంగ్రెస్” అంటూ నినాదాలతో పట్టణం మార్మోగింది. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు అభివృద్ధి, పారదర్శక పాలనకు మద్దతని నాయకులు పేర్కొన్నారు. కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీ బలం, ఎవరికైనా కష్టం వస్తే ముందుండి ఆదుకుంటా అని భరోసా ఇచ్చారు. ఈ విజయం అధికార దర్పానికి చెక్ పెట్టిందని, ప్రజలు ఆలోచించి ఓటేశారని వ్యాఖ్యానించారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ప్రకటించారు. టీపీసీసీ నేత మాట్లాడుతూ...ఈ గెలుపు కార్యకర్తల అంకితభావం, ప్రజల విశ్వాసం ఫలితమని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడమే అసలు లక్ష్యమని స్పష్టం చేశారు. ర్యాలీ అనంతరం గెలిచిన కౌన్సిలర్లు, నాయకులను గజమాలలతో సత్కరించగా పట్టణం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించింది. మొత్తంగా ఈ ఫలితాలు స్థానిక రాజకీయ సమీకరణాలను మార్చే సంకేతాలుగా మారగా, కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపాయి. ఈ కార్యక్రమంలో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు హామ్యనాయక్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, రాయపర్తి మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,తొర్రూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినీలు లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్య సాధనకు కృషి చేయాలి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

- మంత్రి కోమటిరెడ్డి కీలక ఆదేశాలు జూనియర్ కళాశాల వార్షికోత్సవం లోని ఆర్డర్స్

నల్గొండ బ్యూరో//ఫిబ్రవరి 18:(తెలంగాణ పత్రిక):-



విద్యార్థులను డాక్టర్లు ఇంజనీర్లు ఐఏఎస్ లుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర రోడ్డు భవనాలు అండ్ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధ్యాపకులకు సూచించారు. అవసరమైతే ప్రతిరోజూ అదనంగా రెండు గంటలు ఎగ్రస్టా క్లాసులు తీసుకుని విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లండి అని అన్నారు. బుధవారం నల్గొండ కేంద్రంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధనకు ఆలోచించాలన్నారు. ఇంటర్మీడియట్ జీవితంలో టర్నింగ్ పాయింట్ అని ఈ దశలోనే భవిష్యత్తు నిర్ణయం అవుతుందని చెప్పారు విద్యార్థినీలు సెల్ఫోన్లకు దూరంగా ఉండి పుస్తకాలపై దృష్టి పెట్టాలని సూచించారు లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకొని కష్టపడి చదివితే తప్పకుండా విజయం సాధించగలరన్నారు భవిష్యత్తులో కృత్రిమ మేధస్ రంగంలో కూడా అవకాశాలు విస్తృతంగా ఉంటాయని ఈ దిశగా ఆలోచించాలని చెప్పారు. బాగా చదివి తల్లిదండ్రులకు గురువులకు సొంత ఊరికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఎంతమంది విద్యార్థులు డాక్టర్లు కావాలని లక్ష్యంగా పెట్టుకుంటారో అంత మంది చదువుకునే అందుకు తాను సహకరిస్తానని హామీ ఇచ్చారు.

# ‘తిర్మన్ పల్లి గ్రామంలో పర్యటించిన కలెక్టర్‘

సదాశివనగర్, ఫిబ్రవరి 18 (తెలంగాణ పత్రిక):



సదాశివనగర్ మండలం తిర్మన్ పల్లి గ్రామంలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం సందర్శించారు. పాఠశాలలో తరగతి గదులను సందర్శించిన కలెక్టర్,విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను ప్రత్యక్షంగా పరీక్షించారు. విద్యార్థులను పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి,వారి చదవడం, వ్రాయడం, ఇంగ్లీష్, గణితం వంటి అంశాల్లో నైపుణ్యాలను పరిశీలించారు. విద్యార్థుల ప్రదర్శనపై సంతృప్తి వ్యక్తం చేస్తూ,మరింత శ్రద్ధతో చదవాలని ప్రోత్సహించారు. పాఠశాలలో వంద శాతం హాజరు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి, వారికి బహుమతులు అందజేశారు. అలాగే విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు. క్రమమైన హాజరు విద్యార్థుల విజయంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఇతర విద్యార్థులు కూడా నిరంతర హాజరు పాటించాలని సూచించారు. విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని గుర్తించి తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి నుండి తీర్మాన్ పల్లి గ్రామం వరకు రహదారి కొరకు టెండర్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని,అలాగే కొత్త కాలానికి సంబంధించి విద్యుత్ కరెంట్ పోల్స్, స్ట్రీట్ లైట్స్ ఏర్పాటుకు సంబంధించిన పనులు పై ఆరా తీశారు. అనంతరం చౌకదరా దుకాణాని ఆకస్మాతుగా తనకి చేయడం జరిగింది.

# అల్లీపూర్‌లో వైభవంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి జాతర





రాయికల్, ఫిబ్రవరి 18(తెలంగాణ ప్రతిక):

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి జాతర మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ వేడుకకి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, రాయికల్ మున్సిపల్ చైర్మన్ కటకం రవి ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. పురోహితులు అంగడి భువనేశ్వర్, విక్రమ్ ఆధ్వర్యంలో వీరికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరలో భాగంగా నిర్వహించిన రథోత్సవ కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పురవీధుల గుండా రథాన్ని లాగుతూ భక్తులు ‘ఓం నమశ్శివాయ‘ అనే నామస్మరణతో అల్లీపూర్ మారుమోగింది. మహిళలు మంగళ హారతులతో రథానికి స్వాగతం పలికి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శ్రీ రాజరాజేశ్వర స్వామి అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ ప్రజా ప్రతినిధులు శ్రీధర్,నాగరాజు, శేఖర్, అల్లీపూర్ గ్రామ కార్యదర్శి శేఖర్, గ్రామ సర్పంచ్ ఎంబారీ గౌతమి వెంకటేష్, ఉప సర్పంచ్ గురులింగు వినయ్ కుమార్, ఆలయ అనువంశికులు నామని శేఖర్, లక్ష్మి నర్సయ్య సుమన్, 8వ వార్డ్ మెంబర్ అనుమల్ల రాజ్ కుమార్, వార్డు మెంబర్లు పరశురాం, ప్రశాంత్, సాయికుమార్ , చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు మోఖీద్, సాగర్ రావు స్పందన, వేణు, అన్నదాన ట్రస్ట్ దాసారపు వేణు రావు, చిట్యాల భూమయ్య, బాలె చంద్రశేఖర్, సంజీవ్, గంగ శేఖర్ పొట్టవత్తిని నాగభూషణం, అనుమల్ల మల్లేశం, బండారి ముత్తయ్య, కారోబార్ రాజేందర్, మరియు గ్రామస్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.